


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి : 17 సంచిక : 102 సోమవారం , జూలై 28 , 2025 , పేజీలు -20 వెల : 5/-


## కేటీఆర్ ఆరోపణలపై స్పందించిన జూబ్లీహిల్స్ పోలీసులు

**హైదరాబాద్:** మాజీ మంత్రి కేటీఆర్ చేసిన ఆరోపణలపై స్పందించారు జూబ్లీహిల్స్ పోలీసులు .ఈ మేరకు జూబ్లీహిల్స్ సీఐ (ఆదివారం జులై 27) మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేత గెల్లు శ్రీనివాస్ భార్యపై హత్యాయత్నం కేసు నమోదు చేశారని పోలీసులపై కేటీఆర్ విమర్శలు చేశారు. కేటీఆర్ ఆరోపణలపై జూబ్లీహిల్స్ సీఐ క్లారిటీ ఇచ్చారు. శ్రీనివాస్ భార్య శ్వేతపై ఎవిడెన్స్ ట్యాంపర్ కేస్ మాత్రమే నమోదు చేశానని తెలిపారు. అన్ని కేసుల్లో హైదరాబాద్ సిటీ పోలీసులు దర్యాప్తు పారదర్శకంగా జరుపుతున్నారని స్పష్టం చేశారు. పోలీసులపై కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని జూబ్లీహిల్స్ సీఐ పేర్కొన్నారు.

### కొత్త ఆలోచనలుంటే

# నాకు పంపండి..

**మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ..!**



**ఢిల్లీ, జులై 27:** ప్రధాని నరేంద్ర మోదీ నెలవారీ కార్యక్రమం 'మన్ కీ బాత్' 124 ఎపిసోడ్‌లో జాతినుద్దేశించి మాట్లాడారు. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని మోదీ పేర్కొన్నారు. చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్‌సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి ప్రధాని మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత ఈ సంఖ్య రెట్టింపయ్యిందని చెప్పారు. భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచనలను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు.

### ఆరోగ్యశ్రీతో ఆశగ కాంగ్రెస్ పాలనపై

# ప్రశంసల వర్షం

**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల వైద్య బీమా ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల్లో చూపిన సర్కార్ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి చారిత్రక నిర్ణయంగతంలో ఆసుపత్రి దాకా వెళ్లలేని పేదలకు, ఇప్పుడు ప్రాణాలతో తిరిగొచ్చేఅవకాశముందితెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న సంచలన నిర్ణయాల్లో ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షల వరకు విస్తరించడం ప్రజల్లో ఆనందం కురిపిస్తోంది.గతంలో చిన్న జబ్బుకైనా అప్పులు తెచ్చిన పేదవాడుఆసుపత్రి పేరు వినగానే భయాందోళనకు గురయ్యారు దావకాన ఖర్చుల కోసం పొలం అమ్ముకున్న రైతుఇప్పుడు మాత్రం ప్రభుత్వమే ఆయుష్కాలం నిలబెట్టే దేవుడిలా కనిపిస్తోంది.ఇంత వరకూ మా కోసం ఏ ప్రభుత్వం చేయలేదుఇప్పటికైనా ఓ మంచి ప్రభుత్వం వచ్చింది. ఆదిలాబాద్ రైతుఒకవేళ జబ్బు వస్తే ప్రాణాలతో కొట్టుమిట్టాడేవారు ఇప్పుడు వైద్యం ప్రభుత్వ ఖర్చుతో ప్రాణాలతో బయటపడుతున్నాం ప్రజల నుంచి ప్రశంసల జల్లు సోషల్ మీడియాలో మద్దతు హాస్పిటల్ క్యాంపుల వద్ద హ్యాపీగా ప్రభుత్వం కొండంత అండగా ఉంది అని ధీమాఇది ఓ సంక్షేమం కాదు, ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్యమం లాగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంఇప్పటి పాలనలో నిండైన భరోసా, బతుకుబండికి బాసటగా మారిన ఆరోగ్యశ్రీఇది మాటల పాలన కాదు చేతల్లో చూపిన పాలనఇది ఓ స్కీమ్ కాదు ప్రజల గుండెల్లో నిలిచిన ఆశా వాహిని




### టీ బీజేపీ చీఫ్

## అసత్యాలు మాట్లాడుతున్నారు..

### మంత్రి పొన్నం ఫైర్



**సిద్దిపేట :** బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్ర రావుకి మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామచంద్రరావుకి గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయం, ఎరువులు ఎక్కడి నుంచి వస్తాయో సరిగా తెలియనట్లు ఉందని విమర్శించారు. మిగతా అన్నిరకాల విత్తనాలు, నీళ్లు, విద్యుత్ అన్ని రకాల వస్తువులు రాష్ట్రాలు ఇస్తాయని ఎరువుల తయారీ కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉంటాయని వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ నేతలు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడా రు.తెలంగాణ రాష్ట్రానికి సరైన విధంగా ఎరువులు సరఫరా చేయమంటే చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రప్రభుత్వం ఎరువులు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తల్లేదని బీజేపీ నేతలు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. దేశంలో 29 రాష్ట్రాల్లో తెలంగాణ పట్ల కేంద్రప్రభుత్వం వివక్ష పూరితంగా వ్యవహారిస్తోందని ఆరోపించారు.

### గంగైకొండ చోళపురం ఆలయంలో

# ప్రధాని మోదీ ప్రార్థనలు



**అరియలూర్ (తమిళనాడు)జూలై 27:** చోళ చక్రవర్తి రాజేంద్ర చోళ జయంతి సందర్భంగా తమిళనాడులో తిరువతిరై ఉత్సవం వైభవంగా సాగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గంగైకొండ చోళపురం ఆలయంలో జరుగుతున్న ఈ ఉత్సవానికి హాజరయ్యారు. ప్రధాని సాంప్రదాయ దుస్తులైన తెల్లటి ధోతి, తెల్ల చొక్కా, మెడలో ధరించే అంగవస్త్రంతో ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలోని స్థానిక పండితులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మిళనాడులో తన రెండు రోజుల పర్యటన చివరి రోజున ప్రధానమంత్రి రాజేంద్ర చోళుడు ఆగ్నేయాసియాకు సముద్ర యాత్ర చేసి 1,000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న స్మారక కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. గంగైకొండ చోళపురం ఆలయ నిర్మాణ ప్రారంభానికి గుర్తుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.రాజేంద్ర చోళ భారత చరిత్రలో అత్యంత శక్తివంతమైన, దార్శనిక పాలకులలో ఒకరు. అతని నాయకత్వంలో, చోళ సామ్రాజ్యం దక్షిణ ఇంకా ఆగ్నేయాసియా అంతటా విస్తరించింది. తన విజయ యాత్రల తర్వాత గంగైకొండ చోళ పురాన్ని సామ్రాజ్య రాజధానిగా స్థాపించాడు. ఆయన అక్కడ నిర్మించిన ఆలయం 250 సంవత్సరాలకు పైగా శైవ భక్తి, స్మారక నిర్మాణం, పరిపాలనా నైపుణ్యానికి ప్రతీకగా ఉంది.ఈ ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా నిలుస్తోంది.

### మోదీతో ఏం జరిగిందో

# ఆయనే చెప్పాలి

**ధన్‌ఖడ్ రాజీనామాపై ఖర్గే**



**బెంగళూరు:** ఆరోగ్య కారణాలతో ఉప రాష్ట్రపతి పదవికి జూలై 21న జగ్‌దీప్ ధన్‌ఖఢ్ రాజీనామా చేసినప్పటికీ ఆయన రాజీనామాకు కారణాలపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కూ మధ్య అంశమని అన్నారు. అసలైన కారణం ఏమిటనే దానిపై తనకు సమాచారం లేదని చెప్పారు.రైతులకు అనుకూలంగా మాట్లాడినందుకే ధన్‌ఖడ్ బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చిందా అని మీడియా అడిగిన ప్రశ్నకు ఖర్గే స్పందిస్తూ, ఆ విషయాలు తనకు తెలియవని, ఆయన ఎప్పుడూ ప్రభుత్వం పక్షానే ఉండేవారని, అసలు ఏమి జరిగిందనేది ఆయనే చెప్పాలని అన్నారు.రాజ్యసభ చైర్మన్‌గా జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన హయాంలో ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారని, కీలక అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలకు తరచు అనుమతి నిరాకరించేవారని ఖర్గే వ్యాఖ్యానించారు.

### ఆపరేషన్ సింధూర్‌పై రేపటి నుంచి

# లోక్‌సభలో చర్చ

**ఢిల్లీ, జులై 27:** లోక్‌సభ లో ఆపరేషన్ సింధూర్ పై నేడు చర్చ జరగనుంది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కోసం కేంద్రం ఏకంగా 16 గంటల సమయం కేటాయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో ఈ చర్చ జరగనుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించనున్నారు. రాజ్యసభలో కూడా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాజ్యసభలో జూలై 29 నుంచి 9 గంటలపాటు దీనిపై చర్చ జరుపనున్నట్లు వెల్లడించింది. రెండు సభల్లోనూ చర్చకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమాధానం ఇస్తారు. కాగా ఆపరేషన్ సింధూర్‌పై చర్చకు విపక్షాలు ఎప్పటి నుంచో పట్టు పడుతున్నాయి. భారత్, పాక్ మధ్య తానే కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే కామెంట్స్ చేస్తుండటంపై కేంద్ర జవాబుచెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో రేపు లోక్‌సభ సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశం ఉంది. కాగా ఏప్రిల్ 22న ఉగ్రవాదులు జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో టూరిస్టులపై కాల్పులు జరిపి 26 మందిని దారుణంగా చంపేశారు. దాంతో ఈ దాడికి ప్రతీకారంగా భారత్.. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసింది.




### చంద్రబాబు పోరాడుతున్నారు..

## మరి రేవంత్ ఏం చేస్తున్నారు..

### కవిత ప్రశ్నల వర్షం



**వరంగల్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిర్చి రైతుల కోసం ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పోరాడుతున్నారని.. కానీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఫ్లైట్‌మోడ్‌కు వెళ్లిపోయారని విమర్శించారు. ఆదివారం వరంగల్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. వరంగల్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని.. కానీ దానిని ఇప్పటికీ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని ఆరోపించారు ఎమ్మెల్సీ కవిత.సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ రైతులను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ చేస్తామంటే రుణాలు అధికంగా తెచ్చుకున్నారని చెప్పుకొచ్చారు.

## ఏపీజే అబ్దుల్ కలాం 10వ వర్ధంతి సందర్భంగా ప్రధాని మోదీ నివాళులు



**ఢిల్లీ, జులై 27:** భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 10వ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులు అర్పించారు. డాక్టర్ కలాం దేశం పట్ల చూపిన అంకితభావం అసాధారణమని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు యువతను ప్రేరేపించి, అభివృద్ధి చెందిన బలమైన భారత నిర్మాణంలో భాగం కావడానికి అనేక మందిని ఉత్తేజపరుస్తాయన్నారు.రాష్ట్రపతి భవనం వరకు అక్టోబర్ 15, 1931న తమిళనాడులోని రామేశ్వరంలో ఒక సాధారణ కుటుంబంలో అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం జన్మించారు. తన కఠోర శ్రమ, అంకితభావంతో భారతదేశ 11వ రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగారు.

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం..

### సీఎం రమేష్ వ్యాఖ్యలపై బండి సంజయ్ క్లారిటీ



**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ సీఎం రమేష్ మధ్య వివాదం రచ్చగా మారింది. బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని, దాన్ని నడపడం ఆ పార్టీకి సాధ్యం కావడం లేదని కేంద్ర మంత్రి విమర్శించారు. అవినీతికి కొమ్ముకాయడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువల్ని పక్కనపెట్టి కుటుంబ ఆస్తిగా పార్టీని నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.

**కొడుకుకే టికెట్ ఇవ్వలే..**బీఆర్ఎస్ అంటే బిడ్డా, అల్లుడు, కొడుకు, అయ్య పార్టీ అని బండి సంజయ్ అభివర్ణించారు. అంతేకాదు, కేటీఆర్?కు సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ సీఎం రమేష్ సాయంతోనే వచ్చిందన్నారు. కేసీఆర్ మొదట కొడుకుకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం గురించి సీఎం రమేష్ చెప్పిన విషయాలు నిజమని, కానీ బీజేపీ అలాంటి విలీనాన్ని ఒప్పుకోదని స్పష్టం చేశారు.ఊరుకోమని హెచ్చరిక..కేటీఆర్ ఢిల్లీలో తన ఇంటికి వచ్చి, కవిత విషయంలో విచారణ ఆపాలని, బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తామని చెప్పారని ఆరోపించారు.



### సింగపూర్‌లో సీఎం చంద్రబాబు సమావేశానికి అనూహ్య స్పందన

**అమరావతి, జులై 27:** సింగపూర్‌లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన బిజీ బిజీగా కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. సింగపూర్ సహా సమీపంలోని ఐదు దేశాల్లోని తెలుగు ప్రజలు, ఎన్నారైలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు రాక ముందే తెలుగువారితో ఈ ఆడిటోరియం నిండిపోయింది.



## మన ఖర్మ కాలి రేవంత్ రెడ్డి..

**భూపాలపల్లి, జులై 27:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏపీలోని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. అలాంటి వేళ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉన్నంత కాలం బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఏ పార్టీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోదని ఆయన కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయితేనే మన కష్టాలు పోతాయని తెలంగాణ ప్రజలకు ఆయన తెలిపారు.ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లిలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎరువుల కోసం యుద్ధం చేయాల్సి వస్తోందన్నారు.

## తెలంగాణలో రాగల రెండురోజులు భారీ వర్షాలు



**హైదరాబాద్:** తెలంగాణలో రాగల రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వివరించింది.సోమవారం నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది.

# విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## మండల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు

**వాంకిడి జూలై 27 (తెలంగాణ పత్రిక):-** జిల్లా కేంద్రం లోని జనక పూర్ శివారు లోని అక్రమంగా చేసిన ప్లాట్ల రిజిస్ట్రేషన్, మరియు వాంకిడి లోని ఫంక్షన్ హాల్ పై విచారణ జరిపి సదరు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని శుక్రవారంజిల్లా కేంద్రం లోని కలక్టరేట్ లో అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) గారికి వాంకిడి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అంద చేశారు.అనంతరం విలేకరుల సమావేశంలోమాజీ సర్పంచ్ తుకారాం గారు మాట్లాడుతూ..ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకా పూర్ శివారులోని సర్వే సంఖ్య 217/ లో వాంకిడి గ్రామానికి చెందిన వ్యక్తి నాటి గ్రామ పంచాయతీ కార్యదర్శి గారి సంతకాన్ని ఫోర్జరీ చేసి 22 ప్లాట్లను అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు. ఇదే విషయంపై ఏప్రిల్ నెలలో అప్పటి పంచాయతీ కార్యదర్శి గారికి పిర్యాదు చేయడంతో 11 ప్లాట్లు రద్దు చేసి మిగితా 11 ప్లాట్లను రద్దు చేయకుండా అలానే ఉంచారు.కావున మిగిలిన అన్ని ప్లాట్లను కూడా రద్దు చేసి, దొంగ సంతకం చేసి నకిలీ పత్రాలను సృష్టించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు వాంకిడి మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాంకిడి మండల కేంద్రంలో ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాలు పై విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని మాజీ సర్పంచ్ తుకారాం గారు వెల్లడించారు.

- గ్రామ పంచాయితీలో అవినీతి జరగలేదు
- విచారణకు పూర్తిగా సహకరిస్తాను

: మాజీ సర్పంచ్ తుకారాం

స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో నన్ను రాజకీయంగా దెబ్బ తీయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు దీపక్ ముండే ప్రయత్నం చేస్తున్నాడని, ఆయనపై బండే తుకారాం నిప్పులు చెరిగారు.వాంకిడి గ్రామ పంచాయితీలో 5 సంవత్సరాలలో చేపట్టిన ప్రతి పనికి బిల్లులు, ఎం.బీ. రికార్డులు, అధికారులు నిర్వహించిన తనిఖీ రిపోర్టులు నా దగ్గర అన్ని భద్రం గా ఉన్నాయని,సంబంధిత అధికారులు విచారణ చేపట్టిన ధైర్యం గా ఎదుర్కునే దమ్ము నాకు ఉన్నదని, జిల్లా కేంద్రం లో ,మండల కేంద్రము లో చట్ట విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాల గురించి ఎదుర్కొనే దమ్ము, ధైర్యం నీకు ఉన్నదా అని ప్రశ్నలు లేవనెత్తారు.గతంలో సదరు వ్యక్తి తల్లి గారు వాంకిడి మండల ఎం.పీ.పీ.గా ఉన్నా కాలం లో ముండే విమల బాయి హయాంలో దాదాపు 25 లక్షల నిధులు దుర్వినియోగం చేశారని, మండల గ్రామాల అభివృద్ధి కోసం మంజూరు అయిన నిధులను చేయని పని కి, చేసినట్టు వారి స్వంత ఖాతాల్లోకి నిధులను మళ్ళించారని తీవ్ర ఆరోపణలు చేశారు.దీనిపై జిల్లా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సదురు వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్ గారు,సింగిల్ విండో ఛైర్మన్ జబోరే పెంటయ్య గారు,ఖమాన మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ గారు మరియు తెలికుల జిల్లా అధ్యక్షులు వీప్రే సందీప్ గారు బి.ఆర్.ఎస్ మండల నాయకులు ,మండల తెలికుల సంఘం అధ్యక్షులు బండే బాలేష్ ,పటేల్ బండె నాందేవ్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైనికులకు దేశం ఎప్పుడు రుణపడి ఉంటుంది





**వాంకిడి జూలై 26 (తెలంగాణ పత్రిక):-** జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ దేశ సైనికులకు భారత దేశ ప్రజల మైన మేము ఎప్పటికీ రుణపడి ఉంటామనికుటుంబాన్ని వదిలేసి తన కోసం కాకుండా నిరంతరం దేశకోసం స్వార్థం లేకుండా సేవ చేసే సైనికుల త్యాగం మరవ లేనివి అని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ లు అన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో 26 వ కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లడుతూ.. 1999 సంవత్సరం లో జులై 26 తేదీ నాడు పాకిస్తాన్ సైన్యం పై భారత దేశ సైనికులు కార్గిల్ యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా ఈ విజయ్ దివస్ ను దేశంలో జరుపుకుంటారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన వీర జవాను లకు ఘన నివాళులు అర్పించారు.అనంతరం కార్గిల్ విజయ్ దివస్ ని పురస్కరించుకొని జేత్వాన్ బుద్ధ విహార్ లో దేశ సైనికుల విజయ గాథాలపై భజన కార్యక్రమం నిర్వహించి,విహార్ యొక్క ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టి పండ్ల మరియు పూల మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు శ్యాం రావు దొండుజి దుర్గే, సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే,కోశాధికారి దుర్గం శ్రీనివాస్,బౌద్ధ సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ ఉప్రే,నాయకులు దుర్గం పెంటు,జాడే మారుతి,సురేందర్, రమేష్, మనోజ్ నూతన్, జైపాల్,మహేష్,ఇంద్రజిత్, శ్రీధర్,భీమ్ రావు,చంద్రమణి నారాయణ,డిలాజీ, విఠల్, ధర్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజాపాలన మా కాలనిలోని సమస్యలు తీర్చండి మంత్రివర్యులు







- వర్షాకాలం వచ్చిందంటే బురద మయతున్న రోడ్డు
- సిసి రోడ్, భగీరథ నీరులేక కాలనీ ప్రజలు అవస్థలు

**గొల్లపల్లి జూలై 27తెలంగాణ పత్రిక :**వర్షాకాలం వచ్చిందంటే చాలు బురద మయమవుతున్న త్రాగునీరు,సిమెంటు రోడ్డు,సమస్యలతో ఆ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. వివరాల్లో కి వెలితే...గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో 14 వార్డులు ఉండగా 90% డ్రైనేజీ, త్రాగునీరు సిమెంటు రోడ్లు పూర్తి చేసినారు బాగానే ఉన్నది. కానీ గౌతమ్ విద్యా మందిర్ స్కూల్ నుండి రెడ్డి సంఘం వరకు త్రాగునీరు సిమెంట్ రోడ్డు లేక కొన్ని సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు వర్షాకాలంలో బురద సమస్యతో ఇబ్బంది పడుతున్నారు అంతేకాకుండా ఈ కాలనీలో ఓ ప్రైవేట్ స్కూలుకు నిత్యం వస్తున్న స్కూలు పిల్లలకు ఇబ్బందిగా మారింది అంతేకాకుండా ఈ శ్రావణమాసంలో ప్రముఖ శ్రీ భక్తాంజనేయదేవస్థానం లో ప్రతి ఏటా దసరాకు దుర్గా మాత నవరాత్రుల ఉత్సవాలు మరియు వినాయక చవితి నవరాత్రులు శోభాయాత్ర జరుగుతుంటాయి అ సమయంలో యువకులు వృద్ధులు మహిళలు పిల్లలు ఈ రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు గత ప్రభుత్వం చేయలేని పనులను ఇది ప్రజా పాలన ప్రభుత్వం సమస్యని ఇప్పటికైనా స్పందించి మా కాలనీలో సీసీ రోడ్డు, తాగునీటి సమస్య పరిష్కరించాలని మండల ప్రజా ప్రతినిధులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఆశిస్తున్నారు

# కుత్బుల్లాపూర్ కొంపల్లి లో అధునాతన రోబోటిక్స్ వైద్య చికిత్స ద్వారా ఖచ్చితమైన రోగనిర్ధారణ చికిత్స

- జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్











**జూలై 27తెలంగాణ పత్రిక కొంపల్లి :**ఈరోజు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లి జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటుచేసిన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అనుభవం గల డాక్టర్ల బృందంచే ఏర్పాటుచేసిన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" యాజమాన్యానికి శుభాకాంక్షలు. వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, విస్తరిస్తున్న నగరానికనుగుణంగా శివారు ప్రాంతాలలోని ప్రజలకు రోబోటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతో చికిత్సను అందించేందుకు ఏర్పాటైన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ప్రజలందరికీ తక్కువ ధరలో మంచి వైద్యాన్ని అందించి" మంచి పేరును గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు చింతల దేవేందర్ యాదవ్, నాయకులు లక్ష్మణ్ గౌడ్, ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), ఎర్రోళ్ల లక్ష్మణ్, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ కౌసర్ మరియు డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



**కోదాడ : జూలై 27 :**కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల నివారణకు పరిశుభ్రతను పాటించాలని శనివారం కోదాడ పట్టణ మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ రమాదేవి కి బిజెపి నాయకులు సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తుగా జాగ్రత్తలు వహించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి చర్యలు తీసుకోవాలని మురికి నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలి విధులు కాలనీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి. చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని. వీధి కుళాయిల వద్ద నీరు నిలవకుండా చూడాలని దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలి ఇంటి చుట్టూ నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని దోమల నివారణకు మందులు పిచికారి చేయాలని, కలుషిత నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలి. నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచాలి అవసరమైతే నీటిని శుద్ధి చేయాలి. జ్వరాలు వచ్చిన వారిని గుర్తించి వారికి వైద్య సహాయం అందించాలి. వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు సుంకర లింగారెడ్డి, తీపిరిశెట్టి బసవయ్య, బిజెపి నాయకులు ఇస్లావత్ రవి నాయక్, మట్ట నరసింహారెడ్డి, కల్లూరి పరిపూర్ణ చారి, కొండ్లే రవి, యాదా కిరణ్ లు పాల్గొన్నారు.

## ప్రయాణం చేయాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకోవాలి

# అడుగడుగున గుంతలే



**తెలంగాణ పత్రిక జులై 27 దండేపల్లి :**దండేపల్లి మండలంలోని నంబాల గ్రామం నుండి రెబ్బనపల్లి వెళ్లే దారిలో నిత్యం ప్రజలు రాత్రి అనక పగలనక ప్రయాణం కొనసాగిస్తారు ప్రయాణం చేయాలంటే ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని ఉండాలి అడుగు అడుగున గుంతలే ఈ రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది వర్షపు చినుకు పడితే చాలు రోడ్డు మొత్తం ప్రమాదటంచుల్లో ప్రజలు ప్రయాణం కొనసాగిస్తారు 10 సంవత్సరాల నుంచి మరమ్మతులు చేయలేని దుస్థితి ఇప్పటికైనా పాలకులు దృష్టి సారించి అధికార యంత్రాంగం చొరవ తీసుకొని నంబాల గ్రామ ప్రజలకు రోడ్డు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు,,

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై సారంగాపూర్ బిఆర్ఎస్ నాయకుల సమావేశం





**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జులై 27 :** బట్టపెల్లి పోతారం గ్రామాల ఎంపీటీసీ పరిధిలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. రానున్న ఎన్నికల లో అందరు ఐక్యతగా ఉండి కాంగ్రెస్ వైపాళ్యలను ఎండగడుతూ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ,ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలను కోరడం జరిగింది ఏ సమస్య వచ్చిన పార్టీ కార్యకర్తలకు అండగ ఉంటుంది అని మండల అధ్యక్షులు తేలు రాజు అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సింగిల్ విండో చైర్మన్ సాగి సత్యం రావు మాజీ సర్పంచులు విజయరంగారావు, బైరి మల్లేశం, గుర్రపు స్వామి, గ్రామ అధ్యక్షులు కొల శ్రీను , నాయకులు లింగం మల్లేషం, అల్లెపు రాజయ్య, బోధసు నర్సింగం, గుర్రం రవి.మల్యాల గంగారెడ్డి,ప్రకాష్ యూత్ నాయకుడు మధు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




**మునగాల - ప్రతినిధి, జూలై 27, (తెలంగాణ పత్రిక) :**యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిలసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,పిల్లలు చెడు వ్యసనాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు .యువత సరైన దారిలో నడిచేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని, వారు ఏం పనులు చేస్తున్నారో ఓ కంట కనిపెడుతుండాలని సూచించారు. ఖాళీగా తిరగడం వలన వారి ఆలోచనలు చెడు వ్యసనాలపై పడే అవకాశాలు ఉంటాయని అటువంటి సమయంలో బాధ్యతను పెంచే ఆలోచనలపై దృష్టి మరల్చేలా చేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత చెడు మార్గాల వైపు వెళ్లకూడదని అన్నారు. ముఖ్యంగా గంజాయి,
మత్తు పదార్థాలు, డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటుపడితే కుటుంబాలు వీధిన పడుతాయని తెలిపారు. పిల్లలను నిరంతరం గమనిస్తూ ఉండటమే కాకుండా.. వారికి సాధ్యమైనంత వరకు ఫోన్ ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు.

# మంచి మనసు చాటుకున్న పోలీసులు, యువకులు



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 27 (తెలంగాణ పత్రిక) :**జన్నారం మండలంలోని వివిధ మార్గాలలో ఉన్న రోడ్లపై పడిపోయిన చెట్లను తొలగించి పోలీసులు, యువకులు మంచి మనసును చాటుకున్నారు. 2 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జన్నారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రధాన రహదారిపై చెట్టు పడిపోయింది.దీంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాత్రంతా పోలీసులు, యువకులు కష్టపడి ఆ చెట్టును తొలగించారు.అలాగే టీజీపల్లి గ్రామ శివారులో ప్రధాన రహదారిపై పడిపోయిన చెట్టును కూడా వారు తొలగించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు శ్రీను, మల్లేష్,ట్రీ కట్టర్ రవి, జెసిబి యజమాని నందు నాయక్,మాజీ సర్పంచ్ కుదిరి వెంకటి,తదితరులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం సక్సెస్



**కరీంనగర్ టౌన్,జూలై27(తెలంగాణ పత్రిక) :**సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్ రైజ్ హాస్పిటల్స్ సౌజన్యంతో ముకరంపురలోని వాణినికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం మెగా సక్సెస్ కావడం పట్ల నరేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.అయిదు వందల మంది పైగా ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని అనుభవం గల వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా ఈసిజి,టుడి ఈకోతో పాటు అన్ని రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలవల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల ముందు జాగ్రత్తగా ఆరోగ్యాన్ని కాపాడుకున్నవారవుతారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ అన్ని పరీక్షలు బయట చేయించుకోవాలంటే దాదాపు పది లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని దాదాపు మూడు లక్షల రూపాయల విలువ గల మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని నరేందర్ రెడ్డి తెలిపారు.మెగా సక్సెస్ చేసిన ప్రజలకు సన్ రైజ్ హాస్పిటల్ యాజమాన్యానికి నరేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ మెగా వైద్య శిబిరంలో సీనియర్ కార్డియాలజిస్ట్ డా.కె కిరణ్ కుమార్,జనరల్ ఫిజీషియన్లు డా.జె సురేష్,సి హెచ్ కార్తీక్,న్యూరో సర్జన్ డా.కె శివ కుమార్,ఆర్థోపెడిక్ డా.కె రవికాంత్,గైనకాలజిస్ట్ డా.ఈ నయని, మార్కెటింగ్ హెడ్ కె ప్రసాద్ సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్,ఆర్ష మల్లేశం,కాంగ్రెస్ నాయకులు గడమల్ల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నిఘా నేత్రాలకు 50 వేల విరాళాలు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు..



**వీణవంక ప్రతినిధి, జులై 27( తెలంగాణ పత్రిక).**వీణవంక మండలంలో నిఘా నేత్రాల ఏర్పాటుకు విరాళాలు అందజేసి ఆర్థిక చేయూతను అందించారు. మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు సింగిల్ విండో చైర్మన్. ఎస్సై ఆవుల తిరుపతి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారాన్ని అందించాలని కోరగా మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక- తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి మాడ వనమాల- సాధవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత- శ్రీనివాసులు కలిసి రూ. 50 వేలు విరాళం అందజేశారు. నేరాల నియంత్రణకు ఉపయోగపడే సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన మాజీ ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో చైర్మన్ ను ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి అభినందించారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
సోమవారం, జూలై 28, 2025
కరీంనగర్



## ఆగస్టు 13న జరగనున్న పెన్షన్ దారుల సింహగర్జనకు కదలిరండి

- ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ దేవునూరి రవీందర్ మాదిగ



**వీణవంక ప్రతినిధి, జులై 27( తెలంగాణ పత్రిక).** వీణవంక మండలం వల్బపూర్ గ్రామంలో ఆదివారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగులు మరియు పెన్షన్ దారుల చైతన్య సమావేశ ంఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అందె కుమార్ మాదిగ వికలాంగుల గ్రామ అధ్యక్షులు వడ్డేపల్లి చెంద్రయ్య ఆధ్వర్యంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి,వీణవంక మండల ఇంచార్జి దేవునూరి రవీందర్ మాదిగఅధ్యక్షతన ఈ సభకు ముఖ్య అతిధికరీంనగర్ జిల్లా ఇంచార్జి మంద రాజు మాదిగ ఈ సమావేశం లో మాట్లాడుతూ...తెలంగాణ రాష్టంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు 6000లు మరియు వృద్ధులకు, వితంతులకు 4000లు ఇతర చేయూత పెన్షన్ల పెంచాలి.15000 రూపాయలు కండరాల క్షీణత, మానసిక,గుడ్డి, చెవిటి,హెచ్ఐవి, క్యాన్సర్, బీడీ చేనేత, గీతకార్మికులకు వీరి అందరికి ఇవ్వాలని కోరుతూ....ఆగస్టు 13 హైదరాబాద్ ఎల్.బి స్టేడియంలో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సింహగర్జన విజయవంతం చేయడం కోసం పిలుపును ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ,విహెచ్పిఎస్ మండల ఇంచార్జి అంతడుపుల సంపత్,కో ఇంచార్జి వడ్డేపల్లిరమేష్,జమ్మికుంట మండల ఇంచార్జి అంబాల రాజు,కో ఇంచార్జి మిట్టపల్లి రాజేష్,మారుమూల్ల ప్రభు,దసరాపు అశోక్,సీనియర్ నాయకులు జీడీవెంకటస్వామి,మాజీ సర్పంచ్ పులి ప్రకాష్,నలుబల కుమారస్వామిమరియు వికలాంగులు చేయూత పెన్షన్ దారులుతదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ మనసులో మాట భారత ప్రధానమంత్రి



**కోదాడ : జూలై 27 :** మన్ కి బాత్ కార్యక్రమం లో భాగంగా చిలుకూరు మండలం శీతల తండ గ్రామం లో బిజెపి నాయకులు ఇస్లావత్ రవి నాయక్ వారి నివాసంలో డి బూత్ నెంబర్ 118 టీవీ లో వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు సుంకర లింగా రెడ్డి పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోడ అనిల్, తేజవత్ పాండు, బానోత్ సందీప్, దీరావత్ నాగేశ్వరావు, తేజవత్ జగన్, ఇస్లావత్ శ్రీహరి,తేజవత్ రమేష్, ఇస్లావత్ సత్రు, ఇస్లావత్ శారద పాల్గొని పాల్గొని విజయవంతం చేశారు.

## రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

- జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు టీఎంజేఎఫ్ పోరాడుతుంది.
- తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ



**కొత్తగూడెం ఆర్ సి జూలై 27 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఆగస్టు 12న జరగబోయే తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర రెండవ మహాసభలకు మాదిగ అనుబంధకులాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం పోరాటాలు చేస్తుందని చెప్పారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రోజురోజుకు రాష్ట్రంలో జర్నలిస్టులపై బెదిరింపులు, దాడుల సంస్కృతి పెరిగిపో తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని అన్నా రు. అ తకుముందు జిల్లా అడహాక్ కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ సలహాదారులుగా చదలవాడ సూరి,కొప్పుల రమేష్,జిల్లా కన్వీనర్ గా వనపాకుల రాం బాబు,కో కన్వినర్లు గా దూడపాక శివప్రసాద్మండల ఘట్టేష్ ఎన్నిక య్యారు. తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను బర్తీ చేయాలి
## పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్





**చర్ల జులై 27(తెలంగాణ పత్రిక) :** వైద్యరంగంలో ఖాళీగా ఉన్న డాక్టర్స్, ఏఎన్ఎం, జిఎన్ఎమ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసీ పోస్టులను భర్తీ చేయాలని పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ అన్నారు. వైద్యుల పోస్టులు బర్తీ లేకుండా ఎన్ని హాస్పిటల్ నిర్మాణం చేసినా దున్నపోతు మీద వర్షం కురిసినట్టు ఉంటుందని అన్నారు. చర్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని, తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగ సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమైందని ముసలి సతీష్ అన్నారు. వర్షాకాలం వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ఏజెన్సీ గ్రామాలలో ప్రధానంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, డాక్టర్లను అందుబాటులో ఉంచాలని, రోగులకు ప్రభుత్వమే మందులు సప్లై చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని అనారోగ్యాలతో వాగులు దాటలేని పరిస్థితుల్లో అనేకమంది ఏజెన్సీ ఆదివాసులు మరణిస్తున్నారని, ఈ సారి అలా జరగకుండా చర్ల మండలంలో ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులో నిర్వహించే విధంగా ప్రభుత్వం, అధికారులు వైద్య అధికారులు కూడా చూడాలని పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘంగా కోరుతున్నామని తెలిపారు. ఇప్పుడు ఎక్కువగా టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ లాంటి విష జ్వరాలు వస్తున్నాయని సకాలం వైద్య సేవలు అందకపోతే జిల్లా వైద్య కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తామని వైద్యశాఖ మంత్రి ఇల్లుని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## పట్టణ పరిధిలోని పలు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 27 :** జగిత్యాల జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని 16,17 వార్డులలో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీల పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని పనులు నాణ్యతగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా వర్షాలు ఎక్కువ పడే అవకాశం ఉన్నందున డ్రైనేజీలలో చెత్త డబ్బాలు ప్లాస్టిక్ కవర్స్ లాంటివి ఎక్కడైనా ఉన్నట్లయితే వెంట వెంటనే తీయించి శుభ్రం చేయించాలని వర్షపు నీరు అక్కడక్కడ నిలిచినట్లయితే ఆయిల్ బాల్స్ వేయించాలని,పిచ్చి మొక్కలు ఉన్నట్లయితే తీయించాలని సానిటైజర్ చేయించాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల్ మున్సిపల్ అధికారి స్పందన మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పాలనలోనే నాసిరకం పనులు

- నిలువెత్తు నిదర్శనంగా
- రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు పనులు
- తాండూర్ కాగ్న నది వంతెన నిర్మాణ పనులు
- కాంగ్రెస్ ప్రభుత్వపరంగా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటాం
- తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి





**తాండూర్, జూలై 27 (తెలంగాణ పత్రిక) :** తాండూర్ నుంచి కొడంగల్ వెళ్లేందుకు ప్రయాణికులకు, వాహనదారులకు ఏకైక ప్రధాన రహదారి కాగ్న నది వంతెన పై రోడ్డు బీటలు బారింది. కాగా ద్విచక్ర వాహనదారులకు, భారీ యంత్రాల వాహనదారులకు స్వల్పంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఇట్టి విషయాన్ని స్థానికులచే తెలుసుకున్న తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కాగ్న నది వంతెన పై బీటలు బారిన రోడ్డును పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... గత పదేండ్ల భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పాలనలో రాష్ట్రంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు, తాండూర్ లో కాగ్న నది వంతెన నిర్మాణ పనులను నాసిరకమైన పనులకు నిలువెత్తు నిదర్శనంగా పేర్కొన్నారు. ఈ కాగ్న నది వంతెన నిర్మాణానికై గత ప్రభుత్వం అంచనా విలువ రూ.1680.00 లక్షలు నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టగా ,2023 అక్టోబర్ మాసంలో గత భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ప్రజా ప్రతినిధులు కాగ్న నది వంతెనను ప్రారంభించారు. కనీసం రెండేళ్లు పూర్తి కాకుండానే కాగ్న నది వంతెన పై రోడ్డు భారీ రంధ్రం పడడంతో , గత పాలకులు,కాంట్రాక్టర్లతో కమిషన్లు తీసుకుంటూ కుమ్మక్కయ్యారని తెలుస్తుంది. ప్రజా ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన నిర్లక్ష్య పూరితమైన కాంట్రాక్టర్ పై కాంగ్రెస్ ప్రభుత్వపరంగా తప్పకుండా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

- పరిశీలించిన సంబంధిత ఉన్నత అధికారులు

తాండూర్ నుంచి బషీరాబాద్, యాలాల్ మండలం మరియు కొడంగల్ వెళ్లే ప్రధాన రహదారి కాగ్న నది వంతెన పై రోడ్డు భారీ రంధ్రం పడడంతో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తాండూర్ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ మేరకు తాండూర్ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కాగ్న నది వంతెన పై రోడ్డు భారీ రంధ్రం పడడంతో ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా తాండూర్ పోలీస్ శాఖ సిబ్బందిని నియమించినట్లు తాండూర్ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## సొంత ఇంటి యజమానులను చేసేందుకు రూపొందించిన పథకం నూకపెల్లి ఇందిరమ్మ హౌసింగ్

- జగిత్యాల అర్బన్ నూకపల్లి హౌసింగ్ కాలనీ సందర్శించిన జీవన్ రెడ్డి.





**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 27 :** అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు నూకపల్లి లో 4000 ఇల్లు కేటాయించి,ప్రభుత్వ నిధులు వెచ్చించారు.గత పాలకులునిలిచిన ఇళ్లకు నిధులు కేటాయిస్తే ఇల్లు పూర్తి అయ్యేవి.బీఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు యధావిధిగా నిర్మాణం పూర్తి చేస్తే కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తదో అని డబుల్ బెడ్రూమ్ నిర్మాణం చేపట్టారు.2000 ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెర పైకి తీసుకువచ్చారు.డబుల్ బెడ్రూం ఇల్లు తక్కువ స్థలంలో ఎక్కువ మంది లబ్ధిదారులు స్థలం అందుబాటులో ఉన్నచోట ఇళ్ల నిర్మాణం అవసరం లేదు.4000 మంది లబ్ది దారుల్లో అనర్హులు ఉంటే తొలగించవచ్చు.సొంత ఇంటి యజమానులను చేసేందుకు రూపొందించిన పథకం నూకపెల్లి ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్.2018లో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం పేరిట తొలగించిన 2000 ఇళ్ల లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలి.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం 2000 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆన్లైన్ లో లబ్ధిదారులుగా ఇల్లు ఉన్నట్టుగా చూపెడుతుండడంతో వారు నిరాశకు లోనవుతున్నారు.వివిధ దశల్లో ఉన్న ఈ 1611 ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదు.2023 ఎన్నికలకు ముందు లబ్ధిదారులను గుర్తించి, ఇళ్లు మంజూరు చేశారు.మౌలిక వసతులు కల్పించకుండానే కేవలం ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఇల్లు మంజూరు చేశారు.పదేళ్లు అధికారంలో ఉండి,ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడం తో లబ్ధిదారులు త్రిశంకు స్వర్గం లో ఉన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పన పై నిధులు కేటాయించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లగా జిల్లా అధికారులు52 కోట్లు అవసరం అవుతాయని నివేదిక ప్రభుత్వానికి అందజేశారు.నిరుపేదల సంక్షేమానికి పాటు పడాలనే లక్ష్యం తో ప్రభుత్వం పని చేస్తుంది.దాదాపు 100 ఇళ్లను లబ్ధిదారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇళు తొలగించడంతో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించాము.ఎఫ్ బ్లాక్ ఒకే దగ్గర 10 ఎకరాలు స్థలం ఉంది.ఏవిధమైన కూల్చివేతలు లేకుండా 20 ఎకరాల స్థలం లభిస్తుంది.ముందుగా నిరుపయోగంగా ఉన్నటువంటి స్థలాన్ని గుర్తించండి.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లేఅవుట్ గుర్తించారు.లే అవుట్ లేకుండా డబుల్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేసేందుకు నిధుల మంజూరుకు ప్రభుత్వ పరిశీలనలో ఉండగా ఇళ్లు కూల్చివేయడం ఏమిటి.తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడితే లబ్ధిదారుడికి ప్రత్యామ్నాయంగా కేటాయింపు చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం 48 వార్డులకు అదనంగా రెండు వార్డులు ఏర్పాటు చేయాలని సూచిస్తే,48 వార్డులను 50 వార్డుకు చేశారు. మున్సిపల్ అధికారుల పని తీరు అర్థం కావడం లేదు.డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించి 20 నెలలు గడుస్తుంది. లబ్ధిదారులను తరలించ లేకపోతున్నారు.అరకొర వసతులు ఉన్నా 25 శాతం మంది తరలి వెళ్లారు.మౌలిక వసతుల కల్పన తప్పనిసరిగా కల్పించాలి.నిర్మాణం పూర్తి చేయబడి ఉపయోగించునేందుకు సిద్ధం ఉన్న డబుల్ బెడ్రూమ్ బ్లాక్ లో తాత్కాలికంగా స్కూల్,హాస్పిటల్ ఏర్పాటు చేయవచ్చు.టెండర్ అగ్రిమెంట్ లేకుండా వర్క్ ఆర్డర్ లేకుండా పనులు చేపట్టడం.. మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్ళాను.ఇళ్ల కూల్చివేతల్లో కూడా గత పాలకుల పాలన కనపడుతుంది.తక్షణమే జిల్లా కలెక్టర్ శాశ్వత నిర్మాణాల కోసం స్థలాన్ని గుర్తించండి.2000 ఇల్లు తొలగించి, డబుల్ బెడ్రూమ్ నిర్మించిన జాబితా లో అర్హత ప్రాధాన్యతగా మంజూరు చేయాలి.ఇళ్ల నిర్మాణాల కూల్చివేత బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో ప్రాజెక్టు ల నిర్మాణం కోసం మినహా ఎక్కడా కూడా 150 ఎకరాలు సేకరించింది లేదు. కేవలం జగిత్యాల లో మాత్రమే ఇళ్ల నిర్మాణం కోసం సేకరించినం.డబల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణానికి 2000 ఇళ్ల నిర్మాణాల తొలగింపు లబ్ధిదారులకు తక్షణమే ఎవరికి కేటాయించని డబల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలి.మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయింపు కోసం సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

# వర్షాలకు కూలిన పెంకుటిల్లులు

- బాధితులకు తక్షణ సహాయం అందజేసిన తహసిల్దార్ మారుతి రెడ్డి
- నిరుపేదలకు అండగా మా ప్రభుత్వం పనిచేస్తుంది

కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్







**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 27 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూలిపోయిన పెంకుటిల్లులను తహసిల్దార్ మారుతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు ఇండ్లు కూలిపోయిన నిరుపేదల పరిస్థితులు చూసి నిన్నటి రోజున జిల్లా పాలానా అధికారి సందీప్ కుమార్ ఝ చరవాణి ద్వారా వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు కలక్టర్ వెంటనే స్పందించి ప్రభుత్వ అధికారులకు ఆదివారం సెలవు ఉన్నప్పటికి తహసిల్దారు మారుతి రెడ్డినీ ఈరోజు పర్యవేక్షించడం కోసం పంపించడం జరిగింది సెలవు దినము అయినప్పటికీ తహసిల్దార్ మారుతి రెడ్డి పేద ప్రజల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని కూలిపోయిన వారి ఇండ్లను సందర్శించి వారికి మనోధర్యం కల్పించారు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టాడం పట్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు గత ప్రభుత్వాలు ఇలాంటివి ఏవి పట్టించుకొలేదన్నారు,ఇంకా ఎవరికైనా ఇలాంటి ఇలాంటి పరిస్థితి ఎదురైతే వారు వెంటనే తహసిల్దార్ కి లేదా ప్రభుత్వ ప్రతినిధుల దృష్టికి గాని దరఖాస్తు పెట్టుకోవాలని లబ్ధిదారులకు సూచించారు, వర్షాలకు కూలిపోయిన కొన్ని ఇండ్లను గుర్తించగా అందులోని నాలుగు కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 4000 రూపాయల చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందజేశారు మండలంలోని మిగిలి ఉన్న కూలిపోయిన ఇండ్లను పరిశీలించడం జరుగుతుందని తహసిల్దార్ మారుతి రెడ్డి తెలిపారుఎవరైతే ఇల్లు కూలిపోయిన వారు ఉన్నారో వారికి వారం రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం మా బాధ్యతగా మేము అందరం కూడా తీసుకుంటాం అని భరోసా కల్పిస్తూ
మీరు మా ఆఫీస్ కు వచ్చి కలవండి మా నాయకులకు తెలపండి పేద ప్రజల కన్నీరు తుడవడానికి పేద ప్రజలకు అండగా నిలవడాం కోసమే ప్రభుత్వం ఏర్పాటు కావడం జరిగింది ఎటువంటి పైరవీలు లేకుండా మీ సంక్షేమం కోసం మీ అభివృద్ధి కోసం మేము అందరం కూడా మీకు అండగా ఉంటామని హమీద్ హామీ ఇచ్చారు,
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, ఎయంసి డైరెక్టర్ ఏడబొయిన ప్రభాకర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కం నాంపల్లి పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, లక్కం బాబు, యండి యదుల్, రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు ఆగస్టు 9 న ఘనంగా జరుపుకోవాలలి.



**వెంకటాపురం తెలంగాణ పత్రిక జులై 27 :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదివాసి నాయకులు అన్నారు. రహదారులు భవనాలు అతిథి గృహంలో ఆదివారం వివిధ సంఘాల నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఐక్య రాజ్యసమితి గుర్తించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9 వేడుకల్లో ఆదివాసి గ్రామాల్లో ప్రజలు జరుపుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకల్లో మండలంలోని ఆదివాసి ప్రజలందరూ పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యనిర్వహణ తాల్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చింత సోమరాజు,పూనెం రామచంద్రరావు,గుర్రపు రామారావు, పూనేం చంటి పర్శిక సతీష్, గొంది హనుమంత్,రేగ గణేష్,కణితి వెంకటకృష్ణ,తాటి లక్ష్మణ్ , ఉండం రామచంద్ర ప్రసాద్, తాటి చందర్రావు,సరస్వతి, క్రాంత్, పాయం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- 85 జతల కోడెల పంపిణీ
- వన మహోత్సవంలో కొబ్బరి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్





**వేములవాడ జూలై 27తెలంగాణ దినపత్రిక :**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాల నుంచి రైతులు తీసుకున్న కోడల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు
వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ లో ఉన్న వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని 85 జతల కోడెలను 170 జీవాలను అర్హులైన రైతులకు ఆదివారం పంపిణీ చేశారు

- ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు

గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు.వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుకేసులు నమోదు చేస్తామని హెచ్చరించారులికోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కోడెల స్థితిగతులపై ఆరా తీస్తారని తెలిపారు.కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు.వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారులివన మహోత్సవంలో భాగంగావన మహోత్సవంలో భాగంగా గోశాల ఆవరణలోని రోడ్డు వెంట కొబ్బరి మొక్కలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి నాటారు.అనంతరం గోశాలలో పరిశీలించి.అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారులి ఈ కార్యక్రమంలో రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ రాధాభాయి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, మరియు దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి టోలి సభ్యులు రాధాకృష్ణారెడ్డి వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తదితరులు ఉన్నారులి

## జీ.పీ.ఓ, లైసెన్స్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి

**ఏటూరునాగారం(ములుగు) జులై27తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి. ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 27 మంది అభ్యర్థులకు గాను, 26 మంది హాజరయ్యారని, 01 మంది గైర్హాజరు అయినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన



థియరీ పరీక్షకు 80 మంది అభ్యర్థులకు గాను 71 మంది హాజరయ్యారని, 09 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. లైసెన్స్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ లో జరిగే ప్లాటింగ్ పరీక్షకు పరీక్షకు 80 మంది అభ్యర్థులకు గాను 71 మంది హాజరయ్యారని, 09 మంది గైర్హాజరు అయినట్లు



వివరించారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించిన అదనపు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ. ఓ. రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోవదశాలను తొలగించాలని విశ్వహిందూ పరిషత్,దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి అద్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందచేత

**వేములవాడ జూలై 27 తెలంగాణ దినపత్రిక :** దక్షిణ కాశీగా పేరు పొందిన శ్రీ రాజరాజస్వామి ఆలయం వేములవాడ దగ్గరలో గోవదశాల మరియు కళ్యాణి బిర్యాని పేరుతో అన్యమాతస్తులు హొటల్ పేరుతో నడిపిస్తున్నారని అత్యంత పవిత్రంగా కొలిచే కోడేలు వధిస్తున్నారు అలాగే వాటి మాంసం విక్రయిస్తున్నారని దీనిని విశ్వహిందూ పరిషత్ మరియు దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి విభాగం తీవ్ర అభ్యంతరం తెలిపింది దీనిపైన తగు చర్య తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మరి వేములవాడ కమిషనర్ కు అలాగే గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో కి వినతి పత్రం అందిస్తున్న స్పందన కరువైందని దేవస్థానం



సంబంధించిన కోడెలను ఇద్దరు వెటర్నరీ డాక్టర్లను ఐదుగురు సిబ్బందితో శాశ్వతంగా ఉండేలా కోడెలను సంరక్షణకు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం అయినది గోశాలకు సంబంధించిన 100 ఎకరాల భూమిని త్వరగా కేటాయించి అందులో గోవులను తరలించి మరియు అక్కడ మొక్కలు నాటాలని విశ్వహిందూ పరిషత్ మరియు దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి ఆధ్వర్యంలో నగర కమిషనర్ కు దేవస్థానం ఈవోకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గోరక్ష ప్రాంత టోలి సభ్యులు వుట్కూరి రాధాకృష్ణారెడ్డి రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చేపూరి అశోక్ మరియు దేశి గోవంశ రక్షణ సంవర్ధన సమితి సభ్యులు శ్రీనివాస్,రేగురి లక్ష్మణ్,కావళ్ల మహేష్,మచ్చ వెంకటేష్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు

# దళిత ఉద్యమ సారథి

- పద్మశ్రీ.అవార్డుగ్రహీత మందకృష్ణకుఆత్మీయసన్మానం

**మందమర్రి టౌన్ జులై 27 (తెలంగాణ పత్రిక) :**తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్,ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్బి, జనక్ ప్రసాద్సూచన మేరకు, ఐ ఎన్ టి యు సి. కేంద్ర.క్రమశిక్షణ కమిటీ చైర్మన్. మరియు ఐ ఎన్ టి యు సి .కేంద్ర కమిటీ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్. కాంపెల్లిపె సమ్మయ్య,పాల్గొని పద్మశ్రీ, అవార్డు.గ్రహీత మన దళిత ఉద్యమ నేత.మందకృష్ణ మాదిగకు ఆత్మీయ సన్మానం చేయడంజరిగింది,ఈ కార్యక్రమంలోపెద్దపెల్లి నియోజకవర్గ మాజీ పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్ నేత, ఐ ఎన్ టి యు సి . రీజనల్ జనరల్ సెక్రెటరీ త్రైసన్ శీనువాస్, పాల్గొన్నా రు,ఈసందర్భంగా,కాంపెల్లి సమ్మయ్య మాట్లాడుతూ. ఎన్ని వెన్నెల వాగులు ఇంకిపోయేనో, కదా కటిక కొండల మీద మిటకరించి అని పుట్టారాని చోట పుట్టినం దులకుఅంటరానివారి ప్రతిభను నాలుగు పడగలను హైందవ నాగరాజు ఎట్లా ధ్వంసం చేసిందోప్రజా కవి, మహా కవి గుర్రం



జాషువా, వివరించిండు.అటువంటి అనగారిన మాదిగ జాతిని ఏకం చేసి, ఎన్ని అడ్డంకులు, అవమానాలు ఎదురైనా పట్టుదల సడలింపక ముందుకు సాగిన వాడు మన జాతి, మాదిగ జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగఅతనిని రకరకాల రాజకీయాలకు అమ్ముడుపోయాడని విమర్శించారు. అతని నైతికతను, ఉద్యమ నైతికతను దెబ్బతీయాలని చూసారు. వెన్ను పోట్లే కాదు కడుపులో కూడా పొడవాలని, చూసారు.కానీ ఎదురుదెబ్బ తగిలిన ప్రతీసారీ వీరుడి వలె లంఘించి యుద్ధ రంగం లోకి దూకాడు.తానూ బెదరలేదు. తన జాతి ఐక్యతనూ చెదరనివ్వలేదు.కొన్ని తరాలుగా అనుభవిస్తున్న విచక్షణకు చరమ గీతం పాడి విజయాభేరి మోగించిన వాడు. అందుకే,కృష్ణన్న నాయకుడు కాదు. మహా నాయకుడు,అతనిని మనువాది,అన్నారు కొందరు. కానీ తెలుగునాట అమరులైన నక్సలైట్ల అంత్యక్రియలకు అన్న హాజరైయినట్లుగా మరెవ్వరూ హాజరు కాలేదు.నక్సలైట్లు ప్రజావీరులు, అని ప్రకటించినవాడు, ఆచరించిన వాడు మనువాది,ఎట్ల అవుతాడు.ముమ్మాటికి అన్న మనువాది కాదు, మన వాడు. మన అందరి వాడు.అంబేద్కర్, కానశీ రామ్ తర్వాత దళితుల వేగుచుక్క మంద క్రిష్ణ,అతని కోసం జాతీయ స్థాయిలో రిజర్వేషన్ల కోసం, రాజ్యాధికారం కోసం దళిత జాతి ఎదురు చూస్తుందిజాతీయ దళితఉద్యమ సారథి మంద కృష్ణ, బాటలోకొనసాగుదాం

# ప్రశాంతంగా జిపిఓ లైసెన్స్ సర్వేయర్ల పరీక్ష

- మౌలిక వసతులు కల్పన అదనపు కలెక్టర్ రెవిన్యూజి.ముకుంద రెడ్డి

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 27తెలంగాణ పత్రిక :** గ్రామ పాలన అధికారులు (జిపిఓ) లైసెన్స్ సర్వేయర్ల నియామక పరీక్షల నిర్వహణను అదనపు కలెక్టర్ రెవిన్యూ జి.ముకుంద రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష కలెక్టరేట్ మీటింగ్ హాల్ అలాగే గ్రామ పాలన ఆఫీసర్ పరీక్ష స్ఫూర్తి భవన్ మూడో అంతస్తులో నిర్వహించామని తెలిపారు.

అనంతరం పరీక్ష గదుల పరిశీలనలో భాగంగా పర్యవేక్షణ, అభ్యర్థుల హాజరు,ప్రశ్న పత్రాల పంపిణీ, త్రాగునీరు వంటి అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.జిపిఓ పరీక్షకు మొత్తం 41 మంది అభ్యర్థులు హాజరుకావలసి ఉండగా,39మంది మాత్రమే హాజరయ్యారని ఇద్దరు గైర్హాజరయ్యారని తెలిపారు.

అలాగే లైసెన్స్ సర్వేయర్ పరీక్షకు 67 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా,49 మంది హాజరైనట్లు,18 మంది గైహజరైనట్లు రెండు సెషన్స్ లలో పరీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ పరీక్షల నిర్వహణలో డిఆర్ఓ ఈ వెంకట చారి,ఏడి శ్రీరామ్, లా ఆఫీసర్ శ్రీధర్, ఏవో చంద్రశేఖర్ గౌడ్,




లైసెన్సిధికారి బిక్షపతి,సెక్షన్ సూపర్డెంట్లు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఎరువుల క్రయ విక్రయాలను ఆధార్ కార్డుతో ఎంట్రీ చేయాలి

- జగిత్యాల జిల్లా వ్యవసాయ సహకార సంఘంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 27:**ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా ఆధార్ కార్డుతో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్యాక్స్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ యూరియా, ఇతర ఎరువుల స్టాక్ వివరాలను, ఎరువుల సరఫరా పై యూరియా ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు సరఫరా చేస్తున్నారో పరిశీలించి వారి యొక్క భూమి వివరాలను డాటా ఎంట్రీలో తనిఖీ చేశారు. ప్రస్తుతం రైతులు వేసిన పంటకు అవసరమైన ఎరువులు మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. రికార్డులు పరిశీలించి స్టాక్ ఎంత వచ్చింది ఎంత సరఫరా చేసాం అన్నది తప్పనిసరి రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకుఎవరికైనా ఎక్కువ మొత్తంలో ఎరువులు ,డిఏపి,యూరియా బసాలు ఎక్కువ పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది పై వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జగిత్యాల జిల్లా మున్సిపల్ అధికారి స్పందన మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వినీల సహకార పాక్స్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలో రావి నారాయణరెడ్డి నగర్ లో బోనాలు పండుగ సందర్భంగా శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ నల్ల పోచమ్మ దేవాలయం లో ఆదివారం నిర్వహించిన అమ్మవారి ఒడిబియ్యం అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాతాల గోపాల్ మురళీకృష్ణ ప్రసాద్ గోపి స్వామి శ్రీనివాస్ శంకర్ గంగాధర్ పాండు ముదిరాజ్ లక్ష్మి శారద రాజు భవాని తదితర నాయకులు పాల్గొన్నారు.

## లైసెన్సడ్ సర్వేయర్ గ్రామ పాలన అధికారి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 27 :**ఈ సందర్భగా కలెక్టర్ పరీక్ష హాల్లో కలియ తిరిగి పరీక్షలు రాస్తున్న వారిని పరిశీలించడం జరిగింది. లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షకు మొత్తం 148 అభ్యర్థులకు గాను 127 మంది హాజరు అయినారు. అలాగే గ్రామ పాలన అధికారి అభ్యర్థులు 29 గాను 21 మంది హాజరు అయినారు.పరీక్షల నిర్వహణ పట్ల కలెక్టరు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ అరిగేల అశోక్,పరిశీలకుడు ఎస్సీ అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్, నోడల్ అధికారి ఆర్.వెంకట్ రెడ్డి, ఆర్డీవో జీవకర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ స్పందన,శ్రీనివాస్ తహసీల్దార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో ఘనంగా శ్రావణ మాస భోనాల ఉత్సవాలు



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** బాచుపల్లి మండల పరిధి బాచుపల్లి గ్రామంలోని నల్లపోచమ్మ దేవాలయం (ఏడు గుళ్ల)లో ఎమ్మెల్సీ ఆహ్వానం మేరకు భోనాల పండుగ ప్రత్యేక పూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లపోచమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. బాచుపల్లి మండల ప్రజలందరికీ భోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, కాసాని వీరేష్, ఆగం రాజు, బాలాజీ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, జీహెచ్ఎంసి కార్పొరేటు జగన్, హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కి గాజులరామారం, బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. బాలయ్య నగర్ లో గత కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని కోరారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి బాలయ్య నగర్ రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గంగారం, ప్రేమ్ కుమార్, బాలాజీ, రవి, వెంకట్, నాగరాజు, శ్రీకాంత్, సిహెచ్ మల్లేష్, రాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఎగువ మానేరును సందర్శించిన తహసిల్దార్ మారుతి రెడ్డి



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 27 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను తహసిల్దార్ మారుతి రెడ్డి పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులకు వెళ్ళే రైతులు,గొర్రెల కాపర్లు వర్షాలపట్ల అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు?

## అంగన్వాడి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**తల్లాడ,( తెలంగాణ పత్రిక)జూలై27 :**తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో నూతన అంగనవాడి భవనానికి శంకుస్థాపన చేసిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో ఎంతో ముందుకు దూసుకుపోతున్నామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ప్రజలందరూ కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించుకోవాలని ప్రజలందరికీ కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పలు శాఖ అధికారులు గ్రామ ప్రజల తదితరు పాల్గొన్నారు

## అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలో నీరు నిల్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

■ బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్



చర్ల జులై 27(తెలంగాణ పత్రిక) :స్థానిక సంస్థల అధ్వర్యంలో చేపట్టిన పలు డ్రైనేజీ నిర్మాణాలు ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేక పోగా ప్రజలను అనారోగ్య పరిస్థితులను కలుగ చేస్తున్నాయి అని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నూప రమేష్ అన్నారు. డ్రైనేజీ నీరు ప్రవహించడానికి సరైన అవగాహన నిర్మాణం చేయడం ప్రజా ధనం వృధా చేయడమేనని, లింగపురం గ్రామ పంచాయితీ పరిధిలోని మసీదు ఎదురుగా గత వేసవిలో నిర్మించిన డ్రైనేజీ దోమల ఉత్పత్తి కేంద్రంగా ఉందన్నారు. రెండు వీధుల నుండి వచ్చిన నీరు నూతన డ్రైనేజీలో నీరు అధికమైందని, వర్షపు నీరు, మురికి నీరుగా డ్రైనేజీ లో నిల్వ ఉండటం వలన ఈగలు, దోమలు ఉత్పత్తి అయ్యి, పాములు, తేళ్ళు ఉండే అవకాశాలు ఉన్నాయని, తద్వారా ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విష జ్వరాలు, అంటువ్యాధులు వస్తాయని అన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు డ్రైనేజీలో నీరు నిల్వ లేకుండా చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫ హీం, జిల్లా కార్య వర్గ సభ్యులు గూనూరి రమణ, మండల ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఇర్పా సుబ్బారావు, తరుణ్ రెడ్డి, చింతూరి విశ్వనాదం, బందా మధు, సంద్రు గొండ వేంకటేశ్వర రావు, కోర్సా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సెలెస్టియల్ సినిమాటిక్ స్టూడియో ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలి

■ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ సాయిగూడెం లో నూతనంగా ఏర్పాటు చేసిన సెలెస్టియల్ సినిమాటిక్ స్టూడియోని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ సేవలను అందించి వారి నుండి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, దుండిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్పూరు మల్లేష్ ముదిరాజ్, మరియు స్థానిక నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూంనగర్ లో శ్రీ శ్రీ మల్లన్న ఆలయంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. డివిజన్ పరిధిలో ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్, గూడ సంతోష్, నర్సింగ్, ప్రేమ్, ఆలయ కమిటీ సభ్యులు, సుజిత్ కుమార్, కిషన్, భాస్కర్, ఎలంధర్, సురేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## దిమ్మదుర్తి గ్రామంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు



మామడ మండల్ రిపోర్టర్ అనిల్ జూలై 27( తెలంగాణ పత్రిక) :కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి రావు గారు మామడ మండలం లోని దిమ్మదుర్తి గ్రామంలో ఆదివారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారుదిమ్మదుర్తి గ్రామానికి చెందిన గోపు నారాయణ (డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గారి వ్యక్తిగత వాహన చోదకుడు)గారి నాన్న గారు గోపు అంతేన్న అనారోగ్య నుండి కోలుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గారు ఆదివారం గోపు నారాయణ నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అంతేన్న కి సూచించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఆలకుంట లక్ష్మన్న అనారోగ్యం తో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గారు ఆలకుంట లక్ష్మన్న ని పరామర్శించారు.ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని వారికి కూడా సూచించారు వైద్యులు సూచించిన విధంగా మందులు వాడాలని కోరారు. శ్రీహరి రావు గారితో పాటుగా సుంకరి రమణ ,కల్లెడ రాజు, లక్ష్మణ్,సురేందర్ గౌడ్,పోషన్న తదితరులున్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్



భద్రాచలం జూలై 27 (తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి భద్రాచలంలోని శ్రీ సీతారా మచంద్ర స్వామివారిని దర్శించు కున్నారు.స్వామివారి దర్శనానికి ఆది వారం ఆలయానికి విచ్చేసిన చైర్మన్ ను ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పీఠం వద్ద ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం అంతర ఆలయంలోని మూలవరులు వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం లక్ష్మీ తాయారమ్మ వారిని, ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి స్వామి వారి పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు.ఈ కార్యక్రమంలో జీసీసీ డీఎం సమ్మయ్య, మేనేజర్ జయరాజు, మానవహక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, గిరిజన సంఘం నాయకులు పూ నెం ప్రదీప్ కుమార్, తెల్లం నరేష్, పూనెం కృష్ణ, వేద పండితులు లింగాల శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రాజకీయాల వైపు యువత చూపు

■ ఊపందుకున్న గ్రామాలలో రాజకీయాలు
■ యువత రాజకీయల వైపు ఆసక్తి చూపుతున్నారు
■ శుభ పరిణామమని రాజకీయ విశ్లేషకులు
■ ఈసారి ఎన్నికల్లో గ్రామాల్లో గట్టి పోటీ తప్పదా
■ ప్రజల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు









వెల్దుర్తిమండల (ప్రతినిధి,జూలై,27 (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి గ్రామాల్లో ప్రారంభమైంది. స్థానిక పోరుకు సంబంధించి ఒక్కో అడుగు ముందుకు పడుతుందనే చెప్పవచ్చు. తాజాగా ఎన్నికలు నిర్వహించే వార్డు, సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేయడంతో క్షేత్రస్థాయిలో గ్రామాల్లో రాజకీయం వేడెక్కుతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులను జారీచేసింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు పంచాయతీ రాజ్ చట్టం-2018 లోని సెక్షన్ 285(ఏ) లో సవరణ చేయడానికి గవర్నర్ ఆమోదం కోసం ఇప్పటికే ఆర్డినెన్స్ ముసాయిదాను పంపింది. గవర్నర్ దగ్గిర నుండి ఆర్డినెన్స్ రావడమే తరువాయి అన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియలో ముందుకెళుతుంది. ఎన్నికల నిర్వహణకై ప్రభుత్వ అడుగులకు తగ్గట్టుగానే ఎన్నికల రంగంలోకి దిగి తమ అదృష్టంను పరీక్షించుకునేందుకు స్థానిక నాయకులు, ఔత్సాహికులు, ముఖ్యంగా యువత సిద్ధమవుతున్నారు ఎవరికివారు. తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు దీంతో మండల పరిధిలో ఆయా గ్రామాల్లో రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. ఇన్నాళ్లు ప్రజలతో అంటి ముట్టనట్లు ఉన్నవారు సైతం ఒక్కసారిగా గ్రామాల్లో కలియ తిరుగుతూ ప్రజల సమస్యలను నేరుగా వాళ్ళ దగ్గరకే వెళ్లి తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. గ్రామంలో ముఖ్యమైన వ్యక్తులను కలుస్తూ వారి ఆశీస్సులను పొందే ప్రయత్నాలు చేస్తున్నారు. తాము గెలిస్తే గ్రామాభివృద్ధికి చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ వారినుండి మద్దతును కూడగట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇన్ని రోజులు ఏ పార్టీలో సభ్యత్వం లేని వారు కూడా ఆయా పార్టీల మద్దతును పొందేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

● గ్రామ రాజకీయాల వైపు యువత చూపు

ఒకప్పుడు రాజకీయాలంటే ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు కనిపిస్తోంది. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాకనో, సమాజంలో ప్రజా ప్రతినిధులకు ఉన్న ఫ్యాన్స్ ఫాలోయింగ్, రాజకీయాల్లో ఉంటే ఏదైనా సాధించవచ్చనే నమ్మకంతో కొందరు, డబ్బు సంపాదనతో పాటు సమాజంలో పరపతి పెరుగుతుందని మరికొందరు, భ్రష్టు పట్టిన రాజకీయాల్లో నూతన ఒరవడిని సృష్టించాలని మరి కొంతమంది యువత రాజకీయాలవైపు ఆకర్షితులవుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, ఎంపీ పదవులను అధిష్టించిన వారిలో చాలా మంది స్థానిక సంస్థల నుండే తమ రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టినవారే కావడం కూడా యువత స్థానిక సంస్థల ఎన్నికల వైపు చూడడానికి కారణంగా చెప్పవచ్చు. గ్రామంలో, మండలంలో తమ పట్టును పెంచుకుంటే ఏ రాజకీయ పార్టీలోనైనా నేతగా ఎదిగే ఆస్కారం ఉండటంతో మొదట స్థానిక పదవుల్లో నెగ్గేందుకు చాలా మంది యువత గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామ సర్పంచ్ పదవిపై దృష్టి పెడుతున్నారు. లక్షలు ఖర్చైన అయిన పర్వాలేదు కానీ టార్గెట్ సర్పంచ్ గిరి మిస్ కావద్దనే పట్టుదలతో రాజకీయ అరంగేట్రం చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక ఎన్నికలపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న పలు పార్టీల నాయకులు ఏ నాయకుడు వస్తే బాగుంటది ఏ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే బావుంటుందని ప్రజల నుండి మద్దతు కూడగడుతున్నారు. పలు పార్టీల నాయకులు సొంతంగా క్రియేట్ చేసుకున్న సోషల్ మీడియా గ్రూప్ ల్లో వాటిని తెగ వైరల్ చేసుకుంటున్నారు. ఏది ఏమైనా సరే ఈసారి పెద్ద సంఖ్యలో యువత రాజకీయాలవైపు ఆసక్తి చూపుతుండడం శుభ పరిణామమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

● ఈసారి స్థానిక ఎన్నికల్లో గట్టి పోటీ తప్పదా

ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలలో దాదాపు ప్రతి చోట గట్టి పోటీ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇది వరకు ఎన్నడూ లేని విధంగా పెద్ద సంఖ్యలో పోటీ చేసేందుకు ఆశావహులు ముందుకు రావడంతో ప్రధాన రాజకీయ పార్టీలైనా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లకు స్థానిక పోరు తలనొప్పిగా మారేలా ఉందనే భావన ఆయా పార్టీల నేతల్లో నెలకొంది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటం , బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండటంతో అంతట త్రిముఖ పోరు తప్పదనే భావన సర్వత్రా వినబడుతుంది. ఇప్పటికే పలువురు ఆశావహులు ఆయా పార్టీల పెద్దలను కలుస్తూ తాను సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేస్తున్నాని పార్టీ మద్దతు తనకే లభించేలా చూడాలని కోరుతున్నారు.

## దటీజ్ ఇస్ వైరా లయన్స్ క్లబ్

■ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు






తెలంగాణ పత్రిక: జులై 27 ఖమ్మం స్టాఫర్ /వైరాటి : స్నేహ సంబంధాలతోనే వైరా లయన్స్ క్లబ్ 19 సంవత్సరాల క్రితం కీర్తిశేషులు పుతుంబాక కృష్ణమూర్తి నేతృత్వంలో ఏర్పాటైన క్లబ్ గడచిన 19 సంవత్సరాలుగా డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఇంటర్నేషనల్ స్థాయిలో వైరా లయన్స్ క్లబ్ మంచి గుర్తింపు తీసుకుని వచ్చింది 20 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న లయన్స్ క్లబ్ సామాజిక సేవల్లో మరింత చురుగ్గా సేవలు అందించాలని సంకల్పంతో ముందుకెళుతోంది మనం ఉన్నా లేకపోయినా చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తించుకునే విధంగా సేవలందించాలని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ పిలుపుమేరకు మనిషి ఎంత సంపాదించినప్పటికీ తనతో ఏమి తీసుకుపోడు అని సారాంశంలో సేవా కార్యక్రమాల్లో ముమ్మురంగా వైరా లయన్స్ క్లబ్ సేవలందిస్తోంది సమాజంలో అట్టడుగున ఉన్న నిరుపేద ప్రజలను ఆదుకోవడంతోపాటుగా నిరుపేద పేద విద్యార్థులకు ఉన్నత స్థాయి చదువులు కోసం వందలాది మందిని క్లబ్బు అండగా ఉండి చేయూతనందించింది గత 15 సంవత్సరాలుగా అనేకమంది విద్యార్థులకు రాయితీతో లాప్టాప్ లు దివ్యాంగులకు సైకిల్స్ త్రి సైకిల్స్ కృత్రిమ పరికరాలు అందించి క్లబ్ అందించి మనలను పొందింది క్లబ్ సభ్యులందరూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి క్లబ్ సభ్యులు సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాల్లో చేయూతనందించారు డాక్టర్ కాపా మురళీకృష్ణ గవర్నర్ గా ఉన్న సమయంలో 6 కోట్లకు పైగా పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టింది అదే స్ఫూర్తితో ఆయన చొరవ తో లయన్స్ క్లబ్ పర్మినెంట్ ప్రాజెక్టులుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అనేక మౌలిక సదుపాయాలు అందించింది విద్యార్థిని విద్యార్థులకు రాయితీతో కూడిన బస్సు పాసులను అందించింది పర్మినెంట్ ప్రాజెక్టుగా టీవీలు బెంచీలు వాటర్ ట్యాంకులు బోర్లు గ్రంధాలయాలు ఏర్పాటు చేసిన ప్రజలకు అందుబాటులో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేసింది అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో వంట సామాగ్రి నీ పిల్లలకు దుస్తులను అందించింది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు వాటర్ ఫిల్టర్లు మైక్ సెట్ బీరువాలు మరియు పదో తరగతిలో ఉత్తమ ర్యాంకు సాధించిన వారికి ఆర్థిక ప్రోత్సాహక బహుమతులు అందించింది ప్రభుత్వాలు చేయలేని అనేక సదుపాయాలు అందించి వైరా లయన్స్ క్లబ్ ప్రజల మన్ననలను పొందింది లయన్ కాప గోపాలరావు అదిలక్ష్మి దంపతులు తమ సొంత స్థలాన్ని వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నిర్మించేందుకు ముందుకు వచ్చారు అదే స్థలంలో వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నిర్మించారు హాస్పిటల్ చైర్మన్ గా డాక్టర్ మురళీకృష్ణ బాధ్యతలు నిర్వహిస్తూ గత ఆరు సంవత్సరాలుగా దాదాపు లక్షలాదిమంది నిరుపేద వృద్ధులకు అన్ని వర్గాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి రాయితీతో కూడిన ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఆప్తాల మిస్ట్ లయన్ ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వైరా పాలేరు సత్తుపల్లి అశ్వరావుపేట నియోజకవర్గాల్లో కృష్ణా జిల్లాలోని గ్రామాల్లో అనేక కంటి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి కంటి పరీక్షలు నిర్వహించి నిష్ణాతులైన వైద్య బృందం చే అధునాతన పరికరాలతో అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించింది జిల్లా 320 ఈ మల్టిపుల్ లో అనేక అవార్డులను అందుకున్నారు వైరా లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు అందరి సహాయ సహకారాలతో నిరుపేద మహిళలకు రాయితీతో కూడిన కుట్టు మిషన్లను జీవనోపాధి కోసం తోడ్పాటు అందించారు నిరుపేదలకు నిత్యవసర సరుకులు పట్టంలో డయాబెటిస్ క్యాంపులు ఐ బాల్స్ సేకరణ క్యాన్సర్ పై అవగాహన సదస్సుల నిర్వహించింది వైరా లయన్స్ క్లబ్ ద్వారా హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ ద్వారా అనేక మందికి రాయితీతో కూడిన గుండె శస్త్ర చికిత్సలు నిర్వహించింది అదేవిధంగా మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ తోఫా క్రిస్టమస్ కానుక వినాయక విగ్రహాలు అందించింది మహిళను ప్రోత్సహించే విధంగా బతుకమ్మ ఆటలు పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించింది క్లబ్ సభ్యుల పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు పూర్వపు క్లబ్ అధ్యక్షులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు జిల్లా 320 ఈ ద్వారా లయన్స్ క్లబ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు తీసుకొని వచ్చి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ఆవార్డులు రివార్డులను అందుకొనిమల్టిపుల్ లో క సహాయ సహకారాలను అందించేందుకు అన్నివేళలా క్లబ్ సభ్యులందరూ అండగా ఉండటం విశేషంగా చెప్పవచ్చు

## మహారాష్ట్ర దేశిదారు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జూలై 27 :-మహారాష్ట్ర కనికి నుండి భీంపూర్ మండలం పొక్లిగూడ గ్రామానికి అక్రమంగా తెలంగాణలో నిషేధిత దేశదారును తీసుకువచ్చి అమ్ముతున్నరన్న విశ్వసనీయ సమాచారం మేరకు జైనథ్ సిఐ డి.సాయినాథ్, ఎస్ఐ వీర్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ గంగారెడ్డి, మధుకర్ లతో కలిసి మహారాష్ట్ర కనికి నుండి అక్రమంగా మోటార్ సైకిల్ పై దేశీదారు తీసుకు వస్తున్న తొడ్సం వెంకట్రావు, ఆత్రం మోతీరామ్ లను శనివారం రోజు సాయంత్రం లింగూడ గ్రామ శివారులో అదుపులో తీసుకొని వారి వద్ద నుండి (50) దేశీదారు బాటిల్లను సీజ్ చేయడం జరిగింది. దేశీదారు తరలించడానికి ఉపయోగించిన బైకును కూడా సీజ్ చేసి వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది. మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలలో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టవద్దని , జిల్లాలో ఎక్కడ దేశీదారు ,పేకాట,మట్కా, గుట్కా, గంజాయి వంటి




అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అట్టి వారిపై ఉక్కుపాదం మోపాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచనల మేరకు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో నిఘా పటిష్టం చేసినట్లు డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామనట్లు జైనథ్ సిఐ డి.సాయినాథ్ తెలిపారు. దేశీదారు అమ్ముటకు తరలిస్తున్న ఇద్దరిని చాకచక్యంగా పట్టుకున్న జైనథ్ సి.ఐ డి.సాయి నాథ్, ఎస్ఐ వీర్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ గంగారెడ్డి, మధుకర్ లను డిఎస్పీ జీవన్ రెడ్డి అభినందించారు. మండలంలో ఎక్కడైనా దేశీదారు, పేకాట, మట్కా,గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్లయితే సమాచారం (జైనథ్ సి.ఐ 8712659916, భీంపూర్ ఎస్ఐ 8712659931లకు) ఇవ్వగలరని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సి.ఐ డి.సాయినాథ్ తెలిపారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## రాజ్ గోండ్ రాష్ట్ర సేవ సమితి అధ్యక్షులుగా నియామకమైన మాజీ ఎంపీ సోయం బాపూరావు ప్రమాణ స్వీకారానికి

■ తరలివెళ్లిన బోథ్ నియోజకవర్గం ఆదివాసీ నాయకులు



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 27 :- ఇటీవలే తెలంగాణ రాష్ట్ర రాజగోండ్ రాష్ట్ర సేవ సమితి అధ్యక్షుడిగా మాజీ ఎంపీ సోయం బాపూరావు గారు నియమితులైన సందర్భంగా ఆదివారం రోజు నా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడిగా పంద్రం శంకర్ కూడా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు బోథ్ మండలానికి చెందిన వారు కావున ఈ ప్రమాణ స్వీకారానికి 25 వాహనాలలో భారీ ఎత్తున బోథ్ నియోజకవర్గ ఆదివాసీ నాయకులు పటేళ్లు, మేడీలు, ఆదివాసి నాయకులు భారీగా తరలి వెళ్తున్నారు. కావున ఇట్టి కార్యక్రమాన్ని బోథ్ బ్లాక్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ వారికి పొచ్చేరా క్రాస్ రోడ్ వద్ద జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## కామారెడ్డి జిల్లా ఆటో జేఏసీ అధ్యక్షునిగా ఉమర్ ఖాన్

■ ఆటో జేఏసీ యూనియన్ బలోపేతం కోసమే నియామకం



కామారెడ్డి, జులై 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డిలో ఆటో జేఏసీ యూనియన్ బలోపేతం చేసేందుకు జిల్లా కమిటీని మార్చడం జరుగుతుందని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సాయిలు ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలానికి చెందిన ఉమర్ ఖాన్ ను తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ నుండి కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ ఆదేశాలు జారీ చేశారని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బుగుడాల సాయిలు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం నిర్వహించిన సమావేశంలో సమావేశంలో ఇట్టి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే కామారెడ్డి జిల్లాకు పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తాం అన్నారు. కామారెడ్డి జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా పూర్తి కమిటీల నిర్మాణాలు చేసి భవిష్యత్తు పోరాటాలకు ఆటో డ్రైవర్లను సిద్ధం చేయాలని, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కట్టుబడి ఉండాలని నియామక ఉత్తర్వులో నాయకులు ఉమర్ ఖాన్ ను ఆదేశించినట్లు సాయిలు తెలిపారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి గంభీరావుపేట ఎస్సై రమాకాంత్




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 27 :యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిలసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,పిల్లలు చెడు వ్యసనాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని గంభీరావుపేట మండల ఎస్సై రమాకాంత్ ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు.యువత సరైన దారిలో నడిచేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని, వారు ఏం పనులు చేస్తున్నారో ఓ కంట కనిపెడుతుండాలని సూచించారు. ఖాళీగా తిరగడం వలన వారి ఆలోచనలు చెడు వ్యసనాలపై పడే అవకాశాలు ఉంటాయని అటువంటి సమయంలో బాధ్యతను పెంచే ఆలోచనలపై దృష్టి మరల్చేలా చేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత చెడు మార్గాల వైపు వెళ్లకూడదని అన్నారు. ముఖ్యంగా గంజాయి, మత్తు పదార్థాలు, డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటుపడితే కుటుంబాలు వీధిన పడుతాయని తెలిపారు. పిల్లలను నిరంతరం గమనిస్తూ ఉండటమే కాకుండా.. వారికి సాధ్యమైనంత వరకు ఫోన్ ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు.

## దోమకొండలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం





కామారెడ్డి, జూలై 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం కామారెడ్డి జిల్లా దోమకొండలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు అసెంబ్లీకి రాకుండా స్పీకర్ చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు బహిరంగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పి ఎమ్మెల్యే పదవి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు

ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు సీతారామ మధు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు రామస్వామి గౌడ్ ఐరేని నరసయ్య నల్ల శ్రీనివాస్ శంకర్ రెడ్డి నర్సారెడ్డి గోపాల్ రెడ్డి ఆశ పోయిన శ్రీనివాస్ సిద్ధారెడ్డి కొండ అంజయ్య షమీ సిద్ధ రాములు రాజేందర్ రమేష్ నాగారపు రాములు రసూల్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన భిక్నూర్ విద్యార్థులు




భిక్నూర్ టౌన్, జూలై 27 ( తెలంగాణ పత్రిక ) :సిద్దిపేట లో జరిగినటువంటి రన్నింగ్ పోటీలో భిక్నూర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. పరుగు పందెం పోటీలలో విజేతలు గా నిలిచి 5000/- యం పి రఘునందన్ రావు చేతుల మీదిగా అందుకోవడం జరిగింది. క్రీడాకారుడు భరత్ మాట్లాడుతూ సిద్దిపేట రంగనాయక్ సాగర్ లో జరిగిన క్రీడ పోటీలలో 10 కిలోమీటర్లు 5 కిలోమీటర్లు పరుగు పందెల్లో భరత్, శ్రీనిధి, నందిని, అఖిల్, శేఖర్, ఠాగూర్ శ్రేయస్ పాల్గొని విజేత లుగా నిలిచారని తెలియజేశారు.

## కేశవపురం గ్రామ సమస్యలపై సీపీఎం పార్టీ బృందం పర్యటన

■ గ్రామాలలో డ్రైనేజీలు రోడ్ల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయి
■ అధికారులు స్పందించి గ్రామస్తుల సమస్యలు తీర్చాలి



చర్ల జులై 27(తెలంగాణ పత్రిక) :చర్ల మండల కేంద్రంలో చిన్నమిడిసి లేరు పంచాయతీ కేశవపురం గ్రామాలలో ఆదివారం సీపీఎం పార్టీ బృందం పర్యటించారు. ఈ గ్రామాలలో డ్రైనేజీలు, రోడ్లల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా ఉన్నాయని, చిన్నమిడిసిలేరు గ్రామంలో డ్రైనేజీ లేకపోవడం వలన రోడ్డు ప్రక్కన ఉన్న కాలువలో మిషన్ భగీరథ పైపులైను ఇళ్లల్లోకి ఇచ్చినటువంటి కనెక్షన్ పైపులైను వాటి మీద నుండే మురికి నీరు ప్రవహిస్తూందని, ఆ నల్లాల నుండి వచ్చే నీళ్లే అక్కడున్నటువంటి గ్రామ ప్రజలు మంచినీళ్లుగా ఉపయోగిస్తున్నారని, కావున అనుకోకుండా లీకు ఐతే గ్రామ ప్రజలందరూ ఆ నీరు త్రాగితే అవకాశం ఉందని, వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టి దాని అనుగుణంగా పైప్ లైన్ వేయాలని అధికారులను కోరారు. ఈ గ్రామంలో అంతర్గత రోడ్లు లేకపోవడం వల్ల వర్షం నీరు నిలువ ఉన్నదని, వెంటనే సిసి రోడ్లు నిర్మించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల నాయకులు పొడుపుకంటి సమ్మక్క, బందెల చంటి, బి నవీన్, పామరు బాలాజీ, వరదల వరలక్ష్మి, ఉడుగుల షారోను, గ్రామ ప్రజలు శ్యామల చంద్రం, ఇర్పా ముత్తయ్య, పరిషిక సూరిబాబు, కేశవపురం గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## బిబిపేటలో ఉచిత నేత్ర శకిత్స శిబిరం విజయవంతం




కామారెడ్డి ,జూలై 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా బీబీపేట వాసవి క్లబ్ ఆవరణలో ఆదివారం నేత్ర పరీక్ష శిబిరమునందు సిద్దిపేట చెందిన కృష్ణ సాయి ఐ హాస్పిటల్ సెంటర్ ఫర్ సైట్ ఆధ్వర్యంలో బిబిపేట గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీ బచ్చు కృష్ణమూర్తి డాక్టర్ పెద్ది శ్రీపతి ఆధ్వర్యంలో 162 మందికి కంటి పరీక్షలు జరిపి 35 మంది శస్త్ర చికిత్సకు అవసరమని తెలిపినారు శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఉచితముగా సిద్దిపేట లో గల కృష్ణ సాయి హాస్పిటల్ నందు చేయుదురు, ఇట్టి కార్యక్రమంలో సెంటర్ ఫర్ సైట్ నిర్వాహకులు హరీష్ మరియు వాసవి క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం, మాజీ డిప్యూటీ గవర్నర్ విశ్వ ప్రసాద్, అంతర్జాతీయ కోఆర్డినేటర్ భాశెట్టి నాగేశ్వర్, నిలబైరయ్య, గాంధారి సిద్ధరాములు, పెద్ది నాగేశ్వర్, హరి ప్రసాద్, శ్రీనివాస్డాక్టర్ శ్రీ బచ్చు కృష్ణమూర్తి గారికి మరియు డాక్టర్ శ్రీపతి గారికి శాలువాలతో సన్మానించడం నేటి ఉచిత కంటి చికిత్స శిబిరంలో పేషెంట్లు ఎక్కువ వచ్చినందున 185 మందికి పరీక్షలు జరిపి 54 మంది శస్త్ర చికిత్సలకు అర్హులుగా తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో నేత్ర వైద్య నిపుణుడు గడిల విజయకుమార్ కిరణ్ కుమార్ మురికి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్నేహితుని కుటుంబానికి 35 వేల ఆర్థిక సహాయం

■ మరో ఇద్దరు మిత్రుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం అందజేత
■ 1997-98 ఎస్ఎస్సి బ్యాచ్ చల్లూరు హైస్కూల్ పూర్వ విద్యార్థులు





వీణవంక ప్రతినిధి,జులై 26( తెలంగాణ పత్రిక) :మిత్ర ఫౌండేషన్ చల్లూరు హైస్కూల్ 1997- 98 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తోటి మిత్రుల కుటుంబానికి ఆర్థిక సహాయం, బియ్యం బస్తాలు అందజేశారు. మండలం లోనిగంగారం,చల్లూరు,ఇప్పలపల్లి, గ్రామాలకీ చెందిన మడికొండ సంపత్ భార్య రెండు నెలల క్రితం క్యాన్సర్ అనే మహమ్మారి వ్యాధితో మృతి చెందగా, ఇద్దరు కుమార్తెలు కాగా, మానవత దృక్పథంతో ఆదివారం పదవ తరగతి 1997- 98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మిత్ర ఫౌండేషన్ తరుపున సహాయంగా 35 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే దూడం సదానందం తండ్రి ఇటీవల మరణించడం జరిగింది. గత నెల రోజుల క్రితం గొడుగు శంకర్ తండ్రి మరణించడం జరిగింది. వారం రోజుల క్రితం చుక్క సదయ్య కుమారుడు కూడా మరణించడం జరిగింది. ఈ బాధిత కుటుంబాలకు మన మిత్ర ఫౌండేషన్ తరపు నుండి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని మన మిత్ర ఫౌండేషన్ నుంచి సహాయం చేయడం జరిగింది.

ఈ సందర్భ ంగా మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ఎస్డి ఉమర్, జాయింట్ సెక్రెటరీ నేరెళ్ల సతీష్, కే శెట్టి జగన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పెద్ది విశ్వ నాథరెడ్డి, నేదురు సమ్మయ్య,దూ డంస దానం దం,వెల్పుల రమేష్ మిత్ర బృందం పాల్గొన్నారు.

## ఆత్మకూర్ లో కొలువు దీరిన శ్రీ విశ్వ గంగాధర మహాస్వామి



■ నూతన దేవాలయంలో వైభవంగా ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమలు
■ పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు

సదాశివపేట, జూలై 27, (తెలంగాణ పత్రిక): మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన చిరంజి శ్రీ లాజ్వంతీ దేవి(శామమ్మ) కీ.శే.చిరంజి సంఘంనాథ్ లు భక్తి భావంతో తాము ఇష్టానుసారం వారు మండల పరిధిలోని తంగేడుపల్లి గ్రామంలోని శ్రీ గురు గంగాధర ఆశ్రమానికి సొంత గ్రామంలో స్థలం కేటాయించారు. ఈ స్థలంలో నూతనంగా నిర్మించిన శ్రీ విశ్వ గంగాధర మహాస్వామి దేవాలయంలో ఆశ్రమం తరపున రెండు రోజులు పాటు ప్రతిష్టాపన కార్యక్రమలు వైభవంగా నిర్వహించారు.శ్రీమద్ కాశీ జ్ఞాన సింహాసనాధీశ్వర శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వాముల వారి దివ్యసాన్నిధ్యమున ,షరస్థల బ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ 108 శివయోగి శివాచార్య మహాస్వామి ఆత్మకూర్ శాఖ వారి ఆధ్వర్యంలో , శ్రీశ్రీశ్రీ 108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి ధనసిరి గారి నేతృత్వమున ,శ్రీశ్రీశ్రీ దత్తగిరి అవధూత మహారాజ్ బర్దీపూర్ సమ్ముఖమున స్థానిక గ్రామ ప్రజల సమక్షంతో పాటు,పరిసర గ్రామాల భక్తులు పాల్గొని ప్రతిష్టాపన మహోత్సవం ప్రత్యేక ఆధ్యాత్మిక ధోరణిలో నిర్వహించారు. ఆదివారం ఆవాహిత మంట పదేవత ఆరాధన ,కలశ గణపతి గౌరీ పూజ, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, శ్రీ విశాలాక్షి సమేత విశ్వనాథ స్వామి , విఘ్నేశ్వరుడు ,నంది, శ్రీ గురు గంగాధర మహా స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ మహాత్కార్యంలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

## దుంపల వెంకయ్యకు నివాళులర్పించిన కరాటే వేణు



(తెలంగాణ పత్రిక జులై 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :ఇటీవల మృతి చెందిన ప్రముఖ వ్యక్తి దుంపల వెంకయ్యగారికి పెద్దకర్మ కార్యక్రమం స్వగ్రామం లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సమాజ ప్రముఖులు పెద్దఎత్తున హాజరై, ఆయన సేవలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కరాటే వేణు చిత్రపటానికి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు.ఆయన జీవితంలో ఎన్నో రంగాల్లో విశేషంగా సేవలందించారని పలువురు గుర్తు చేశారు. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆయన్నివ్వబడిన కృషిని గుర్తుచేసుకుంటూ పలువురు కన్నీటి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పలువురు ప్రముఖులు పాల్గొని కుటుంబ సభ్యులకు పరామర్శ తెలిపారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ “అతని జ్ఞాపకం ప్రజల మనసుల్లో చిరకాలం నిలిచిపోతుంది” అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామా ప్రజలు రాజకీయ నాయకులు మరికొందరు ప్రముఖులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ నాన్ టీచింగ్ స్టాఫ్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక





భద్రాచలం జులై 27 (తెలంగాణ పత్రిక) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ నాన్ టీచింగ్ స్టాఫ్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ప్రచార కార్యదర్శి వెంకటరమణ తెలిపారు.ఐటిడిఏ ప్రాంగణంలోని ఆదివారం పీఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్, ఏవో కృష్ణార్జునరావ్ , హెచ్ డబ్ల్యు ఓ రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షులుగా రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శిగా రమణమూర్తి, గౌరవ అధ్యక్షులుగా నారాయణ, ఉపాధ్యక్షులుగా ఉదయ్ కుమార్, సహాయ కార్యదర్శిగా ప్రసాద్, కోశాధికారిగా రంగయ్య, ప్రచార కార్యదర్శిగా బివి రమణ, మహిళా విభాగము నుండి మహిళా కార్యదర్శిగా రమణలను ఎన్నుకున్నారు.

## మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా రంగు శ్రీనివాస్ నియామకం



మందమర్రి టౌన్ జులై 27 (తెలంగాణ పత్రిక) :మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా రంగు శ్రీనివాస్ నియమించటం జరిగింది. నిన్న హైద్రాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించినటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో తైక్వాండో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాజిద్ అలీఖాన్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా రంగు శ్రీనివాస్ కి నియామక పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ తైక్వాండో క్రీడకి మంచి భవిష్యత్తు ఉందని పిల్లలకు తైక్వాండో నేర్పించటం వలన వారు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. నాపై నమ్మకంతో ఈ యొక్క అవకాశం కల్పించిన రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వజిద్ అలీఖాన్,కి వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ గ,కి కోశాధికారి మారుతి,కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

## జక్కంపూడి కృష్ణమూర్తి వర్ధంతిలో మంత్రి తుమ్మల



తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై27 :జక్కంపూడి కృష్ణమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా బిల్లుపాడు లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వం రావు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ తో ఘనం నివాళులు .ఈ సందర్భంగా మంత్రి తుమ్మల,జక్కంపూడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కృష్ణమూర్తి కి నాకు ఉన్న అభినవ సంబంధం అంత ఇంత కాదు అని తుమ్మల అన్నారు జక్కంపూడి లేని లోటు ఆయనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని . వారి రాజకీయ చరిత్ర లో జక్కంపూడి తనకు ఎంతో సహకరించారు అని మంత్రి తుమ్మల తెలిపారు. అలాగేగోదావరి జలాలు మన ప్రాంతంలో నీ గ్రామాలలో ప్రవేశించి రైతుల బాధలు తీర్చడం తనకు సంతోషం కలిగించిందని తుమ్మల అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి, గోవింద శ్రీను, దిరిశాల నరసింహారావు, అన్నెం కోటారెడ్డి, పోతురాజు కోటయ్య , గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు ప్రజలకోసం పనిచేయాలి

■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్-3 సోషల్ అండ్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రధాన రహదారికీ ఇరువైపులా ఫుట్ పాత్ నిర్మాణం చేపట్టాలని కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. కాలనీ అభివృద్ధిలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు రవికాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ లోవ కుమార్, ఉపాధ్యక్షులు వెంకన్న, ఎండీ. జమీల్, రఘుపతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఎండి. సొమియుద్దీన్, సూర్య మౌళి రెడ్డి, వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీంద్రా రెడ్డి, మణికంఠ, గణేష్ గౌడ్, మహిళా కార్యదర్శి దివ్యా రెడ్డి, అనిత, కోశాధికారి నరసింహ చారి, సంయుక్త కోశాధికారి ఆర్.సతీష్, ధర్మ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మారుతి నాయుడు, నాగేశ్వర రావు, ఆంజనేయులు, సత్యనారాయణ, ప్రవీణ్, తులసి రామ్, వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ కార్యకర్త కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



కోదాడ : జూలై 27 :కోదాడ మండలం రామలక్ష్మి పురం గ్రామానికి బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు సురేంద్ర బాబు అమ్మ చనిపోవడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కేజీ ల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరగాని రాధాకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గాదరి పుల్లారావు, మల్లెబోయిన వెంకటేష్ బాబు, స్థానిక బిజెపి నాయకులు ఏసుబాబు, పున్నారావు, శివ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నయనగర్ వీధిలో వరుసగా మూడు ఇళ్ల లో చోరీ



**కోదాడ: జూలై 26 :**కోదాడ పట్టణ పరిధిలోని నయ నగర్ కృష్ణ ప్రియ థియేటర్ స్టేట్ వీధి నందు శుక్రవారం రాత్రి సుమారు 2, గంటల 20 నిమిషాలకు తాళాలు వేసిన ఇళ్ల ను టార్గెట్ చేసుకుని పక్కవారి కూడా సౌండ్ రాకుండా పక్కింటి ఇంటి గొల్లెంను బయట నుంచి వేసి దొంగతనం చేశాడు. పక్కింటి వారు లేచి రాత్రి బయటికి వచ్చే క్రమంలో తలుపు లాగాగా రాకపోవడంతో భయంతో పై అదే ఇంటి పై ఉన్న ఫోన్ చేయగా వారు వచ్చి చూడగా బయట గోల్లం వేసి ఉండటంతో తీయగా ఊపిరి పిలుచుకున్నారు. ఏంటి ఎవరేశారని బయటికి వచ్చి చూడగా పక్కింటి వారి తలుపులు కుల్లగా తెరిచి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా అంతా చెల్లాచెదురుగా బట్టలు పడి ఉండడం బీరువా తాళాలు తీసి ఉండటంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా పట్టణ ఎస్సై హనుమాన్ సిబ్బందితో అక్కడికి చేరుకొని వివరాలను అడగగా ఒకరి ఇంట్లో 2000 రూపాయల నగదు, మరొకరి ఇంట్లో 1, బంగారపు ఉంగరం, 5000 రూపాయల నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై హనుమాన్ నాయక్ స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దర్యాప్తు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా కోదాడ పట్టణ ఎస్సై హనుమాన్ నాయక్ కోదాడ పట్టణ ప్రజలలు ఇళ్లకు తాళం వేసి ఊర్ల ప్రయాణం చేసే ముందు పట్టణ పోలీస్ స్టేషన్ నందు మీ పేరు ఏరియా చిరునామా వివరాలను ఇచ్చి వెళ్లినట్లయితే మీ ఇంటికి రాత్రి సమయంలో పోలీస్ వారు పెట్రోలింగ్ నిర్వహిస్తారని దొంగల బారిన పడకుండా చూసుకుంటారని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజెపి జెండా ఎగర వేయాలి



**తుర్కపల్లి, జూలై 27 (తెలంగాణ పత్రిక) :**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగర వెయ్యాలని బీజెపి రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ మండలంలో 10 ఎంపీటీసీ స్థానాల్లో ఎనిమిది, ఒక జడ్పిటిసి బిజెపి పార్టీ కైవసం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యాట పెంటయ్య, జెడ్పిటిసి మండల కన్వీనర్ కొక్కొండ లక్ష్మీనారాయణ ,రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేంద్రనాయక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, జిల్లా కౌన్సిల్ నెంబర్ చాంద్ పాషా, నాయకులు జక్కుల వెంకటేశం ,శంకర్ నాయక్, భీమరి కుమార్, ఏడుముల ఆంజనేయులు, కందుకూరి చల్మయ్య, చిలుకూరి రమేష్, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, బోరెడ్డి పురుషోత్తంరెడ్డి, దొంకేన రాజు గౌడ్, గోనే కృష్ణ, మోత్కుపల్లి భిక్షపతి , చిలుకూరి రమేష్ , పెండెం నరసింహులు, ఆకుల భాస్కర్, మహేష్, గాదె కృష్ణ, బత్తుల అనిల్ కుమార్, లాలూ నాయక్, కందుకూరి వేణు, మలోత్ సురేష్ నాయక్, ఇస్లావత్ వెంకటేష్ పాల్గొన్నారు.

## సూపర్ నోవా ప్రొడక్షన్స్, సినిమాటిక్ ల్యాబ్ దినదినాభివృద్ధి చెందాలి




**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సూపర్ నోవా ప్రొడక్షన్స్, సినిమాటిక్ ల్యాబ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రొడక్షన్ స్టూడియో వేగంగా అభివృద్ధి చెంది ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మున్సి పాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్, పీ ఏ సి ఏ డైరెక్టర్ శ్రీని వాస్,సీనియర్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్,ఇబ్రహీం,చెవిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలో చేరిన మాజీ ఉప సర్పంచ్



**నర్సంపేట జులై 27 తెలంగాణ పత్రిక :**దుగ్గొండి మండలం రాజ్యా తండా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ బానోత్ వీర బద్రు జిల్లా ఎస్టీ మోర్చా నాయకులు బానోత్ రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేత



**కామారెడ్డి, జూలై 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అన్నారం గ్రామంలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన పారిశుధ్య కార్మికురాలు బాలరాజవ్వ భర్త రాయనర్సు చనిపోయిన విషయం తెలుసుకొని నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మాజీ మండల జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి కుటుంబనికి 2000వేల ఆర్థిక సహాయం 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. అందుబాటులో లేకపోయిన మంచి మనుసుతో స్పందించి అన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా సహాయం అధించడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు. రగోతం రెడ్డి. సల్మాన్. దయానంద్ లు పాల్గొన్నారు

## మద్దిశెట్టి సామెలు ని కలిసిన శౌంరి నాగరాజు



**సత్తుపల్లి, జులై 27 (తెలంగాణ పత్రిక) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ శౌంరి నాగరాజు దమ్మపేట మండలం సరోజనపురం గ్రామంలో ఎన్సీపీ పార్టీ ఎన్డీయే కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి మద్దిశెట్టి సామెలు ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని సామెలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

- గిరిజన భూముల జోలికొస్తే సహించేది లేదు
- డాక్టర్ బెల్లయ్య నాయక్ ట్రైకార్ చైర్మన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి



**కామారెడ్డి , జులై 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో మారుతి ఫంకన్ హాల్ లో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన సభలో డా,, తేజావత్ బెల్లయ్య నాయక్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ట్రైకార్ చైర్మెన్, మూడవత్ రాంబల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు మాట్లాడుతూ లంబాడి హక్కుల పోరాట సమితి 1997 జూలై 1న ఆవిర్భవించింది. ఒక లక్ష్యం సిద్ధాంతం కోసం మా తండాలో మా రాజ్యం గ్రామాలకు దూరంగా ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని లక్ష్యంతో మేమెంత మందిమో మాకంతా వాటా కావాలనే నినాదంతో డా , తేజావత్ బెల్లయ్య నాయక్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గారి నాయకత్వంలో ఆవిర్భవించిన లంబాడి (నంగారా భేరి) లంబాడి హక్కుల పోరాట సమితి సంఘం తమ పోరాట ఫలితంగా గత కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 3000 వేలకు పైగా నూతన గిరిజన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసుకొని మా తండాలో మా రాజ్యం లక్ష్యాన్ని సాధించింది.

మేమెత మందిమో మాకంత వాటాకావాలని, జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లను పెంచాలనిఆరు శాతంగా ఉన్న గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి గత ప్రభుత్వంలో పెంచేల చేసుకున్నాంఇది లంబాడి హక్కుల పోరాట సమితి విజయం! అదేవిధంగా లంబాడీల భాష గోర్ బోలి ని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చడం కోసం లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటంతో ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపే విధంగా చేసుకున్నాం, లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటం చేసి ఎన్నో సమస్యలను సాధించుకునం కామారెడ్డి జిల్లాలో ఫారెస్ట్ భూములకు పట్టాలి ఇవ్వాలని చాలా భూములకు రైతులు సాగు చేస్తున్న రైతుల భూములనుపట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిలో ఎడల పోరాటానికి సిద్ధం కావాలని లంబాడీలకు పని ఇచ్చారు, నిరంతరంగా లంబాడి జాతి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడంలో ముందు వరుసలో ఉంటదని విద్యార్థుల, ఉద్యోగుల, రైతుల , మహిళల పక్షాన లంబాడి జాతికి ఏ అన్యాయం జరిగినా లంబాడి హక్కుల పోరాట సమితి చూస్తూ ఊరుకోదని అందుకోసమే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లంబాడీలను ఐక్యం చేస్తూ భవిష్యత్తులో లంబాడీల హక్కుల సాధన కోసం పోరాటంలో లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు ముందుండాలని, లంబాడీల పై జరుగుతున్న దాడులను, కుట్రలను ఛేదించడం కోసం తండాల అభివృద్ధి లక్ష్యంగా రాబోయే రోజుల్లో మన తండాలను అభివృద్ధి పథంలో నడిపించాలి, మన భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వంపై జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నాం మన తండాలలో లంబాడీల తీజ్ పండుగ, సీట్ల పండుగ, సేవాలాల్ మహారాజ్ జయంతి లాంటి బంజారా సంస్కృతి, సాంప్రదాయాలు రక్షించుకోవాలనికోరారు లంబాడి భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాంతండాలను రెవిన్యూ గ్రామపం చాయ తీలుగా ఏర్పాటు చేయాలిరాష్ట్ర బడ్జెట్లో బంజారాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలిలంబాడి జాతి అభివృద్ధికి తండా డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలికాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలిగిరిజన నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి నిమిత్తం గత ప్రభుత్వం మంజూరు చేసి సబ్సిడీ రుణాలను విడుదల చేయాలి రాజీవ్ యువ వికాసం పేరుతో గిరిజన కార్పొరేషన్లను నిర్వీర్యం చేసే కుట్రను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, గిరిజన కార్పొరేషన్ల ద్వారానే గిరిజన నిరుద్యోగయువతి,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం

రాష్ట్రంలో ప్రత్యేక గిరిజన కమిషన్ ఏర్పాటు చేయాలిరాష్ట్ర లో అత్యంత జనాభా కలిగిన లంబాడి సామాజిక వర్గానికి రాష్ట్ర క్యాబినెట్లో స్థానం కల్పించాలిగిరిజనులకు జిల్లాను యూనిట్గాగా తీసుకొని అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలి.తిజ్ పండుగను జాతీయ పండుగలు గుర్తించాలితెలంగాణ రాష్ట్రంలో చదువుతున్నది గిరిజన విద్యార్థిని విద్యార్థులకు పెండింగ్లో ఉన్న పిజ్ రియంబర్స్ వెంటనే విడుదల చేయాలి.మైదాన ప్రాంతంలో ఐదు ఐటిడీలను ఏర్పాటు చేయాలిమూడు కార్పొరేషన్లను బంజారా సేవాలాల్ మహారాజ్, ఆదివాసి కొమరం భీం కార్పొరేషన్, ఎరుకల నాంచారమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.రాష్ట్రంలో ప్రభుత్వానికి ఏ అవసరం వచ్చినా ముందుగా లంబాడీల భూములుగుర్తుకొస్తున్నాయి పరిశ్రమ, ఫార్మ పరిశ్రమలు, ప్రాజెక్టు, రోడ్లు ఏ పని అయినా హైదరాబాద్ చుట్టు పక్కలు ఉన్న లంబాడి భూములను గుంజుకుంటున్నారూ తక్షణమే లంబాడీల భూములు జోలికి రావద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారులంబాడీల పై లంబాడి మహిళల పై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలుచేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలీ. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కోటి అన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్,రాణా ప్రతాప్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,వినోద్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి,
నునావత్ గణేష్ నాయక్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు
కాత్రావత్ బద్రు నాయక్

## ప్రజావాణికి రాలేని వృద్ధులు,దివ్యాంగులు నుండి వాట్సాప్ ద్వారా అర్జీలు స్వీకరణ

- జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి
- అర్హులు తప్పక సద్వినియోగం చేసుకోవాలి..



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 27తెలంగాణ పత్రిక :**హైదరాబాద్ జిల్లాకు సంబంధించి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం పేరిట కలెక్టర్ కార్యాలయం హైదరాబాద్ నందు జిల్లా ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుంది అన్న విషయం జిల్లా ప్రజలందరికీ తెలుసినదే.అదేవిధంగా ప్రతి సోమవారము వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై వచ్చే అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులకు పంపించి సమస్యల పరిష్కార దిశగా జిల్లా కలెక్టర్ కార్యాలయము ఇప్పటివరకు ఎన్నో సమస్యలను పరిష్కారం చేయడమైనది.అదే ఆలోచనతో ఈ ప్రజావాణి కార్యక్రమమును సి.ఎం సూచనల మేరకు ప్రజలకు మరింత చేరువగా చేసే దిశలో భాగంగాఇందుకు ప్రత్యేకంగా ఒక వాట్సాప్ నంబర్ 7416687878 కేటాయించడం జరిగింది. ఈ వాట్సఅప్ నంబరు ఉపయోగించటం వల్ల సీనియర్ సిటిజెన్లు, దివ్యాంగులు అలాగే ఉద్యోగస్థులు తమ విధులకు ఆటంకం కలగకుండా తమ సమస్యలను పరిష్కారం చేసుకొనుటకు అవకాశము కలుగుతుంది.కావున ఉపయోగించుకోవాల్సిందిగా కోరనైనది.దీని వల్ల అర్జిదారులు వ్యయ ప్రయాసలకు ఓర్చి జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు రాకుండా ఈ వాట్సాప్ నెంబర్ కు పంపించి నట్లయితే వాటిని మా సిబ్బంది డౌన్లోడ్ చేసుకుని అందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పోర్టల్ లో నమోదు చేసి ఒక ఐడి నో కేటాయించి మీ అర్జీ ముట్టినట్లుగా మీకు సమాచారం చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాము.ఆయా శాఖాధికారుల నుండి చర్య నివేదిక (ఏటీఆర్) వచ్చిన తర్వాత అట్టి సమాచారాన్ని మీ వ్యక్తిగత మొబైల్ నెంబర్ కు పంపించడం జరుగుతుంది. అలాగే పూర్తి చర్యా నివేదిక మీకు పంపించడం జరుగుతుంది.కావునజిల్లా ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకుని మీ సమయాన్ని ,ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకోవచ్చును.మీకు ఖచ్చితమైన సమాచారంను ఇవ్వటంలో మేము జిల్లా యంత్రాంగము తరఫున కృషి చేస్తామని హరి చందన దాసరి ప్రకటనలో తెలిపారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధమైన సిహెచ్సి హాస్పిటల్

- ఎమ్మెల్యే మట్టా దంపతులు కృషితోనే ఆరు దశాబ్దాల కల్లూరు ప్రజల చిరకాల కోరిక సాధ్యం
- ఎమ్మెల్యే దంపతులకు కల్లూరు మున్సిపాలిటీ ప్రజలు ప్రశంసల వర్షం




**కల్లూరు, జులై 27 (తెలంగాణ పత్రిక) :**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక చొరవ తో కల్లూరు లో జాతీయ రహదారి పక్కన వున్నసిహెచ్సి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. అభివృద్ధి లేకుండా కుంటు పడిపోయే పరిస్థితి లో వున్నప్పుడు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రత్యకమైన చొరవ తో మంత్రులు బట్టి, పొంగులేటి, తుమ్మల సహకారంతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ తోడ్పాటుతో 10. 5 కోట్లతో నిధులు తీసుకొచ్చి 15 నెలలలోనే పని మొత్తం చేపించి ప్రజలకు అంకితం చేయడానికి సిద్ధంగా ఉంది. కల్లూరు మున్సిపాలిటీ ప్రజల ఆరు దశాబ్దాల చిరకాల కోరిక నీరవేర్చిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కు స్థానిక ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. విద్య, వైద్యం, వ్యవసాయంపై అనునిత్యం అధికారులతో చర్చించి రివ్యూ మీటింగ్ లు పెట్టి ప్రజల అవసరాలకు తగినట్టుగా అధికారులు పనిచేయాలని సూచించారు. అన్ని మౌలిక వసతులకు ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆర్థిక శాఖ నుంచి నిధులు తీసుకొచ్చి హాస్పిటల్ పూర్తి చేయటంపట్ల కల్లూరు మండల ప్రజలు ఎమ్మెల్యే రాగమయికి, రాష్ట్ర నాయకులు దయానంద్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# గీతాంజలి డి.జి స్కూల్ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ "ఒకరోజు శాస్త్రవేత్త" కార్యక్రమంలో అరుదైన అవకాశం

**నర్సంపేట జులై 27 తెలంగాణ పత్రిక :**విద్యార్థులలో శాస్త్ర సంబంధిత అవగాహన పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక "ఒకరోజు శాస్త్రవేత్త కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ ప్రతిభావంతులైన విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా
ఎంపికైన విద్యార్థులు: 1. జి. కోమల్ సాయి 2. బి. ఆలోక్ చంద్ర 3. వి. విహార్ 4. ఎం. శ్రీరామ్ 5. ఎం. అజితేష్ 6. ఎం. వీక్షిత్ 7. ఎస్. వర్షన్ ఈ విద్యార్థులతోపాటు జి.డి.ఎస్. ప్రిన్సిపల్: కె. ప్రవీణ్ లక్నోలోని ప్రముఖ శాస్త్రసంస్థను సందర్శించారు. అక్కడ వారిని శాస్త్రవేత్తలుగా (ఒకరోజు) ప్రవర్తించేలా ప్రోత్సహించారు. వారు పరిశోధనా ల్యాబ్లను, శాస్త్రీయ పరికరాలను స్వయంగా ఉపయోగించే అవకాశం పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు జ్ఞానవంతులైన శాస్త్రవేత్తలతో ముచ్చటించి, ప్రాక్టికల్గా శాస్త్రాన్ని అనుభవించారు. ఈ సందర్భంగా గీతాంజలి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశకంగా నిలుస్తాయి. వారు శాస్త్రాత్మకంగా ఆలోచనలను పెంపొందించుకుంటారు. ఇది వారికి విజ్ఞానపరమైన ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది" అని పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపికపై పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ సంస్థల అనుసంధానంతో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులలో విజ్ఞానపిపాసను రేకెత్తించడమే కాక, భవిష్యత్తులో వారు శాస్త్రవేత్తలుగా ఎదగాలన్న ఆశయానికి మార్గం చూపించింది.






తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## ఘన నివాళ్ళు రాఘవులుకు నివాళులర్పించిన మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి పైల్ల ఆశయ్య, తెలంగాణ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ ఈలప్రోలు వీర రాఘవులు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 27 (తెలంగాణ పత్రిక):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాంబాబు తండ్రి దశదినకర్మకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హాజరు అయి ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. టి ఆర్ వి ఎస్ రజక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి పైల ఆశయ, కమలాపురం గ్రామంలోని రజక వృత్తిదాల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు తండ్రి ముదిగొండ రాఘవులు దశదినకర్మలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షులు ఎదునూరు మదర్, తెలంగాణ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ ఈలప్రోలు వీర రాఘవులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాంబాబు తండ్రి రాఘవులు మరణించడం అనేది చాలా బాధాకరమని వారికి వారి కుటుంబానికి ప్రగాఢ



సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి అన్నివేళలా మేము తోడుంటామని భరోసా ఇస్తూ వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ దొడ్డ రవి
రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మిర్యాల గోపాల్,భాస్కర్,రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నారం వెంకటేశ్వర్లు, పంతంగి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ నాగేశ్వరరావు, నంద్యాల, వెంకటేశ్వర్లు, యాదగిరి కంచర్ల శ్రీను శివకుమారి ,బిక్షం,రామ, తులసి, హుస్సేన్, రాజు నరేష్,సతీష్, మంగ,సైదులు కుమారి, భద్రాచలం రామకృష్ణ,,వెంకన్న రాంబాబు, శ్రీను,జూలూరుపాడు రమేష్,నరసింహారావు, శ్రావణి విజయ, ఏకయ్య, కుమారి జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**మందమర్రి టౌన్ జులై 27 (తెలంగాణ పత్రిక) :**మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నామని మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, అందిన పక్కా సమాచారంతో ఈ రోజు మందమర్రి పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల శివ అనే వ్యక్తి ఇంట్లో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి వద్ద నుండి రూ. 38,150/- నగదు, 06 సెల్ ఫోన్లు మరియు 02 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అంతేకాకుండా, తన నివాసంలో పేకాట ఆడేందుకు అనుమతినిచ్చి, వారి నుండి కమీషన్ వసూలు చేస్తున్న ఇంటి యజమాని శివపై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

పట్టుబడిన వారి,వివరాలు:కట్టా దుర్గారావు, తండ్రి: దారంజి,



40 సం., ఎరుకల, పాలచెట్టు ఏరియా, మందమర్రి. దాసరి నర్సయ్య, తండ్రి: బాలయ్య, 45 సం., కులం: మన్నెపు, సెంట్రింగ్ వర్క్, బూడిదగడ్డ బస్తీ, బెల్లంపల్లి. పుడమ శివ , తండ్రి: రాములు, 28 సం., కులం: ఎరుకల, విద్యానగర్, మందమర్రి. గరిక కుమార్, తండ్రి: రాంబాబు, 30 సం., కులం: ఎరుకల, వృత్తి: పూల వ్యాపారం, విద్యానగర్, మందమర్రి. మేకల రాజశేఖర్, తండ్రి: రవి, 25 సం., కులం: ఎరుకల, వృత్తి: కూలి, రామన్ కాలనీ, మందమర్రి.

కట్టా రమణ, తండ్రి: సాంబయ్య, 45 సం., కులం: ఎరుకల, వృత్తి: పూల వ్యాపారం, మారుతి నగర్, మందమర్రి.

తన్నీరు రవి, తండ్రి: వీరరాఘవ, 30 సం., కులం: ఒడ్డెర, వృత్తి: కూలి, విద్యానగర్, మందమర్రి.స్వాధీనం చేసుకున్న వస్తువులు: నగదు: ? 38,150/- సెల్ ఫోన్లు: 06

ద్విచక్ర వాహనాలు: 02ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న మందమర్రి ఎస్సై రాజశేఖర్‌ను మరియు సిబ్బంది ఏఎస్ఐ మిలింద్ కుమార్, కానిస్టేబుళ్ళు శ్రీనివాస్, రాకేష్, విశ్వనాథ్, కృష్ణ, చైతన్యలను మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శశిధర్ రెడ్డి అభినందించారు.

# సంగారెడ్డి జిల్లాకు 58 ఫ్రీ ప్రైమరీ పాఠశాలలు డీఈవోవెంకటేశ్వర్లు

**సంగారెడ్డి జూలై 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**సంగారెడ్డి జిల్లాకు 58 ఫ్రీ ప్రైమరీ పాఠశాలలను మంజూరు చేసినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎంపిక చేసిన మండలాల్లో తరగతులు ప్రారంభించేలా చూడాలని ఎంఈఓ లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రియమైన ప్రైమరీ స్కూల్స్ అంటే మూడు నుంచి ఐదు సంవత్సరాల లోపు వయసు పిల్లలకు ప్రీ ప్రైమరీ స్కూల్లో చేర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని



ఈ విద్యా సంవత్సరం ఉంచే తరగతులు ప్రారంభించాలని తెలిపారు. ఈ యొక్క స్కూల్లో విద్యా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నడిపించడం జరుగుతుందని ఇలాంటి అప్పుడు ఫ్రీపై మరి పాఠశాలలకు కూడా ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నిర్ణయిస్తామని ఆ స్కూల్స్ ను ఎక్కడ నిర్వహించాలని సర్వే చేసి తొందరగా ప్రారంభించేలా చూడాలని ఎంఈఓ లకు జారీ చేసిన ఉత్తర్వుల్లో అందరు కలిసికట్టుగా ఉండి ప్రిపరమైన స్కూల్స్ ను మధ్య తరగతి కుటుంబాలకు ఉపయోగపడే విధంగా ఫ్రీ ప్రైమరీ స్కూల్స్ అనేవి ఉంటాయని ఆయన తెలిపారు. మొదటిసారి కొన్ని మండలాల్లో చేసి చూస్తే తర్వాత అన్ని మండలాలకు పాఠశాలలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

## చింటల్ ఠాణ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**వేములవాడ, జూలై,27, తెలంగాణ పత్రిక :**వేములవాడ మండలంలోని చింటల్ ఠాణ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ శాఖ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య పాల్గొన్నారు. సమావేశంలో నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకు వస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ముప్పు గ్రామాల అభివృద్ధికి త్వరలో పరమయ్యే పనుల గురించి ప్రజలకు



వివరించే బాధ్యత సర్పంచులు వార్డు మెంబర్లు జడ్పిటిసిలు ఎంపీపీలుగా పోటీ చేసే అభ్యర్థులను గెలిపించేందుకు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల అవసరాల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదర్శంగా ఉండాలని వారిలాగే ప్రతి కార్యకర్త తన గ్రామంలో కృషిచేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించాలన్నారు. గ్రామాలలో మంజూరైన నిధులతో పనులు తక్షణమే ప్రారంభించి అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందించి ప్రజలకు భరోసాని ఇవ్వాల్సిన బాధ్యత నేతలపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గుర్రం విద్యాసాగర్, కత్తి కనకయ్య, వంగ పరశు రాములు, ఎర్రం దేవరాజు, రాయ మల్లయ్య, జిల్లా మండల స్థాయి నాయకులు, ఎర్రం ఆగయ్య, ప్రభాకర్ రెడ్డి, కదిరే రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి

## : తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

**వరంగల్ జిల్లా జులై 27 తెలంగాణ పత్రిక :**పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. వరంగల్ పట్టణంలోని ఉర్స్ కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.






- ఈ సందర్భంగా ప్రసాద్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

నైతిక నియమాలు – మీడియా చట్టాలు” అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు .

పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచురించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, వర్కింగ్ జర్నలిస్ట్.. నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు.

భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ, ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరఫున నిర్వహిస్తామని అన్నారు.

- ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ

తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు– మీడియా , ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు.

- సీనియర్ జర్నలిస్ట్, బ్యూరో ఆఫ్ నెట్వర్క్ వెలుగు ఇంచార్జ్ చిల్ల మల్లేశం

భాష, తప్పొప్పులు, దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు. ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పదజాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు.

- సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి

సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,మేనేజర్ శైలేష్ రెడ్డి,టియుడబ్ల్యూజే (ఐ జె యు) అధ్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్ ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్ తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్,డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి సిపిఎం చుక్కా రాములు



**సంగారెడ్డి జూలై 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి చుక్క రాములు డిమాండ్ చేశారు. ఆయన సంగారెడ్డి లోని కేవలం భవన్లో పార్టీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హామీలు అమలు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఈ కార్యక్రమాలు చేసేంతవరకు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజాస్వామిక విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు. ప్రభుత్వాలు పండించుకోకపోతే ఎవరూ పట్టించుకోవాలని అహమీలు ఇచ్చి గెలవడం కాదు హామీలను నెరవేర్చడం గొప్పతనం అని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అయితే అప్రాజస్వామిక విధానాలను అవలంబిస్తుంది ఇలాంటి ప్రభుత్వాలు ఎప్పటికీ ఉండవని ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి కానీ ప్రజలకు హాని చేసే ప్రభుత్వాలు ఎప్పుడో కూలిపోతాయని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జయరాజ్ నాయకుడు మల్లేశం కెవిపిఎస్ మాణిక్యం సిపిఎం సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుపైనే సంత ప్రయాణికులకు చింత

- రోడ్డుపైనే అమ్మకాలు నిర్వహిస్తున్న వ్యాపారులు
- రోడ్డుకు ఇరువైపులా ద్విచక్ర వాహనాలు నిలిపి ఉంచటంతో ట్రాఫిక్ కు అంతరాయం
- కరువైన పోలీసులు, అధికారుల పర్యవేక్షణ



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 27 (తెలంగాణ పత్రిక ):** మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రతి ఆదివారం నిర్వహించే వారపు సంత వాహనదారులకు చింతగా మారింది. ఈ సంతలో చుట్టుపక్కల గ్రామాల నుంచి రైతులు, వ్యాపారస్తులు కూరగాయలను విక్రయించేందుకు పెద్ద మొత్తంలో వస్తుంటారు. జనం దృష్టిలో పడాలనే ఉద్దేశంతో కొందరు కూరగాయలను రోడ్డుపైన విక్రయిస్తుండడంతో ఆ రోడ్డు గుండా వెళ్లే వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు సంతకు వచ్చేవారు కూడా రోడ్డుకు ఇరువైపులా ద్విచక్ర వాహనాలు, కార్లు నిలిపి ఉంచడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గతంలో ప్రతి ఆదివారం ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీసు సిబ్బంది అక్కడ విధులు నిర్వహించేవారు. భగత్ సింగ్ చౌక్ నుంచి సంత వైపు ద్విచక్ర వాహనాలను అనుమతించకుండా ట్రాఫిక్ ను నియంత్రించేవారు. కానీ ఇప్పుడు పోలీసుల పర్యవేక్షణ లోపించడంతో వాహనదారులు, వ్యాపారస్తులు ఇష్టారీతిన వ్యవహరిస్తుండడంతో ఆ మార్గంలో వెళ్లే ఆర్టీసీ బస్సులు గానీ, అత్యవసర వాహనాలు గానీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇకనైనా సంబంధిత అధికారులు,పోలీసులు స్పందించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కల్లూరు పట్టణంలోని ఆరోగ్య హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత



**కల్లూరు, జులై 27 (తెలంగాణ పత్రిక) :**కల్లూరు పట్టణంలోని ఆరోగ్య హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. వైద్యం వికటించి నాలుగేళ్ల బాలుడు యశ్వంత్ మృతి చెందటంతో ఆరోగ్య హాస్పిటల్ ముందు బాలుడి బంధువులు ఆందోళన చేపట్టారు. కల్లూరు పట్టణంలో ఏకలవ్య కాలనీకి చెందిన సాయి గంగా భవాని దంపతులకు యశ్వంత్, జశ్వంత్ అనే కవలు పిలల్లు ఉన్నారు. వీరిలో ఒకరు యశ్వంత్ కు అనారోగ్యంతో జలుబు చేసి శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది పడుతుండటంతో శుక్రవారం సాయంత్రం ఆరోగ్య హాస్పిటల్ లో కుటుంబ సభ్యులు జాయిన్ చేశారు. బాలుడు యశ్వంత్ కు నిమ్ము ఉందని వైద్యుడు ఇషాక్ అహ్మద్ నిర్లక్ష్యంగా సలైన్ ఎక్కించి, ఇంజక్షన్లు చేయ్యటంతో డోస్ ఎక్కువై వైద్యం వికటించి బాలుడు యశ్వంత్ మృతి చెందడని బాలుడి బంధువులు ఆరోపిస్తూ హాస్పిటల్ ముందు అర్ధరాత్రి ఆందోళనకు దిగారు. దీంతో వైద్యం చేసిన వైద్యుడు హాస్పిటల్ లోనికి వెళ్ళి తాళాలు వేసుకొని ఉండటంతో కోపాద్రిక్తులు అయిన బాలుడి బంధువులు తలుపులు పగలకొట్టి లోనికి వెళ్ళే ప్రయత్నం చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధిత బంధువులకు న్యాయం చేస్తాం అని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. అయితే బాలుడి మృతదేహం మీద పడి యశ్వంత్ లే చాక్లెట్ తీసుకోచ్చా అని తండ్రి రోదిస్తూంటే చూపరులు కన్నీరు మున్నీరు అయ్యారు..

## చల్లంగా చూడు పోచమ్మా ఘనంగా పోచమ్మ బోనాలు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి శ్రీ శ్రీ పోచమ్మ, శ్రీ శ్రీ రధమ్మా అమ్మవార్ల బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర చిప్ విప్ శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐటీయూసీ పోరాట ఫలితమే వేతనాలు విడుదల




**కల్లూరు జూలై 27 (తెలంగాణ పత్రిక) :**ఆసుపత్రి కార్మికులకు పెండింగ్ వేతనాలు ఏఐటీయూసీ పోరాట ఫలితమేనని విడుదల అయ్యాయని జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు అన్నారు. కల్లూరు లో ఆదివారం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులు క్రితం రోజువారి విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేయడంతో ప్రభుత్వం దృష్టికి తెచ్చిన ఏఐటియుసి పోరాట ఫలితంగా వేతనాలు విడుదల అయ్యాయని వేము రాంబాబు పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి, ఆసుపత్రిలలో పరిధిలో ఉన్న కార్మికులకు వేతనాలు విడుదలయ్యాయి దీనివలన కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకుంటూ ఏఐటియుసి నాయకులకు కార్మికులు ధన్యవాదములు తెలిపారు. రాబోయే రోజుల్లో కనీస వేతనం చట్టం అమలుకు ఉద్యమాలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తడికమళ్ళ యోబు, దామాల దయాకర్ రావులతోపాటు కార్మికులు ప్రమోదు, వంశీ ,సత్యవతి, నాగమణి, రమాదేవి, మేరీ సరోజిని, లక్ష్మీ ప్రసన్న, కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**(తెలంగాణ పత్రిక జులై 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**తిరుమలయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇటీవల పలు కారణాలతో మరణించిన తిరుమలయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి, పాపాయిగూడెం, పిండ్రిప్రోలు, కేశవాపురం, తెట్టెలపాడు, దమ్మాయిగూడెం, పాతర్లపాడు పడమటి తండా, చంద్రు తండా, మేడిదపల్లి, బచ్చోడు జూపెడ, కాకరవాయి గ్రామాలకు చెందిన ఒక్కో మృతుల కుటుంబాలకు రూ.10000 చొప్పున ఆదివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ , మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లం శీను, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ , నాయకులు ఉన్నం రాజశేఖర్, తాటికొండ కిరణ్, సిరిగద్దె ఉపేందర్ , మాజీ ఎంపీటీసీలు గోళ్ళ లింగయ్య, గుగ్గిళ్ళ అంబేద్కర్ , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ , రావూరి యాకుబ్రావ్ , దొడ్డ గురవయ్య, సోమనబోయిన మహేష్, బెజ్జనబోయిన నరేష్ , ఉపేందర్, షేక్ జానీ, రాయిండ్ల సుందరయ్య, పసులూరి సురేష్ , రాయిండ్ల వెంకన్న , కోటి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుక హాజరైన గన్నోజు గోవిందమ్మ



**(తెలంగాణ పత్రిక జులై 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**ఈరోజు కోరుకొండ చంద్రిక పుట్టినరోజు ఘనంగా జరిగాయి ఈ వేడుకలో గన్నోజు గోవిందమ్మ హాజరై కేక్ కట్ చేయించి బొకే ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కరాటే వేణు గొడుగు రమాదేవి భార్గవి రేఖ మరి కొంతమంది పాల్గొన్నారు.

## ఓణీల ఫంక్షన్ కి హాజరైన ఉమ్మినేని కృష్ణ టెలికాం డైరెక్టర్



**(తెలంగాణ పత్రిక జులై 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**ఖమ్మంలో ఒక ప్రముఖ ఫంక్షన్ హాల్ లో ఓణీల ఫంక్షన్ జరిగింది దీనికి ప్రముఖ టెలికాం రంగ ప్రముఖుడు మరియు ప్రస్తుత డైరెక్టర్ శ్రీ ఉమ్మినేని కృష్ణ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పిల్లలను దీవించారు ఈ కార్యక్రమంలో %జు%.నాగేశ్వరరావు ఎయిర్టెల్ నరసింహారావు మొగిలిచర్ల సైదులు సతీషు కరాటే వేణు తాలూరి రాము గానుకుల రాధాకృష్ణ కంపాటి రమేష్ బడిసా హరీష్ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ దళిత మోర్చా కోకిల శ్రీను కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి





**వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) జులై 27 :**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో దళిత మోర్చా మాజీ అధ్యక్షుడు కోగిల శ్రీనుఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల బూత్ కమిటీ బైటెక్ కార్యశాలనిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాపురం మండల అధ్యక్షుడు రా మెల్ల రాజశేఖర్ హాజరయ్యారు ఈ బైటెక్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షితులై వెంకటాపురం మండలంలో గల శాంతినగర్ కాలనీ యువకులు పార్టీలో చేరటం జరిగింది వారికి వెంకటాపురం మండల అధ్యక్షుడు రా మెల్ల రాజశేఖర్ సీనియర్ నాయకులు లక్ష్మీపతి ఉప్పల కృష్ణమూర్తి బొల్లె సునీల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. వెంకటాపురం మండలంలో ఉన్న బిజెపి కార్యకర్తలు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సిద్ధంగా ఉండి ప్రతి గ్రామంలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని బిజెపి పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశంఇచ్చారు బిజెపి పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రతి బూత్ లో గ్రామ ప్రజలకు వివరించాలని వారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నోముల శ్రీ కిషన్ కోకిల నరేష్ మడకం రాజు టింగ సురేష్ తాటి సంపత్ కోగిల రాజు కోకిల సాయిచంద్ సూరీటి పండు తాటి తరుణ్ సోడి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తుల ఆహ్వానం

**లక్షెట్టిపేట జూలై 27 తెలంగాణ పత్రిక, మంచిర్యాల జిల్లా :** లక్షెట్టిపేట మండల కేంద్రములోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి తెలిపారు. వివరాల్లోకి వెళితే ఆరవ తరగతిలో ఐదు సీట్లు ఖాళీగా ఉన్నాయని,అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంనకు గాను బైపీసీ లో 10 సీట్లు, ఎంపీసీలో 12 సీట్లు ఖాళీగా ఉన్నాయని పాఠశాల ప్రత్యేక అధికారిని ఎన్.కవిత ఒక ప్రకటనలో తెలియజేశారు.కావున విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు సంప్రదించ వలసిన నెంబర్ 9704356395

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**జూలై 27 తెలంగాణ పత్రిక,పెబ్బేరు:** పెబ్బేరు పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో 2007బి08 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని నేటికీ 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తరగతిలోని పూర్వ విద్యార్థులందరూ కలసి ఆదివారం పట్టణంలోని పిఎస్ఆర్ పంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు అందరూ కలుసుకొని మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసుకుని సరస్వతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమాలు, ఉపన్యాసాలు పూర్తిచేసుకుని 2007 నుండి జరిగినటువంటి అనుభవాలను జ్ఞాపకాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులు అందరూ మిఠాయిలు తినిపించుకొని సంతోషాలను పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని సంతోషంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రవీందర్, రాధారాణి, బాలరాజు, సూర్య కర్ణ, రాఘవేందర్ గౌడ్ కుమార్ మురళి, రాజేష్ గౌడ్, పూర్వ విద్యార్థులు రాజశేఖర్, వీరారెడ్డి, సురేష్, శ్రావణ్, రఘు, బాలరాజు, అశోక్, రాజు, మంజుల, తులసి, గౌరీ, వరలక్ష్మి, అరుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ఫంక్షన్ హాల్ కు నోటీసులు

- గ్రామ పంచాయితీ అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా





**వాంకిడి జూలై 27 (తెలంగాణ పత్రిక):-** వాంకిడి గ్రామ పంచాయతీ పరిధిలోని ముండే ఫంక్షన్ హాలు యజమానికి గ్రామ పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 26 తేది శనివారం ఫంక్షన్ హాల్ గేటుకు అంటించిన నోటీసులు మరుసటి రోజు 27 తేది ఆదివారం నోటీసు తో పాటు పంక్షన్ హాల్ గోడపై ఉన్నా ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ అనే పేరును కూడా సున్నాం రాసి మాయం చేశారు. ఈ తంతాంగం మొత్తం నోటీస్ జారీ చేసిన 24 గంటల లోపే జరగడం తో జనాలందరూ ఆశ్చర్యానికి గురై, ముక్కు మీద వేళ్ళు పెట్టుకున్నారు. దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్ గారిని చరవాణి ద్వారా వివరణ కోరగా, ఫంక్షన్ హాల్ కు నోటీసు అంటించి, యజమానికి పోస్ట్ ద్వారా నోటీసులు పంపించింది నిజమేనని, ఫంక్షన్ హాలు నిర్మాణం ప్రారంభించిన నాటి నుంచి సంబంధిత అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని పలుమార్లు యజమానికి తెలియజేసిన, గ్రామ పంచాయతీ ఆదేశాలను బేఖాతరు చేస్తూ పట్టించు కోకుండా,ఎలాంటి అనుమతి లేకుండా హాలుని నిర్మించారని ,అందుచేత యజమానికి నోటీసులు జారీ చేశామని ఆయన తెలిపారు.సదురు యజమానికి ఫంక్షన్ హాల్ ను తొలగించడానికి రెండు రోజుల గడువు ఇవ్వడం జరిగింది అని,ఒకవేళ యజమాని గడువు లోపు హాలు ను తొలగించక పోతే , గ్రామ పంచాయితీ అధికారులే తొలగిస్తామని,హాలు నుతొలగించే టప్పుడు అయ్యే మొత్తం ఖర్చు యజమాని జేబులో నుంచి భరించాలని ఆయన పేర్కొన్నారు. దీనితో గ్రామ పంచాయితీ అధికారులు ఫంక్షన్ హాలు పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో మండల ప్రజలలో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది.నిజంగానే అధికారులు చర్యలు చేపడతారా..? లేదా తూతూ మంత్రంగా వ్యవహరించి, సదురు వ్యక్తి మండల అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు అని నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకొని,వెనక్కి తగ్గుతారా..?అని గ్రామ ప్రజలు చెవులు కోసు కుంటున్నారు.

# పద్మశాలీలు అన్ని రాణించాలి

- భీమారం మండలం నూతన కమిటీ ఎన్నిక



**భీమారం జులై 27 తెలంగాణ పత్రిక:**భీమారం మండల కేంద్రంలో మంచిర్యాల జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తేదీ ఆదివారంరోజున భీమారం మండల పద్మశాలి సంఘం మండల సమావేశం చేయడం జరిగింది.నూతనంగా మండల అధ్యక్షున్ని మరియు ప్రధాన కార్యదర్శులు కోశాధికారిని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు గాదాసు బాబు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దేవసాని నాగరాజు ల సమక్షంలో భీమారం మండల అధ్యక్షుడిగా గుడిమల్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొక్కుల నరేష్, కోశాధికారి గుడిమల్ల నరహరి, గౌరవ అధ్యక్షులు బండి రాజం, ఉపాధ్యక్షులు బండి శ్రీరాములు , సిరిపురం మధుకర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బాపు మాట్లాడుతూ పద్మశాలీలు భారత దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించిరని వృత్తిపరంగా, విద్యా రంగంలో, వ్యాపారాలలో స్ఫూర్తిదాయకంగా ఎదిగారు. కానీ రాజకీయ ప్రాతినిధ్యం లోపించటం వల్ల పద్మశాలి సమాజానికి అన్యాయం జరుగుతోంది. ఇకనైనా చైతన్యంతో జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచులు వార్డ్ నంబర్లు గా పోటీ చేయుటకు ముందుకు రా వాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమం లో గుడిమల్ల శ్రీనివాస్, కొక్కుల వేణుగోపాల్ , వేముల అరుణ్ కుమార్, కొక్కుల శేఖర్ , గుడిమల్ల సత్యనారాయణ , బండి రోషయ్య తదితరులు పద్మశాలి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక వారి ఆధ్వర్యంలో

- 26 జూలై రోజున కార్గిల్ విజయ దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది




**తెలంగాణ పత్రిక జులై 27 ధర్మారం :**26 జూలై కార్గిల్ విజయ్ దివాస్ ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేషవేణి మహేష్ గారు మాట్లాడుతూ దేశభద్రతలో మన భారత సైనికుల పోరాటం ఎంతో గొప్పది 1999 మే 3 నా కార్గిల్ జిల్లాలో నియంతరణ రేఖ వెంబడి భారత పాకిస్తాన్ మధ్య కార్గేల్ యుద్ధం ప్రారంభమైంది , దీనిని భారత సైన్యం ఆపరేషన్ విజయ్ అనే కోడ్ నేమ్ ను పెట్టింది అంతటి చలిలో మంచులో పర్వతాలలో దాదాపు 60 రోజులపాటు జరిగిన యుద్ధంలో ఇరుదేశాల సైనికులు చాలామంది చనిపోయారు ,527 మంది భారత సైనికులు అమరులయ్యారు , చివరికి జులై 26 అరుణ భారత్ భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పి కొట్టి భారత దేశ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత్ విజయం సాధించింది, ఇలా మన భారత సైన్యం పోరాటంలో అనేకమంది సైనికులు అమరులయ్యారు వారిని స్మరించుకుంటూ మనం ఈ కార్గిల్ విజయోత్సవ దివాస్ ని జరుపుకుంటున్న అని అన్నారు , అమరులైన జవానులకు నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ సభ్యులు మహేష్ రాకేష్ రిషి ఇర్ఫాన్ నితిన్ రాహుల్ ఆదర్శ్ కుమార్ మరియు యువజన సంఘాల నాయకులు లక్ష్మణ్ మహేష్ రాము మధు చారి తదితరులు పాల్గొన్నారు

# లైన్మెన్ కు విద్యుత్ షాక్

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూలై 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని ఓటాయి జూనియర్ లైన్మెన్ గా పనిచేస్తున్న లింగాల మహేష్ కు విద్యుత్ షాక్. సరసనపల్లి లో ఘటన. మెరుగైన వైద్యం కోసంవరంగల్ ఆసుపత్రికి తరలింపు.



పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## వినాయక చవితి పండగ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 27 (తెలంగాణ పత్రిక) :**మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఆదివారం ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భవన్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక చవితి పండుగ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆర్యవైశ్య సంఘం మండల పట్టణ అధ్యక్షులు జక్కు భూమేష్, వర్తక సంఘం అధ్యక్షులు వి. వామన్ కుమార్ తెలిపారు. వారు వినాయక విగ్రహాల ఏర్పాటు, నవరాత్రి ఉత్సవాల నిర్వాహణ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో వినాయక నిర్వహణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేవు

- తెలంగాణలో ఆరు గ్యారంటీల 420 హామీలతో మోసం..
- ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు..
- బిజెపి సత్తా చాటి చెబుతాం... కాషాయ జెండా ఎగరవేస్తాం..
- బిజెపి మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్..



**వీణవంక ప్రతినిధి,జులై 27( తెలంగాణ పత్రిక) :**కాంగ్రెస్ పార్టీ లోగడ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని,నేడు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం మళ్లీ కొత్త రాజకీయ డ్రామాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదలుపెట్టిందని, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య అన్నారు.బిజెపి వీణవంక మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను ఆదుకుంటామని కాంగ్రెస్ మాయమాటలు, అబద్ధాలు చెప్పి ప్రజానీకాన్ని మోసం చేసిందన్నారు. పథకాల అమలు కోసం దాదాపు రెండేళ్ల కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలన పేరిట ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి చేతులు దులుపుకోవడం తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. అరకొర పథకాలను అమలు చేస్తూ , ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటి సక్రమంగా అమలైంది తప్ప, మిగతా ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీ అరకొర చేసిందని, పింఛన్లు అందించడం లేదని, నిరుద్యోగ భృతిని అటకెక్కించిందని , ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ చెప్పిన లెక్కలేనన్ని హామీలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉద్దెర ముచ్చట్లనే విషయం ప్రజలందరికీ అర్థమైందని , మాటల గారడితో ప్రజలను మోసగించడం కాంగ్రెస్కే చెల్లిందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసానికి ప్రతిఫలం లభించిందని , అందుకే లోగోడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రభుత్వానికి ఉద్యోగులు, పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. ప్రస్తుతం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం మళ్లీ కాంగ్రెస్ సర్కార్ లబ్ధి పొందడానికి కుటిలప్రయత్నాలు, రాజకీయాలు మొదలుపెట్టిందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంతో రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు.10శాతం రిజర్వేషన్లు ముస్లింలకు వర్తించే విధంగా బీసీ రిజర్వేషన్ ను చేపట్టిందన్నారు. దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. త్వరలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు దిమ్మదిరిగే ఫలితాలు అందిస్తారని ఆయన జోస్యం చెప్పారు.కాంగ్రెస్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన , ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం లభిస్తుందన్నారు.ప్రజలంతా బిజెపి మోదీ కేంద్ర ప్రభుత్వ పనితీరుపై విశ్వాసంతో ఉన్నారన్నారు.గ్రామాల్లో మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతుందనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. అందుకే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేలా తగిన కార్యాచరణలతో ముందుకు కొనసాగడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు ,జిల్లా కార్యదర్శ నర్సింహా రాజు, గొట్టుముక్కల సంపత్ రావు అడిచర్ల రాజు గొడుగు వినోద్,
దాసరి భాస్కర్ ,ముత్యాల రవీందర్,దాట్ల వీరస్వామి, రామిడి తిరుపతి రెడ్డి,మడికొండ వెంకన్న, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,దామోదర్,ఉడుత కుమార్,వెంకటేష్, లింగారెడ్డి, కు రపాటి కుమారస్వామి, మదునయ్య, రాజు,మోటం శీను, యాదగిరి,గోపి, శ్రీనివాస్ రెడ్డి,సదానందం, నాగరాజు,శ్రీనివాస్, ఓదెలు,రాజు, తోడేటి శ్రీనివాస్ వివిధ మోర్చాల అధ్యక్షులు,నాయకులు,శక్తి కేంద్రం ఇంఛార్జిలు,బూత్ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు హాజరయ్యారు.

# జగిత్యాల అభివృద్ధికి సహకరించండి దయచేసి అడ్డుపడకండి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 27 :**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరోక్షంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధికి వీలైతే సహకరించండి, కానీ దయచేసి అడ్డుపడకండి అంటూ ఓ వీడియో రిలీజ్ చేశారు.ఆయన మాట్లాడుతూ నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ 18 ఏళ్ల క్రితం మొదలైందని,అప్పుడున్న నాయకులు దాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు., తెలంగాణ ఏర్పాటు తర్వాత తాను పూర్తిస్థాయి రాజకీయాల్లో లేకపోయినా అప్పటి సీఎం,ఎంపీ చొరవతో నియోజక వర్గానికి 4 వేల పైగా డబుల్ ఇండ్లను మంజూరు చేయించినట్లు ఆయన గుర్తు చేశారు.2018లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రెండు సంవత్సరాలు కరోనా విపత్తుతోనే గడిచిపోయిందని అయినప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయించినట్లు ఆయన తెలిపారు.తర్వాత ప్రభుత్వం మారడంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ సర్కార్ తో కలిసి పని చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.గతంలో పట్టణములో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కష్టపడి తీసుకువచ్చిన అనుమతులను, కొందరు నాయకులు కావాలనే రద్దు చేయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# అత్తమ్మ జ్ఞాపకాలు సేవగా మారినపుడు

- నీలమ్మ వర్ధంతి సందర్భంగా భోజన కార్యక్రమం
- అత్తమ్మకు నివాళిగా 2,000 మందికి అన్నదానం
- ఇండిగో మేనేజర్ ఎల్.ఆర్. అరుణ్ ఆధ్వర్యంలో సామాజిక సేవ





**శంషాబాద్, జూలై 27 (తెలంగాణ పత్రిక):**"జ్ఞాపకాలు మాటల్లో కాదు... సేవల్లో ఉండాలి" అనే భావంతో ఇండిగో ఎయిర్‌లైన్స్ మేనేజర్ ఎల్.ఆర్. అరుణ్, తన అత్తమ్మ నీలం నీలమ్మ గారి 9వ వర్ధంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శంషాబాద్‌లో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో సుమారు 2,000 మంది నిరాహారులకు ఆహార సదుపాయం కల్పించారు.ప్రతి ఏడాది ఈ విధంగా అత్తమ్మ జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమం నిర్వహిస్తూ, పెద్దల మనసులో మిగిలే జ్ఞాపకాలను జీవంతంగా నిలుపుతున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ "ఈ యాంత్రిక యుగంలో మానవత్వాన్ని గుర్తు చేసే కార్యక్రమాలే సమాజానికి స్ఫూర్తి. ఇలాంటి సేవా కార్యక్రమాలు మనకి ఆదర్శం" అని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు నీలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు.ఈ సేవలు సామాజిక మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయం వ్యక్తమైంది.
ధన్యవాదాలతో,ఎల్.ఆర్. అరుణ్

# అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదాత సుఖీభవ




**వేములవాడ జూలై 27 తెలంగాణ దినపత్రిక :**అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో 399వ రోజు అన్నదానం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 399వ రోజు సందర్భంగా మధులత గారి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు అందించిన సహాయంతో మరియు శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, కూరగాయల మధు మమత దంపతులు, పబ్బ విశాల పూర్ణిమ పవన్ దంపతులు, కొండ కనుకయ్య కళావతి దంపతులు, మల్కపురం ప్రశాంత్ మమత దంపతులు, గంగపురం భరద్వాజ్(సూరజ్ టైలర్), కూరగాయల శాన్వాయ్ మౌర్య, గార్ల సహకారాలతో ఈ రోజు వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఉన్న మరియు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న అన్నార్తులకు యాచకులకు భోజనం ప్యాకెట్లు అందించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలకు గానూ మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోట లహరి, బల్లురి అఖిల్ తదితరులు పాల్గొన్నారు,

## పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా శ్రావణ మాస బోనాలు

- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు





**కొత్తగూడెం ఆర్ సి జూలై 27 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పల్లకి మోసి, బోనమెత్తిన కొత్వాల – వివిధ దేవాలయాల నుండి అమ్మవారికి చీరె – సారెపాత పాల్వంచ గడియకట్ట లోని పేరొందిన మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రావణ మాసము మొదటి ఆదివారం బోనాలు ఘనంగా జరిపారు. ఆదివారం ఉదయం నుండే ఆలయ పూజారి పురాణం పవన్ కుమార్ శాస్త్రి, ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలా దేవిలి దంపతులు పూజలు చేశారు.పాత పాల్వంచ దేవాలయాల నుండి అమ్మవారికి మైసమ్మ తల్లి బోనాలు సందర్భంగా పాతపాల్వంచలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, షిర్డీ సాయి బాబా దేవాలయాల నుండి పూజారులు,కందాల ఆనంద కుమారాచార్యులు, దినకరశాస్త్రి, సతీష్ కుమార్‌లి ల ఆధ్వర్యంలో అమ్మ వారికి చీరె – సారె సమర్పించారు. పల్లకి మోసి బోనమెత్తిన కొత్వాల శ్రావణమాసపుబోనాల సందర్భంగా పాత పాల్వంచ మహిళలతో కలిసి డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అమ్మవారి పల్లకి మోసారు. బోనమెత్తుకుని అమ్మవారికి సమర్పించారు.
ఈ కార్యక్రమంలో,ఫైర్ ఆఫీసర్ క్రాంతి మురారి, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్ కుమార్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, గడదాసి వెంకటేష్, ముత్యాల కోటేశ్వరరావు, అగ్నిమండల భాస్కర్, బర్ల పాపారావు, గుగులోత్ మంగ్యానాయక్, పాశం నాసరయ్య, బొందిల శేషగిరి రావు, ఎనగందుల సాంబయ్య, కిలారి భవానీశంకర్, బట్టు లింగయ్య, నర్శిరెడ్డి, శంకర్ రెడ్డి, మణికంఠ, భాగం రాంబాయమ్మ, లక్ష్మణ్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, చిన్నపండు, తదితరులు పాల్గొన్నారు.

# జాతి ని జాగృతం చేయాలి



**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మోతె : జూలై 27 :**జాగృతం చేయని వాడు జాతి కి ద్రోహం చేసినట్లేనని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బచ్చల కూరి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రం లో స్వస్తిక్ పంక్షన్ హాలో జరిగిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం లో పాల్గొని ఆయన మాట్లాడుతూ సబ్బండ కులాలకు సేవ చేసేది ఎమ్మార్పీఎస్ మాత్రమే నని చెప్పారు. సమాజంలో వికలాంగులను దూరం చేసినప్పటికీ వికలాంగుల సామ్రాజ్యాన్ని చేరదీసన ఎమ్మార్పీఎస్ పెన్షన్లు పెంచడం కోసం అనేక ఉద్యమాలు చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ గ్రామ గ్రామాన బలోపేతం చేసి పార్టీలకు అతీతంగా జాతిని నిర్మించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాబోయే రోజుల్లో మన బిడ్డల భవిష్యత్ కోసం కృషి చేయాలి డాక్టర్లు గా ఇంజనీర్లు గా లాయర్లు గా ఉన్నత విద్యా కోసం ప్రతి ఒక్కరికి వైద్యం కోసం పని చేసి భవిష్యత్ ను నిర్మించుకోవాలని కోరారు ఇప్పటికీ గ్రామాలలో యం అర్ పి యస్ గద్దె నిర్మాణం త్వరగా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, జిల్లా కార్యదర్శి మార పంగు రామంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లపల్లి లెనిన్ మాదిగ, యం జె ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్, యం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కాంపాటి వెంకన్న, మండల ఇంచార్జి బొడ్డు కుటుంబరావు, పల్లెల రాము, సుందర్, చిరంజీవి, గంగాధర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పట్టాను లబ్ధిదారులకు అందజేత

- మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ ఆధ్వర్యంలో



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని (కలకత్తా తండా) ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు వాంకుడోత్ రాము కు ఇందిరమ్మ ఇల్లు పట్టాని అందజేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. ఈ కార్యక్రమం లో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి ఖబర్దార్

- సీఎం రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారాలు మానుకో
- ఫోన్ ట్రైపింగ్ బిఆర్ఎస్ పార్టీ ఆచారం
- వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్



**వేములవాడ, జూలై,27, తెలంగాణ పత్రిక :**హుజురాబాద్ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై అసత్య ప్రచారాలు మానుకోవాలి లేని పక్షంలో కౌశిక్ రెడ్డిని రోడ్డు మీద తిరగనివ్వమని వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్, కేటీఆర్ హరీష్ రావు దగ్గర మంచి పేరు సంపాదించుకోవడం కోసం కౌశిక్ రెడ్డి ఇష్టం వచ్చినట్టుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధారణమైన కామెంట్లు చేయడం సరైనది కాదు అని వారన్నారు. త్వరలో బిజెపిలో విలీనం అయ్యే పార్టీ కోసం అంతలా శ్రమించాల్సిన అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.కౌశిక్ రెడ్డి ఇప్పటికైనా తన తీరులో మార్పు తెచ్చుకోవాలి లేనిపక్షంలో కాంగ్రెస్ కార్యకర్తల కోపానికి బలి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖమ్మం గణేష్, వస్తాది కృష్ణ, సాబీర్, నాయకులు దాడి మల్లేశం, నాగుల రాము, గంటల ప్రకాష్, కుతాడి రాజేశం, కూర దేవన్న, అంబాటి చందు, నేరెళ్ల శ్రీధర్ గౌడ్, పోతుగంటి వెంకన్న, ఇన్నారం సాగర్, కుమ్మరి శేఖర్, సారంపెల్లి భాను, గుండం సంతోష్, జోగిని తిరుపతి, మహదేవుని అంజయ్య తదితరులు ఉన్నారు

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**సంగారెడ్డి జూలై 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**సంగారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 0845, 276155 ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడితే కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేయాలని ఆమె తెలిపారు. వాగులు చెర్లు నిండినందున ఎక్కడైనా అనుకోని పరిస్థితుల్లో ఎవరికి ఇబ్బంది కలిగిన కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేసి అందుబాటులో ఉండాలని ఆమె తెలిపారు. భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడితే సానుకూలంగా వారి యొక్క సమస్యల్ని పరిష్కరించేందుకు ఈ యొక్క కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేస్తే అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారని ఆమె పేర్కొన్నారు.

## అమ్మవారు ప్రజలు అందరినిచల్లంగా చూడాలి జంపన ప్రతాప్



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 27తెలంగాణ పత్రిక :**శ్రావణ మాసంబోనాల జాతర లో భాగంగా ఆదివారం బొలంరాయి లోని శ్రీ దేవి దండు మారమ్మా,ఈద్గ అంబేద్కర్ నగర్ లోని సీతల పోచమ్మ అమ్మవారి ఆలయాలను కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దండూ మారమ్మ ఆలయ ఈవో రవికాంత్ జంపన ప్రతాప్ కు శాలువా కప్పి సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అదేవిధంగా సీతలపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు జంపన ప్రతాప్ ను శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ వివిధ విశేషాలంకరణ లో కొలువై ఉన్న అమ్మవారు కంటోన్మెంట్ ప్రజలను చల్లంగా చూడాలని ప్రార్థించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ముప్పిడి గోపాల్,కృష్ణ,దాల్ రాజు,జగదీష్, సన్నీ,చిన్న రాజు,డబ్బేటా శ్రీను,సంతోష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# మృతుని కుటుంబానికి పరామర్శ

- బి ఆర్ఎస్ పార్టీ గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు వేం వేంకటా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో





**పెద్ద గూడూరు కొత్తగూడ గంగారం జులై 27 తెలంగాణ పత్రిక:** ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, కోబల్ తండా గ్రామపంచాయతీ చెందిన టబి ఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి బానోత్ బాలు నాయక్ ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందగా,మృతుని కుటుంబాన్ని పరామర్శించిన, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి. వారి పార్ధవ దేహానికి నివాళులు అర్పించి,
వారి కుటుంబ సభ్యులకు దహన సం స్కారాల కోసం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన వేం వెంకట కృష్ణారెడ్డి. వారితో పాటుగా గూడూరు మాజీ వైస్ ఎంపీపీ. ఆరే వీరన్న,టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు చీదురు వెం కన్న, మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు రహీం పాషా, భూక్య సురేష్ నాయక్ ( అడ్వకేట్), సంపంగి రాములు, గ్రామ పార్టీ నాయకులు నాగరాజు, మాజీ ఎంపిటిసి భాస్కర్, తదితరులు ఉన్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ బాధితులకు న్యాయం చేస్తా జంపన ప్రతాప్





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 27తెలంగాణ పత్రిక :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినఎలివెటెడ్ కరిడార్ నిర్మాణంలో భాగంగా ఇండ్లు,స్థలాలు కోల్పోయే ప్రజలకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హామీచ్చారు.ఎలివెటెడ్ కారిడర్ నిర్మాణం లో భాగంగా ఇల్లు, స్థలాలు కోల్పోవడం తో చిన్నతోకట్ట సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్ స్థానికులు ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైనా జంపన ప్రతాప్ కు స్థానికులు తమ సమస్యలుతెలిపారు.2013 చట్టం ప్రకారం ఇల్లుకు ఇల్లు,భూమి విలువ ప్రకారం ఆర్థిక సహాయం అందజేయాలనీ కోరారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ స్థానికుల అభ్యర్థన మేరకు వారి డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తానని తెలిపారు.ఈ ఈ కార్యక్రమం లో
డి.ఎం. అశోక్ కుమార్, యాదవ రావు,తీరత్ కుమార్, రవీందర్,యాదయ్య, శ్రీధర్, భారతమ్మ, స్వరూప, విజయ,అరుణ,రజిని తదితరులు పాల్గొన్నారు..

## హయత్ నగర్ లో అంగరంగ వైభవంగా బోనాల పండగ

- పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్ జూలై 27 (తెలంగాణ పత్రిక):-**హయత్ నగర్ లో బోనాల పండుగ సందర్భంగా గ్రీమ్ వుడ్ కాలనీ,పరమేశ్వరి కాలనీ,బంజారా కాలనీ,కట్ట మైసమ్మ దేవాలయం,పాత గ్రామం లోని పోచమ్మ దేవాలయం, అనుమగల్ పోచమ్మ దేవాలయం, బృందవాన్ కాలనీ పోచమ్మ దేవాలయం,పెద్దమ్మ దేవాలయం అమ్మవారి ఆలయాల వద్ద బోనాలు, పోతారాజుల విన్యాసాలు,తొట్టెల ఊరేగింపుతో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల పండుగలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో హయత్ నగర్ లోని ప్రజలందరిని సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలతో దీవించాలని కోరుకున్నట్లు వారు తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,డివిజన్ సీనియర్ నాయకులు సంఘీ అశోక్,ఆకుల అరుణ్,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసాల మర్రి గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**తుర్కపల్లి, జూలై 27 (తెలంగాణ పత్రిక):**తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు బోనాలతో గ్రామంలో డప్పు వాయిద్యాలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలు పండి ఆనందోత్సాహాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## దండు మారెమ్మ తల్లి కి బంగారు బోనం సమర్పించిన ముప్పిడి గోపాల్ కుటుంబ సభ్యులు

- పాల్గొన్న పెరుమాళ్ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు వి.నరేష్,రేవతి దంపతులు







**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 27తెలంగాణ పత్రిక :**శ్రావణ మాస బోనాల సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే,ముప్పిడి గోపాల్, జయలక్ష్మి,పెరుమాళ్ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు వి.నరేష్,రేవతి కుటుంబ సభ్యులుతో కలిసి దండు మారెమ్మ తల్లి దేవాలయాల లో అమ్మవారికి బంగారు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకునే, ప్రత్యేక పూజ నిర్వహించారు..

## లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

- మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ ఆధ్వర్యంలో



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు టౌన్ లోని రేషన్ కార్డుల లబ్ధిదారులకు, రేషన్ కార్డులు పంపిణీ చేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల నాయకులు ఎండి. హుస్సేన్, షాజహాన్, భువనేశ్వర్, పత్యం వెంకన్న, గుండమల్ల నరసింహ. దోమ ఉపేందర్. కురింద కళ్యాణ్, బేతం లక్ష్మీనారాయణ, బెజ్జం మధుకర్, చదువల శాకమ్మ, బొల్లెపల్లి పద్మ, బొల్లంపల్లి జోష్న, కత్తి అశోక్, కత్తి భానుమతి, భానోత్ రామన్న, సత్యం ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి గుర్తుగా తిండి పంపిణీ

- నీలమ్మ వర్ధంతి సందర్భంగా 2వేలకు పైగా మందికి అన్నదానం
- సేవలతో ముదిలిన అన్యపు ప్రభు ఆదర్శంగా నిలవాలి: పర్వతాలు







**షాద్‌నగర్, జూలై 27 ( తెలంగాణ పత్రిక):**తల్లిని గుర్తు చేసుకుంటూ పేదల ఆకలికి ఆహారంగా మారిన అన్యపు ప్రభు. తన తల్లి నీలం నీలమ్మ, 9వ వర్ధంతి సందర్భంగా, శాద్‌నగర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంలో పర్వతాలు మాట్లాడుతూ "ఇప్పుడంతా తల్లిదండ్రుల్ని మరిచే కాలం. కానీ నీలమ్మలాంటి తల్లికి సేవ చేసి, వేల మందికి అన్నదానం చేస్తున్న అన్యపు ప్రభు నిజమైన కొడుకుగా నిలుస్తున్నాడు. ఇది అందరికీ ఆదర్శం కావాలి" అని ప్రశంసలుకురిపించారు. ప్రజల పట్ల మనసున్న సేవాకర్తగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు సేవలు గుర్తు చేస్తూ, "సాధారణ మనిషి చేస్తే ఇదొక కథే... కార్యకర్త చేయగలిగితే అది గౌరవమే" అంటూ పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నేత ఆర్. యాదగిరి, మండల కార్యదర్శులు నర్రగిరి నందిగామ, గడ్డం జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, ఇతర కార్మిక నేతలు, అన్యపు ప్రభు కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులు పాల్గొన్నారు. మై టీం సభ్యులు: ఎల్.ఆర్. అరుణ్, శ్రీనివాస్ చారి, నీరటి శ్రీనివాస్ ముదిరాజ్, దేవులపల్లి ఉదయ్ రాజ్, కావాలి మల్లేష్, శ్రీను నాయక్, పతేంగే ప్రశాంత్, సతీష్ తదితరులు సైతం సేవలు అందించారు.

## సుజాతనగర్ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**కొత్తగూడెం ఆర్ సి జూలై 27 (తెలంగాణ పత్రిక ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో ఆదివారం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, విస్తృతంగా పర్యటించి పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను కలుసుకొని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. సుజాతనగర్ గ్రామంలోని సింగభూపాలెం రోడ్డులో,సీరపు సుగుణ యాదగిరి రెడ్డిల, ఆధ్వర్యంలో నిర్మించిన,శ్రీ దుర్గా కన్వెన్షన్ హాల్,గ్రాండ్ ఓపెనింగ్ లో కొత్వాలతో, పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సుజాతనగర్ లో యాట సుదర్శనం, (లేటు) మనవరాలు యాట చంద్రావు,కుమార్తెల పుష్పాలంకరణ వేడుకల్లో,కొత్వాల, పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, లోశెట్టి నాగార్జున, కోరుబోయిన నాగేశ్వరరావు, కలవల నాగయ్య, గాజుల సీతారామయ్య, బైరు సాంబయ్య, చిమట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావుకు ఘనంగా స్వాగతం పలికిన పెబ్బేరు బిజెపి పార్టీ నాయకులు

- వనపర్తి జిల్లా నా రాజకీయ జీవితానికి పునాది
- స్థానిక ఎన్నికల్లో వనపర్తి జిల్లాలో బిజెపి జెండా ఎగరవేస్తం
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రావు





**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 27:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రావు పెబ్బేరు పర్యటన సందర్భంగా పెబ్బేరు పట్టణ కేంద్రంలోని బైక్ ర్యాలీతో రామచంద్ర రావుకు ఘన స్వాగతం పలికిన పెబ్బేరు బిజెపి కార్యకర్తలు నాయకులు, పెబ్బేరు బైపాస్ నుండి బైక్ ర్యాలీతో పెబ్బెర్ చౌరస్తాలో సుభాష్ చంద్రబోస్'కు పూలమాల వేసి ఉపన్యాసించారు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన తర్వాత మొదటిసారి వనపర్తి జిల్లాకు రావడం జరిగింది. వనపర్తి జిల్లా నా రాజకీయ జీవితానికి పునాది, ఇక్కడ నేను భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో కలిసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు వాళ్లు చెప్పిందల్లా ఒట్టి మాటలే, ఈ ప్రాంతంలో కార్యకర్తలు బిజెపి జనతా పార్టీ నాయకులు రాబోతున్న స్థానిక ఎన్నికల్లో మాకు అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రాన్ని మాటల్లో కాదు చేతల్లో స్వరాష్టంగా మార్చి తీర్చిదిద్దుతామని చెప్పుకొచ్చారు. స్థానిక ఎలక్షన్లకు మేము సిద్ధంగా ఉన్నామని మీరు ఎప్పుడు ప్రకటిస్తే అప్పుడు వనపర్తి నియోజకవర్గ క్యాండిడేట్లు సిద్ధమై ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు, కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే లోకల్ బడి ఎలక్షన్లకు రావాలని, పాలకవర్గం లేక గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీ వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోయాయి వనపర్తి జిల్లా ప్రజలు నష్టపోయారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, జిల్లా అధ్యక్షులు నారాయణ. లోకనాథ్ రెడ్డి. ఎలక్షన్ చీఫ్ ఏజెంట్ కొప్పు భాషా, ఎలక్షన్ పాబారి పురుషోత్తం రెడ్డి, అయ్యం ప్రభాకర్, సుబ్బిరెడ్డి వెంకటరెడ్డి, వేమారెడ్డి పట్టణ అధ్యక్షులు క్రాంతి కుమార్ నాయుడు, బిజెపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు,రేషన్ కార్డు ఇస్తాం

- గడిచిన పదేళ్లలోఒక్క రేషన్ కార్డు ఇయ్యలే
- హుస్నాబాద్ నియోజకవర్గానికి ఒక్క ఇల్లు రాలే
- ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి
- రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్







**హుస్నాబాద్, జూలై 27 తెలంగాణ పత్రిక :**హుస్నాబాద్ పట్టణంలోని శుభం గార్డెన్లో ఆదివారం హుస్నాబాద్ మండలానికి చెందిన నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు రాలేదనికానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాకు 26 వేల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని ఆయన అన్నారు.
హుస్నాబాద్ మండలంలో 1279 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యయని కొత్త రేషన్ కార్డులతో పాటు పాత రేషన్ కార్డులలో కలిపిన 1882 మంది నూతన సభ్యులతో కలిపి 5600 మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున వచ్చేనెల సన్నబియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. హుస్నాబాద్ మండలంలో గడిచిన 10 ఇందులో ఒక ఇల్లు రాలేదని మేము హుస్నాబాద్ మండలానికి 310 ఇండ్లు ఇచ్చామని
అవసరమైన వారికీ మళ్ళీ ఇస్తామని,ఆడబిడ్డల కండ్లలో ఆనందం చూడడానికి 200 ఉచిత కరంట్, సోలార్ యూనిట్, ఇందిరమ్మ క్యాంటిన్, అమ్మ అదర్శ పాఠశాలల కమిటీలు, మహిళా సంఘాలకు బస్సు,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం తీసుకువచ్చామని, హుస్నాబాద్ నియోజకవర్గం లోని ప్రజలకు ఆరోగ్య సమస్య వస్తే ఆసుపత్రిలో చూపించడానికి హైదరాబాద్ మనిషిని ఏర్పాటు చేశామని,సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రైవేట్ ఆస్పత్రిలో ఐన ఖర్చులకు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

- ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి

ప్లాస్టిక్ పళ్లెంలో వేడి అన్నం తింటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని,ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా స్టీల్ సామాన్లను ప్రోత్సహిస్తున్నామని13 రకాల స్టీల్ సామానులు గల స్టీల్ బ్యాంక్ ను హుస్నాబాద్ మండలంలో 21 సంఘాలకు పంపిణీ చేస్తున్నామని,ఏ ఫంక్షన్ ఐనా స్టీల్ సామాన్లు వాడి ప్రజల ఆరోగ్యలను కాపాడండి ప్లాస్టిక్ వాడితే 1 రూపాయి జరిమాన వేస్తామనిస్టీల్ బ్యాంక్ వాడి ఆరోగ్యావంతమైన హుస్నాబాద్ ను నిర్మించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, రెవెన్యూ అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారు

- ఎరువులు సరఫరా చేయడం పూర్తిగా కేంద్రానిదే బాధ్యత
- బిజెపి అధ్యక్షునికి వ్యవసాయంపై అవగాహన లేదు
- హుస్నాబాద్ లో మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, జూలై 27 (తెలంగాణ పత్రిక) :**రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కి గ్రామీణ ప్రాంతాలు వ్యవసాయం ఎరువులు ఎక్కడి నుండి వస్తాయో తెలియనట్టు ఉందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఉన్న ప్రభాకర్ అన్నారు హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడుతూమిగతా అన్ని రకాల విత్తనాలు నీళ్ళు విద్యుత్ అన్ని రకాల వస్తువులు రాష్ట్రాలు ఇస్తాయి ఎరువుల తయారీ కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉంటాయని
ఈ రాష్ట్రానికి సరైన విధంగా ఎరువులు సరఫరా చేయమంటే చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బధనం చేసే ప్రయత్నం చేస్తున్నారని బిజెపి నాయకుల పై మండిపడ్డారుమీరు ఎరువులు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తలేదని మాట్లాడుతున్నారని,దేశంలో 29 రాష్ట్రాల్లో తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం ఎంత వివక్ష పూరితంగా వ్యవహరిస్తుందని,రైతులకు ఎరువులను దాచిపెట్టి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పిచ్చి పని చేసేలా ఉందా..? రైతుల పట్ల ఆలోచన ఏం అనిపిస్తుందనిబీజేపీ అధ్యక్షుడు మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ వెళ్లి మీ ప్రధాన మంత్రి దగ్గర కూర్చొని తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయించండిరైతుల దగ్గర రాజకీయాలు అవసరం లేదని, యావత్ రైతాంగం ఎరువులు కావాలని డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధింత మంత్రి నీ కలిశారు. ఎరువులు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు. బీజేపీ నాయకత్వం కు కనీసం దున్నపోతు మీద వాన పడ్డట్టు కూడా లేదని,కాంగ్రెస్ పార్టీ ఎరువులు దాచిపెడుతుందని మాట్లాడుతున్నారుఎరువులు వచ్చిన స్టాక్ ఎంత.. సరఫరా ఎంత రావాల్సింది ఎంతనో తెలుసుకొని రామచంద్ర రావు ఢిల్లీ వెళ్ళి ప్రయత్నం చేయాలని కోరారు. వ్యవసాయం,రైతులు ,పల్లెలు, బీసీ లు ,ఎస్సీ ,ఎస్టీలు అంటే మీకు తెలియదు హైదరాబాద్ లో కూర్చొని ఏది పడితే అది మాట్లాడతా అంటే నడవదని,ప్రజలు అర్థం చేసుకోవాలి ఎరువులు కేంద్రం పరిధిలో ఉంటాయని,ఎరువుల కేటాయింపు కేంద్రం ఆధీనం లో ఉందనితెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బధనం చేసే కుట్ర జరుగుతుందని మంత్రి తెలిపారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ లపై రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి

- మైనార్టీ అమ్మాయిలు విద్యను అందిపుచ్చుకుంటే ప్రయోజకులు అవుతారు
- కాంగ్రెస్ నేతలు రాం భూపాల్, కైసర్

**తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో**

మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ లపై రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి పెట్టిందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం భూపాల్ సీనియర్ నాయకులు కైసర్ అన్నారు.. నిజామాబాద్ లోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజీలను కాంగ్రెస్ నాయకులు సందర్శించారు.. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.. చుట్టుపక్కల ప్రాంతాల ముస్లిం తల్లిదండ్రులను పిలిచి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అలాగే కాలేజీలలో మెరుగైన వసతులు అందిస్తున్నారని గుర్తు చేశారు.. మంచి భోజనం వసతి అన్ని రకాల



సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.. అయినప్పటికీ మైనారిటీ విద్యాసంస్థలను సద్వినియోగం చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు.. పిల్లలు ఏడవగానే ఇక్కడ ఉండలేకపోతున్నామని చెప్పగానే తల్లిదండ్రులు వారిని ఇళ్లకు తీసుకెళుతున్నారని అది సరైన పద్ధతి కాదని సూచించారు.. దానివల్ల టెన్త్ ఇంటర్ లలో డ్రాప్ అవుట్ లు పెరిగి మైనారిటీ పిల్లలు ప్రత్యేకంగా అమ్మాయిలు చదువు కు దూరమవుతున్నారని ఆ ప్రభావం భవిష్యత్తుపై ఉంటుందని వివరించారు. భవిష్యత్తులో డాక్టర్ ఇంజనీర్ పారామెడికల్ లాంటి అనేక రంగాలలో మైనారిటీ అమ్మాయిలు రాణించాలంటే మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యను అందిపుచ్చుకోవాలని అది తల్లిదండ్రుల బాధ్యత అని హితవు పలికారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ సర్దార్ నరేందర్ సింగ్ జియాలజిస్ట్ దామోదర్ జిల్లా మైనార్టీ అధికారి మున్సిపల్ ఇంజనీర్లు స్థానిక జనాలు పాల్గొన్నారు...

# మైనర్ బాలుడిపై దారుణం స్కూల్ బాత్రూమ్‌లో అత్యాచారం




**ఢిల్లీ :** స్కూల్‌లో మైనర్ బాలుడి పై దారుణం జరిగింది. వాష్‌రూమ్స్ లోకి వెళ్లిన 14 ఏళ్ల బాలుడిపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీ లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 24న సెంట్రల్ ఢిల్లీలోని ఓ స్కూల్ వాష్‌రూమ్‌లోకి వెళ్లిన బాలుడిపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాలుడు అదేరోజు తల్లిదండ్రులకు చెప్పడంతో పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దాంతో వెంటనే పోలీస్ టీమ్ స్కూల్‌కు వెళ్లి ఎంక్వయిరీ మొదలుపెట్టింది. ఇంతలో బాలుడి పేరెంట్స్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. స్కూల్‌కు వెళ్లిన పోలీస్ టీమ్ నిందితుడిని అరెస్ట్ చేసింది. బాధితుడికి వైద్య పరీక్షలు నిర్వహించి, కౌన్సెలింగ్ ఇచ్చారు. డాక్టర్ నుంచి మెడికో-లీగల్ సర్టిఫికెట్ అందిన తర్వాత పోలీసులు ఆ బాలుడిపై లైంగిక దాడి జరిగినట్టు నిర్ధారణకు వచ్చారు. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. ఢిల్లీలో మైనర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలతో సగటున రోజుకు ఐదుగురు వ్యక్తులు అరెస్టవుతున్నారు. ప్రతిరోజు దాదాపు నాలుగు కేసులు పోక్సో చట్టం కింద నమోదవుతున్నాయి. ఈ గణాంకాలు పిల్లలపై జరుగుతున్న నేరాల తీవ్రతను తెలియజేస్తున్నాయి.

# ఆరేళ్ల తర్వాత మాతోశ్రీకి వెళ్లిన రాజ్‌ఠాక్రే

**ముంబై:** మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే ఆరేళ్ల తర్వాత శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ ఠాక్రే నివాసమైన 'మాతోశ్రీ' కి వెళ్లారు. రాజ్, ఉద్ధవ్ సోదరులిరువురూ సుమారు 30 నిమిషాల పాటు సమావేశమయ్యారు. వీరి సమావేశానికి ప్రత్యేకత ఉంది. ఆదివారంనాడు ఉద్ధవ్ ఠాక్రే పుట్టినరోజు కావడంతో మాతోశ్రీకి వచ్చిన రాజ్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజ్ ఠాక్రే వెంట ఎంఎన్ఎస్ సీనియర్ నేతలు బాలా నందగావోంకర్, నితిన్ సర్దేశాయ్ కూడా హాజరయ్యారు. రాజ్‌ఠాక్రే మాతోశ్రీ నిలయానికి వచ్చి దాదాపు ఆరున్నరేళ్లు అవుతోంది. చివరిసారిగా తన కుమారుడు అమిత్ ఠాక్రే పెళ్లికి ఉద్ధవ్‌ను ఆహ్వానించేందుకు ఆయన మాతోశ్రీకి వచ్చారు బాల్ ఠాక్రేకు నివాళులుమాతోశ్రీ పర్యటనలో భాగంగా



రాజ్ ఠాక్రే మూడో అంతస్తు వరకూ వెళ్లి శివసేన వ్యవస్థాపకుడు దివంగత బాల్ ఠాక్రే గదిని సందర్శించారు. బాల్ ఠాక్రే కూర్చునే 'ఐకానిక్ చెయిర్'ను ఆ గదిలో పదిలపరిచారు. రాజ్ ఆ కుర్చీకి గౌరవపూర్వకంగా నమస్కరించి, బాల్ ఠాక్రేకు నివాళు లర్పించారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ఉద్ధవ్ సైతం ఇందుకు సుముఖత వ్యక్తం చేస్తూ వచ్చారు. హిందీని రాష్ట్ర పాఠశాలల్లో తృతీయ భాషగా తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉపసంహరించుకుంది. ఇందుకోసం మొదట్నించీ పట్టుబడుతున్న ఠాక్రే సోదరులు దీన్ని సెలబ్రేట్ చేసుకుంటూ ఒకేవేదికపై కలిశారు. పొత్తులపై రాజ్, ఉద్ధవ్ వ్యాఖ్యలపై శివసైనికులు సంతోషంగా ఉన్నారని, తిరిగి సోదరులిద్దరూ చేతులుకలిపే అవకాశాలున్నాయని శివసేన యూబీటీ నేత సంజయ్ రౌత్ ఇటీవల పేర్కొన్నారు. ప్రస్తుతానికైతే పొత్తులకు రాజ్ తలుపులు తెరిచే ఉంచారు.

# స్కూల్ పుస్తకాల్లో పాఠ్యాంశంగా ఆపరేషన్ సింధూర్




**పహల్గామ్ :** ఉగ్రదాడి కి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్ )' వివరాలను స్కూల్ పుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గతంలోనే ప్రకటించారు. తాజాగా ఈ విషయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ స్పందించింది. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఆపరేషన్ సిందూర్‌ను సిలబస్‌లో చేర్చుతున్నట్లు ఎన్‌సీఈఆర్టీ తెలిపింది. పిల్లలకు జాతీయ భద్రత, సైనిక వ్యూహం, దౌత్యం ప్రాముఖ్యతను బోధించడమే ఈ నిర్ణయం వెనకున్న లక్ష్యమని తెలిపింది. ఇందుకోసం ఎన్ సీఈఆర్టీ ప్రత్యేక మాడ్యూల్‌ను సిద్ధం చేసింది. ఈ మాడ్యూల్ రెండు భాగాలుగా విభజిస్తారు. ఒకటి 3-8 తరగతుల విద్యార్థుల కోసం, మరొకటి 9 నుంచి 12 తరగతుల విద్యార్థుల కోసం రూపొందిస్తారు. ఆదిత్య ఎల్1 చంద్రయాన్ అంతరిక్ష మిషన్‌లు, ఇటీవల శుభాన్షు శుక్లా 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)'కు వెళ్లిన అంశాలను కొత్త సిలబస్‌లో చేర్చనున్నట్లు అధికారులు తెలిపారు.

# జగిత్యాల అభివృద్ధికి దయచేసి అడ్డుపడకండి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల (తెలంగాణ పత్రిక) జూలై 27**

జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి అంశం మళ్లీ రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తాజాగా విడుదల చేసిన ఒక సెల్ఫీ వీడియో రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నిలిచింది. మాజీ మంత్రి జీవన్ రెడ్డిను ఉద్దేశిస్తూ పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపుతున్నాయి. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాల అభివృద్ధికి మీవల్ల సహకరించగలిగితే చేయండి, కానీ దయచేసి అభివృద్ధికి అడ్డుపడకండి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ 18 ఏళ్ల క్రితం ప్రారంభమైనప్పటికీ, అప్పటి నాయకులు దాన్ని పూర్తి చేయలేకపోయారని ఆయన ప్రశ్నించారు. తాను రాజకీయాల్లో పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టకముందే అప్పటి సీఎం కెసిఆర్, ఎంపీ కవిత చొరవతో 4,000 పైగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మంజూరు చేయించామని గుర్తు చేశారు. 2018లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రెండు సంవత్సరాలు కరోనా విప త్తులో గడిచినా, ఆ గృహాల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంది ంచామని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. అయినప్పటి కీ, నా జగిత్యాల



నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలసి పనిచేస్తున్నాను అని సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. నూకపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో రోడ్లు, ఆస్పత్రి, స్కూల్స్, బస్టాండ్ వంటి మౌలిక వసతుల కోసం సర్వే పూర్తి చేశామని తెలిపారు. కానీ కొందరు కావాలనే ఈ పనులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, గతంలో పట్టణ అభివృద్ధి కోసం నేను తెచ్చిన అనుమతులను కొందరు నాయకులు కావాలనే రద్దు చేయించారు అని విమర్శించారు. నూకపల్లి అర్బన్ కాలనీలో 34 కోట్లతో పనులు ప్రారంభించాం అని జగిత్యాల మున్సిపాలిటీకి సీఎం మరో 20 కోట్లు మంజూరు చేశారు అని వివరించారు. అర్బన్ కాలనీలో చేపడుతున్న అభివృద్ధి పనుల విషయంలో ఎవరూ అడ్డుపడవద్దని విడుదల చేసిన వీడియో లో ఆయన స్పష్టంగా కోరారు.

# భర్తకు విషం పెట్టి చంపిన భార్య

**లక్నో:** ఉత్తర్ ప్రదేశ్‌లోని ఫిరోజాబాద్ జిల్లా ఉలావ్ గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్య, ఆమె ప్రియుడు విషం ఇవ్వడంతో సునీల్ అనే వ్యక్తి మరణించాడు. తన కోడలు, అదే గ్రామానికి చెందిన ఓ పురుషుడు తన కుమారుడికి విషం ఇచ్చి చంపారని సునీల్ తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు జూలై 24న కేసు నమోదు చేసినట్లు ఫిరోజాబాద్ నగర ఎస్పీ రవి శంకర్ ప్రసాద్ తెలిపారు. సునీల్ భార్య, ఆమె ప్రియుడిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు ఆయన చెప్పారు. తన భార్యకు, మరో వ్యక్తికి వివాహేతర సంబంధం ఉన్నట్లు సునీల్‌కి తెలిసిందని, దీంతో ఆహారంలో విషం కలిపి వారిద్దరూ సునీల్‌ని హతమార్చారని ఎస్పీ తెలిపారు.



# మానసాదేవి ఆలయంలో తొక్కిసలాట ఆరుగురు భక్తుల మృతి

**హరిద్వార్:** హరిద్వార్‌లోని మానసాదేవి ఆలయంలో ఆదివారం ఉదయం తొక్కిసలాట జరిగింది. ఈ విషాదకర ఘటనలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. మరో 25 మంది భక్తులు గాయప డ్డారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని హరి ద్వార్ ఎస్ఎస్‌పీ తెలిపారు. మానసాదేవి ఆలయంలో భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ సమయంలో తొక్కిసలాట జరిగినట్లు తెలుస్తున్నది. ఘటనకు కారణాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే సంఘటనా స్థలానికి బయలుదేరారు. ప్రస్తుతం ఆలయం వద్ద అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అయితే, మానసాదేవి ఆలయానికి వెళ్లే రెండు కిలో మీటర్ల నడక మార్గంలో తొక్కిసలాట జరిగినట్లు సమాచారం. పెద్ద సంఖ్యలో గుమిగూడిన నేపథ్యంలో రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగినట్లు తెలుస్తున్నది. కొందరు వెనక్కి వెళ్లేందుకు ప్రయత్నించగా.. మరికొందరు ముందుకు చొచ్చుకురావడంతోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తున్నది. ఈ ఘటన నేపథ్యంలో



చాలామంది ఊపిరాడక పడిపోయగా.. వారందరినీ అంబులెన్స్ ద్వారా సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. అధికారులు ప్రస్తుతం పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. తొక్కిసలాట ఘనటపై సీఎం పుష్కర్‌సింగ్ ధామీ స్పందించారు. తొక్కిసలాట ఘటనపై ఆయన విచారం వ్యక్తం చే శారు. ఎస్‌డీఆర్ఎఫ్ పోలీసులు, స్థానిక పోలీసులు, ఇతర రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ, సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమైనట్లు తెలిపారు. హరిద్వార్‌లోని మానసా దేవి ఆలయానికి వెళ్లే మార్గంలో తొక్కిసలాట జరిగినట్లు జరగడం బాధాకరమన్నారు. ఈ విషయంపై స్థానిక పరిపాలనను సంప్రదించి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భక్తులంతా క్షేమంగా ఉండాలని మాతా మానసాదేవిని ప్రార్థిస్తున్నానన్నారు.

# దేశంలోనే పేద రైతు వార్షిక ఆదాయం రూ.3గా ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ



**భోపాల్:** ఒక రైతు వార్షిక ఆదాయం కేవలం రూ.3. ఈ మేరకు ఇన్‌కమ్ సర్టిఫికెట్‌లో పేర్కొన్నారు. అధికారులు జారీ చేసిన ఈ ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అతడ్ని దేశంలోనే పేద రైతుగా నెటిజన్లు అభివర్ణించారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. సత్నా జిల్లా కోఠి తహసీల్ పరిధిలోని నయాగావ్ గ్రామానికి చెందిన 45 ఏళ్ల రాంస్వరూప్ రైతు. ఆదాయ ధృవీకరణ పత్రం కోసం అతడు దరఖాస్తు చేశాడు. జూలై 22న తహసీల్దార్ సౌరభ్ ద్వివేది సంతకంతో ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ అయ్యింది. రైతు రామ్‌స్వరూప్ వార్షిక ఆదాయాన్ని రూ.3గా ఇందులో పేర్కొన్నారు. ఈ సర్టిఫికెట్ ప్రకారం రాంస్వరూప్ నెలకు 25 పైసలు సంపాదిస్తున్నట్లు తెలుస్తున్నది కాగా, ఈ ఆదాయ వీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మండిపడింది. 'మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ పాలనలో, భారతదేశంలో అత్యంత పేద వ్యక్తిని మేం కనుగొన్నాం. వార్షిక ఆదాయం కేవలం రూ.3, ఇది షాకింగ్ కాదా? ప్రజలను పేదలుగా మార్చే లక్ష్యం? ఎందుకంటే ఇప్పుడు కుర్చీ కూడా కమీషన్ తింటున్నది' అని ఆరోపించింది. మరోవైపు ఈ ఇన్‌కమ్ సర్టిఫికెట్‌పై విమర్శలు రావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. 'క్లరికల్ ఎర్రర్' వల్ల ఇలా జరిగిందని వివరణ ఇచ్చారు. కొత్త ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జూలై 25న జారీ చేశారు. రాంస్వరూప్ వార్షిక ఆదాయం రూ.30,000గా అందులో పేర్కొన్నారు. అంటే ఆ రైతు నెల సంపాదన రూ.2,500కు పెరిగింది.

# కంబోడియా, థాయ్‌లాండ్ తక్షణం చర్చలు చేపట్టేందుకు రెడీ డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

**థాయ్‌లాండ్:** కంబోడియా దేశాధినేతలు కాల్పుల విరమణ చర్చలను తక్షణం ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నారని డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ప్రస్తుతం స్కాట్‌లాండ్ పర్యటనలో ఉన్న ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా ఈ పోస్టు పెట్టారు. కంబోడియా ప్రధాని హున్ మానెట్, థాయ్‌లాండ్ ఆపద్ధర్మ ప్రధాని ఫుంథామ్ వెయెయిచాయ్‌తో తాను వేర్వేరుగా సంప్రదింపులు జరిపినట్టు తెలిపారు. ఇరు దేశాల ఘర్షణ ఇలాగే కొనసాగితే అమెరికాతో వాణిజ్యావకాశాలు కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించినట్టు తెలిపారు. 'ఇరు దేశాలు తక్షణ కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నాయి. అమెరికాతో వాణిజ్య పరమైన చర్చలకు కూడా ఉత్సుకతతో ఉన్నాయి. కానీ వాళ్ల ఘర్షణ సద్దుమణిగే వరకూ వాణిజ్య చర్చలు సబబు కాదని మేము భావిస్తున్నాము. కాబట్టి, తక్షణ కాల్పుల విరమణకు ఇద్దరు రెడీ అయ్యారు. ఇరు దేశాలతో కలిసి పనిచేసే అవకాశం రావడం నాకు గర్వకారణం. అవి గొప్ప చరిత్ర, సంస్కృతి ఉన్న దేశాలు. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య శాంతి నెలకొని ఉండాలని కోరుకుంటున్నాను. ఇరు దేశాలతో వాణిజ్య



ఒప్పందాల కోసం ఎంతో ఉత్సుకతతో ఎదురు చూస్తున్నా' అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై థాయ్‌లాండ్ విదేశాంగ శాఖ ఆచితూచి స్పందించింది. ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపింది. కాల్పుల విరమణకు సూత్రప్రాయంగా మాత్రమే అంగీకరించినట్టు ఆపద్ధర్మ ప్రధాని పేర్కొన్నారు. కంబోడియా కూడా నిజాయతీగా వ్యవహరించాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇక ట్రంప్ ప్రతిపాదనను కంబోడియా ప్రధాని కూడా అంగీకరించినట్టు అక్కడి ప్రభుత్వ సన్నిహిత మీడియా రాసుకొచ్చింది. ఇరు దేశాల మధ్య 800 కిలోమీటర్ల సరిహద్దు విషయంలో అస్పష్టత తాజా ఘర్షణలకు దారి తీసింది. కొన్ని దశాబ్దాలుగా ఈ వివాదం కొనసాగుతోంది. ముఖ్యంగా రెండు పురాతన హిందూ దేవాలయాల విషయం వివాదాస్పదంగా మారింది. ఈ దేవాలయాలున్న ప్రాంతాన్ని ఇరు దేశాలు తమదిగా ప్రకటించుకున్నాయి. 2011లో జరిగిన ఘర్షణల్లో 20 మృతి చెందారు. మే నెలలో సరిహద్దు వద్ద జరిగిన కాల్పుల్లో ఓ కంబోడియా సైనికుడి మృతితో ఇరు దేశాల మధ్య వివాదం మళ్లీ మొదలైంది. చివరకు యుద్ధ వాతావరణానికి దారి తీసింది. ఈసారి సరిహద్దు వద్ద చెలరేగిన ఘర్షణల్లో 33 మంది కన్నుమూశారు. ఆయా ప్రాంతాల్లోని 1.68 లక్షల మందిని ఇరు దేశాల ప్రభుత్వాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
సోమవారం,
జూలై 28, 2025
కరీంనగర్



# ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

■ వన మహోత్సవంలో మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, జూలై 27 (తెలంగాణ పత్రిక)** :సమాజంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి తమ ఔన్నత్యాన్ని చాటుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ చెట్లను ఎక్కువ పెంచితే అంత మనకు రక్షణగా ఉంటాయని పచ్చదనం పరిశుభ్రత అనేది చెట్లను పెంచడం ద్వారానే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో విధిగా తులసి, జామ, నిమ్మకాయ, మునగా, కరివేపాకు చెట్లను తప్పనిసరిగా నాటాలని ఇవి ఆయుర్వేదిక మైనటువంటి చెట్లని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి అధికారులు పాల్గొన్నారు.

# రాళ్లవాగు వరద ఉధృతి లో పడి వ్యక్తి మృతి



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని కొబాల్ తాండాకు చెందిన, బానోత్ బాలు (వయసు: 50) అనే వ్యక్తి, తేది 26.07.2025 న మధ్యాహ్నం నుండి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. రాల్లవాగు వద్ద కాలుజారి వాగులో పడి మృతి చెందినట్టు గుర్తించగా, గ్రామస్తుల సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. మృతుని భార్య బానోత్ బుజ్జి ఫిర్యాదు మేరకు మృతుడు ప్రమాదవశాత్తు జారి పడినట్లు తెలిపారు. మృతదేహంపై పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లుగా గూడూరు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూలై 27** :బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి గ్రామంలో సేవాభారతి ఎల్సిహెచ్ గ్రీన్ ల్యాండ్స్ డా.ఈశ్వర్ చందర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి ఈరోజు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అదే విధంగా ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వైద్య శిబిరాలను నియోజకవర్గంలోని బస్తీలు , కాలనీలలో ఏర్పాటు చేయాలని ట్రస్ట్ వారిని కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెబ్బేరు పట్టణ కేంద్రంలోని బిజెపి క్యాంప్ ఆఫీస్ రోడ్'లో పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు

■ ట్రాన్స్ఫారం చుట్టూ మొలిచిన మొక్కలు పట్టించుకోని అధికారులు



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 27 :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో గల ప్రగతి నగర్ కాలనీలో పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు! సుభాష్ చౌరస్తా నుంచి బిజెపి క్యాంప్ వెళ్లే రోడ్డు మార్గంలో రెండు ట్రాన్స్ఫార్మర్లుకు ఈ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ మొక్కలు మొలసి ట్రాన్స్ఫార్మర్ కనిపించకుండా అల్లుకుపోయాయి, వర్షాలు వస్తే పాదరక్షకులకు కానీ ద్విచక్ర వాహన దారులకు ఆ రోడ్డు మార్గం లో వెళ్లడానికి భయపడుతున్నారు. అల్లుకుపోయిన చెత్త మొక్కల వలన షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంది అన్ని కాలని వాసులు భయభ్రాంతులకు గురి అవ్వుతున్నారు.

# వడ్డీ లేకుండా రుణాలు అందించడం అభినందనీయం ఎమ్మెల్యే చింత ప్రభాకర్




**సంగారెడ్డి జూలై 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ.మాణిక్యం** :సంగారెడ్డి పట్టణంలో పేద మధ్యతరగతి వ్యాపారులకు వడ్డీ లేకుండా లక్ష వరకు రుణం అందించడం అభినం దనీయ మని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి లోని ఆదివారం ఖద్మిత్ బ్యాంకు ఖాతా దారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా పేద వ్యాపారులకు అండగా ఉండడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి బ్యాంకులు వడ్డీ లేకుండా ఇచ్చేటి మధ్యతరగతి వ్యాపారులకు రక్షణ కవచంలా కాపాడతాయని ఇలాంటి బ్యాంకులను ప్రతి మండలాల్లో పెడితే బాగుంటుందని ఎమ్మెల్యే తెలపడం జరిగింది. వదిలికుండా వ్యాపారులకు లక్ష రూపాయల వరకు ఇవ్వడం అంటే ఇది చాలా గర్వము పడేలా ఉందని బ్యాంకు ఖాతాదారులు మేనేజర్లు అందరూ వ్యాపారులు అండగా ఉంటారని ఈ సమావేశంలో బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

# స్వామి కి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**(తెలంగాణ పత్రిక జులై 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)(** :ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ, పరిధిలోని జలగం నగర్ కి చెందిన స్వామి (60), అనారోగ్య సమస్యల కారణంగా ఈ రోజు ఉదయం తుదిశ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం జలగం నగర్ నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య,నాగయ్య,అబ్దుల్,శ్రీను,అజీజ్ పాషా,రామారావు,మదారు, కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు శంకుస్థాపనలకే పరిమితమా

■ మదద, మహమ్మదాపూర్ బి.టి రోడ్డు పనులు ప్రారంభించాలి

■ రోడ్డు పనులను పరిశీలించిన బిఆర్ఎస్ అధికార ప్రతినిధులు, ఐలేని మల్లికార్జున్ రెడ్డి, సుద్దాల చంద్రయ్య





**హుస్నాబాద్ జూలై 27 (తెలంగాణ పత్రిక)** :హుస్నాబాద్ నుండి మదద మహమ్మదాపూర్ మెయిన్ రోడ్డు ను కలిపే రోడ్డు పనులను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపనలకే పరిమితం చేశారని,పనులు మాత్రం ప్రారంభం కాలేదని బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, సుద్దాల చంద్రయ్యలు ఆరోపించారు. ఆదివారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారు రోడ్డును పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణికులు ప్రయాణం చేయాలంటే వర్షాకాలంలో ఇబ్బందికరంగా మారుతుందని రోడ్డు మొత్తం బురదమయమై గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.నెలలు గడుస్తున్నా రోడ్డు పనులు ఎందుకు ప్రారంభించలేకపోతున్నారో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తున్నామని ప్రచారానికే పరిమితం చేస్తున్నారని హంగులు ఆర్భాటాలు తప్ప వారు చేసింది ఏమీ లేదని ఎక్కడ పనులు అక్కడే శంకుస్థాపనలకే పరిమితం చేస్తున్నారని పనులు మాత్రం ప్రారంభమించడం లేదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ఇట్టి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి ప్రయాణికుల బాధలను ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల వికాస్ యాదవ్, భుక్య రాజు నాయక్,జేరిపోతుల సునీత, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**నంగునూరు, జులై 27(తెలంగాణ పత్రిక)**:నంగునూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది.1984-85 సంవత్సరంలో సిద్దిపేట జిల్లా నంగునూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఉన్నత పాఠశాలలో సమావేశమయ్యారు. నాలుగు దశాబ్దాల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి విచ్చేసిన తమ గురువులకు పూలు చల్లుతూ వేదిక వద్దకు తీసుకెళ్లారు. విద్యాబుద్ధులు చెప్పిన గురువులకు ఈ సందర్భంగా పాదపూజ నిర్వహించారు. తమకు చదువు చెప్పి మృతి చెందిన గురువుల చిత్ర పటాలకు నివాళులు అర్పించారు. తమతో పాటు చదువుకుని చనిపోయిన మిత్రులను గుర్తు చేసుకుని వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం గురువులు రొద్ద రామచంద్రారెడ్డి, గౌరీభట్ల నరసింహస్వామి, ఎల్లంకి రామచంద్రారెడ్డి, ఏర్వ రంగారెడ్డి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాతూరి శ్రీనివాసరెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, యాంసాని వెంకట సురేశ్ కుమార్, బొజ్జ సత్య నారాయణ, గాడిపల్లి రవీందర్ రెడ్డి, దేవులపల్లి పరశు రాములు, వల్లపూ రెడ్డి మల్లారెడ్డి, వెంకయ్యగారి ధర్మారెడ్డి, బూసిరెడ్డి నరోత్తమ రెడ్డి, కత్తుల మల్లారెడ్డి, పరకాల బాపు రెడ్డి, వీర గురువు, వల్లపురెడ్డి శ్రీలత, సి.రాధ, బెజగామ సత్య లక్ష్మీ, అరగొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## "బహుజన అలయ్ బలయ్" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి, జులై 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** :ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో కళాభారతి లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలోషబ్బీర్ ఆలీ మాట్లాడుతూ. భారత రాజ్యాంగ సంరక్షనే బహుజనుల పంతం. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న బిజెపి అహంకారాన్ని రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా అడ్డుకున్నాం.రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్ని తీసుకు రావాలనుకుంటున్న కలలు కలలుగానే మిగిలిపోతాయి.కంచె ఐలయ్య లాంటి మేధావులు ఈరోజు బయటకు వచ్చి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నారు కోరుకుంటున్నారు.దేశంలోనే మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలో నే 42% రిజర్వేషన్ అమలు మొదలు పెడుతున్నాం.స్థానిక ఎన్నికల్లో మనమందరం ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి సత్తా చాటండి.బహుజనులందరూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కామారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్న బహుజన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది.ఎస్సీ బీసీ ఎస్టీ మైనార్టీల హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ పెరియర్ రామస్వామి లాంటి మహనుభావుల ఆశయాలను కొనసాగిద్దాం.కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించి పెట్టిన హక్కులు రిజర్వేషన్లు నేడు ప్రమాదంలోకి నెట్టబడుతున్నాయి మన హక్కుల కోసం నిలబడి కొట్లాడవలిసిన అవసరం ఎంతైనా ఉంది. విద్య రాజకీయ సాంఘిక ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు బీసీ ఎస్టి ఎస్సి మైనార్టీల మైన మనమందరం ఒక్కటై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.

# కేపీ భావజాలానికి ఈ సంఘమే కరెక్ట్

■ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్

■ కలసికట్టుగా పోరాటమే లక్ష్యంగా టిడబ్ల్యూజేఎఫ్

■ షాద్‌నగర్‌లో టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ సమావేశం

■ 77 మంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకున్నారు

■ కేపీపై ప్రశంసల వర్షం సీనియర్ జర్నలిస్టులకు ఘన సత్కారం

■ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య, నేతలు చేసిన హుశారెత్తిన హామీలు










**షాద్‌నగర్, జూలై 27:తెలంగాణ పత్రిక** :"జర్నలిస్టులంతా కలిసి కదలాలి.. సమస్యలపై బలంగా పోరాడాలి.. జర్నలిస్టులకు న్యాయం జరగాలి" అని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండలం నాగులపల్లి శివారులోని స్వదేశీ కంట్రీ సైడ్ రిసార్ట్ లో ఆదివారం జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ పత్రికలు, ఛానళ్లకు చెందిన 77 మంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకుని సంఘంలో చేరారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్, జగన్, జిల్లా కార్యదర్శి సైదులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, రఘుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు. సభ్యత్వం తీసుకున్న అనంతరం పలువురు జర్నలిస్టులకు సభ్యత్వ పత్రాలు అందజేసి, సీనియర్ జర్నలిస్టులను ఘనంగా శాలువాలతో సత్కరించారు.

? పోరాటానికి సిద్ధమవుతున్నాం: సోమయ్య

గత ప్రభుత్వం పదేళ్లపాటు జర్నలిస్టులకు ఆశలు చూపించి విఫలమైందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తోందని సోమయ్య విమర్శించారు. "ఇప్పుడు మళ్లీ పోరాటం ప్రారంభించాల్సిన అవసరం ఏర్పడింది. యూనియన్లు జర్నలిస్టుల సమస్యలు పట్టించుకోవడం లేదు. ప్రతీ సమస్యపై రాష్ట్ర స్థాయిలో పోరాటాలకు సిద్ధమవ్వాలి" అని హుశారు ప్రకటించారు.? కేపీకి దక్కిన సన్మానం సరైన వేదిక టిడబ్ల్యూజేఎఫ్: విజయ్‌కుమార్"జర్నలిస్టు కేపీ బహుముఖ ప్రజ్ఞాశాలి.. రచయితగా, కవిగా, కళాకారుడిగా ఆయన పాత్ర మరువలేనిది" అని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్‌కుమార్ ప్రశంసించారు. "కేపీ భావజాలానికి టిడబ్ల్యూజేఎఫ్ సరైన వేదిక. ఆయన నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో సంఘం విస్తరించింది. అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు, ఇళ్లు, విద్యా సదుపాయాల కోసం సమిష్టిగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది" అని పేర్కొన్నారు.? జర్నలిజం ఎంతో పవిత్ర వృత్తి: మోహన్ రెడ్డి"జర్నలిస్టు వృత్తి రాజకీయాలకు అతీతం. ఇది సంపాదన కోసం చేయాల్సిన ఉద్యోగం కాదు.. సేవ కోసం చేసే వృత్తి" అని సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి అన్నారు. "ఈ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరు జాగ్రత్తగా మసులుకోవాలి. వృత్తి పరంగా ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొనాలి" అని సూచించారు. ఇతర పనులు చేసుకుంటూనే జర్నలిజాన్ని కొనసాగించాలన్నారు.పాల్గొన్న ప్రముఖులు:భవాని వేణు గోపాల్, టంగుటూరి సంజయ్ కుమార్ (ఆంధ్రజ్యోతి), సారాపు రమేష్ కుమార్ (ఆంధ్రప్రభ), జర్నలిస్టు కేపీ (వార్త), మన్సూర్ అలీ ఖాన్ (సీయాసత్), రంగనాథ్ (ఈనాడు), చంద్రశేఖర్ (టీ న్యూస్), ఖాజా పాషా (జీ తెలుగు), మచ్చేందర్ (బిఆర్కే), బొబ్బిలి ప్రవీణ్, లక్కాకుల రమేష్, రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి, రమణ గౌడ్, దర్శనం శంకర్, ఎస్పీ బాలు, బూర్గుల రమేష్, రాజమోని రవీందర్ గౌడ్, దిశ ఆర్కే, మసలీయుద్దీన్, అశోక్, ఖాజా షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# బీబీపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కామారెడ్డి ,జులై 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** :కామారెడ్డి జిల్లాబీబీపేట మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల, నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం బీబీపేట పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2000 విద్య సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 సంవత్సరాల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాశీనాథ్ శర్మ, మాధవ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, విజయ్ కుమార్, సుతారి అంజయ్య, తుమ్మ రామచంద్రం, ఎదుల్ల ఇంద్రసేనా రెడ్డి, కిష్ట రెడ్డి, ఆనందరావు, విశ్వమోహన్, ఎల్లము, రమేష్ శర్మలు పాల్గొన్నారు.



# అమ్మ తనాన్ని అంగటిలో సరుకుగా మార్చిన సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్ గలీజ్ డాక్టర్ నమ్రత

- అసలు సరోగసి జరగలేదు డిసిపి సాధన రష్మీ పెరుమల్
- డాక్టర్ నమ్రత చైల్డ్ ట్రాఫిక్ కింగ్ చేస్తున్న వెల్లడించిన డిసిపి
- సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాకం బట్టబయలైంది డి ఎం హెచ్ ఓ వెంకట్..






**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 27తెలంగాణ పత్రిక** :సికింద్రాబాద్ ఉత్తర మండలం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్తర మండల డిసిపి సాధన రష్మీ పెరుమల్, హైదరాబాదు డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట్, గోపాలపురం ఏసిపి పి.సుబ్బయ్య,మారేడ్ పల్లి ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేష్,గోపాల్ పురం డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కౌశిక్,బోయిన్ పల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎస్.సర్దార్ నాయక్, బేగంపేట డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తర మండల డిసిపి సాధన రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ.సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పై రైడ్ చేశాం.గోపాలపురం లో ఓ జంట ఇచ్చిన కేసు పై దర్యాప్తు చేశాం.ఆన్లైన్ లో సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ గురించి తెలుసుకుని.. ఓ జంట అప్రోచ్ అయ్యారు.సరిగసి పద్ధతిలో పిల్లలు పట్టించేందుకు 30 లక్షలు అవుతాయని డాక్టర్ నమ్రత చెప్పారు.విజయవాడ వెళ్ళి అక్కడ శ్యాంపిల్ ఇచ్చారు.సరిగసి కోసం అద్దె గర్భం మోసే మహిళ దొరికింది,కొన్ని నెలల తర్వాత బాబు పుట్టాడు అని ఆ జంట కి అన్ని డాక్టర్ నమ్రత చెప్పారు అని డిసిపి తెలియజేశారు.సిజేరియన్ ద్వారా డెలివరీ అయ్యిందని,మరో 10 లక్షలు అదనంగా అయ్యిందని చెప్పింది.ఈ డబ్బు కూడా ఇచ్చారు.కొన్ని నెలల తర్వాత బాబు పోలికలు అనుమానాస్పదంగా అనిపించాయి,డిఎన్ఏ టెస్ట్ చేయాలని అడిగారు.ఇందుకు డాక్టర్ నమ్రత నిరాకరించింది అని ఆమె తెలిపారు.ఢిల్లీ లో డిఎన్ఏ టెస్ట్ చేయించారు.మరొకరి డిఎన్ఏ గా తేలింది,దీంతో డాక్టర్ నమ్రత ను నిలదీశారు.దంపతులపై నమ్రత బెదిరింపులకు పాల్పడింది.తన కొడుకులు జయంత్ కుమార్ అడ్వకేట్ గా ఉన్నాడు, ఎవరైనా బాధితులు వస్తే, కోర్టులు కేసుల పేరుతో ఉల్టా బెదిరిస్తున్నారు అన్ని డిసిపి తెలియజేశారు.వేరే మహిళ కి పుట్టిన బిడ్డ ను తీసుకొచ్చి, సరోగసి ద్వారా మీకు పుట్టిన బిడ్డ అని నమ్మించారు.ఢిల్లీ కి చెందిన ఓ గర్భిణి ని ఫ్లైట్ లో వైజాగ్ తీసుకొచ్చారు.అక్కడ డెలివరీ చేశారు.ఈమె కి పుట్టిన బిడ్డ ను వాళ్లకు ఇచ్చినందుకు 90 వేలు ఇచ్చారు..
డాక్టర్ నమ్రత పై రెండు రాష్ట్రాల్లో 10 కి పైగా కేసులు ఉన్నాయి.ఇప్పటివరకు పదిమందిపై కేసులు నమోదు కాగా, ఏడుగురిని అరెస్టు చేసినట్టు డిసిపి తెలియజేశారు.ఐవిఎఫ్ ఫెయిల్యూర్, సరోగసి లో అక్రమాలు వంటి కేసులు నమ్రత పై ఉన్నాయి అన్ని ఉత్తర మండలం డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ తెలియజేశారు.ఈ సందర్భంగాఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి మాట్లాడుతూ సృష్టి సెంటర్ పై రైడ్ లో మేము కూడా పాల్గొన్నాం.2020 లోనే వాళ్ళ అనుమతులు క్లోజ్ అయ్యాయి.మేము హాస్పిటల్ మూసేస్తున్నాం అని చెప్పారు. వాళ్లకి క్లోజింగ్ సర్టిఫికెట్ కూడా ఇచ్చాం కానీ అక్రమంగా టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నడుపుతున్నారు.సెంటర్ లో థియేటర్ గుర్తించాం.తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సర్టిఫికెట్ ఎక్స్పైరీ అయినా కూడా అక్రమంగా హాస్పిటల్ నడుపుతోంది.అనస్థీషియా ల్యాబ్ ఉంది.. బెడ్స్ ఉన్నాయి.7 రకాల అనాలసిస్ చేసే ఎక్విప్మెంట్ ఉంది,డస్ట్ బిన్ చెక్ చేస్తే.. రెగ్యులర్ ప్రాసెస్ చేస్తున్నట్లు ఆధారాలు సేకరించాం అన్ని డాక్టర్ వెంకట్ తెలియజేశారు.ఈ సమావేశంలో సబ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ,మాధవి,జ్ఞానదీప్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

# రాయపోల్ లో కన్నుల పండగగా నాభిశిల (బొడ్రాయి) తృతీయ వార్షికోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం జూలై 27 (తెలంగాణ పత్రిక):-**ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో నాభిశిల (బొడ్రాయి) మూడవ వార్షికోత్సవం,బోనాలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరైయ్యారు.అయన ముందుగా గ్రామంలో గ్రామ పంచాయతీ ముందు కొలువైన సీతల దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాయపోల్ గ్రామంలో గత మూడు సంవత్సరాలనుండి నాభిశిల (బొడ్రాయి) పండుగను నిర్వహిస్తున్నారు.కాగా ఈ పండుగ సందర్భంగా గ్రామంలోకి వివిధ గ్రామాల నుంచి బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.సీతల దేవి అమ్మవారికి,మైసమ్మ,పోచమ్మ అమ్మవార్ల బోనాలను మహిళలు ఎంతో చక్కగా ముస్తాబు చేసి,సంప్రదాయ దుస్తులు ధరించి డప్పు దరువులతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో గడ్డన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడు మంకాల దాసు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదాల శ్రీనివాస్ రెడ్డి,పిట్టల శేఖర్,మూర్తి జంగారెడ్డి,రాములు,ప్రభాకర్ రెడ్డి,రాసురి శ్రీశైలం,బుయ్య శివశంకర్,ఆర్కె ప్రవీణ్,దోర్నాల శేఖర్,సికిందర్ రెడ్డి,టోనీ,శ్యామ్లాల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తూ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

- 200 గ్రాముల నిషేధిత గంజాయి స్వాధీనం

**అనంతగిరి : జూలై 27** :అనంతగిరి మండలం తమ్మర బండ పాలెం గ్రామ శివారులో జనని పెట్రోల్ బంక్ సమీపాన గల కనగాల వెంకటరామయ్య వెంచర్ నందు వ్యక్తి గంజాయి సేవిస్తూ విక్రయిస్తున్నాడని సమాచారం రాగా ఎస్సై నవీన్ కుమార్ తన సిబ్బందితో అక్కడికి వెళ్ళగా నిందితుని పట్టుకొని విచారించగా తమ్మరబండ పాలెం గ్రామం షేక్ వేనాజ్ పాషా తండ్రి చాంద్ నిందితుడు ప్రస్తుతం కోదాడ నందు తండ్రి యొక్క వెల్డింగ్ షాప్ లో పనిచేస్తుంటాడని. గత సంవత్సరంలో నిందితునిపై కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఒక గంజాయి కేసు ఉన్నట్లు తెలిపారు. నిందితుడు ఒరిస్సా రాష్ట్రంలోని పూరి సమీపంలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తుల నుండి తీసుకువచ్చి కొనుగోలు చేస్తూ సేవిస్తూ ఉంటాడని. నిందితుడి వద్ద నుంచి 200 గ్రాముల నిషేధిత గంజాయిని స్వాధీనం. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని కోదాడ రూరల్ సిఐ జి. రజిత రెడ్డి, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

# రోడ్లపై వ్యాపారస్తులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- ట్రాఫిక్ రూల్స్ అధిగమిస్తే కఠిన చర్యలు
- రవీంద్ర నాయక్ ఎస్ఐ



**నేరేడుచర్ల : జూలై 27 తెలంగాణ పత్రిక** :నేరేడుచర్ల పట్టణం లో నీ జానపహాడ్ రోడ్లోలగల తోపుడు బండ్లు, ఆటో లు వారికి హెచ్చరించడం జరిగింది . రోడ్ ఎక్కువ భాగం మధ్యలోనికి వచ్చి ట్రాఫిక్ కూ అంతరాయం కల్గిస్తున్నారు వీరందరికి అవగాహనా కల్గించి వీనని యెడల అధికామొత్తం లో చాలానా విధించడం, కేసు రిజిస్టర్ చేయడం జరుగుతుంది కావున షాప్ యాజమానులు సహకరించవలసిందిగా కోరుతూ ప్రతి వక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్ ప్రమాదాలు నివారణకు భాగస్వాయులు కావాలనీ కోరుచున్నాను.

# కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పీజీ కళాశాల నిర్మించాలి

- కొత్తగూడెం జిల్లాను ఉన్నత విద్య కేంద్రంగా అభివృద్ధి పరచాలి
- ఆకునూరి సుప్రియ సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు



**కొత్తగూడెం జులై 27 ఆర్ సి (తెలంగాణ పత్రిక)** :పారిశ్రామిక కేంద్రమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎంతో చరిత్ర ఉందని ఈ ప్రాంతం భారతదేశానికి విలువైన ప్రాంతంగా కీర్తించబడుతున్నదనిఈ ప్రాంతంలో ఎక్కువ శాతం గిరిజనులు ఉన్నప్పటికీ పరిశ్రమలలో పనిచేయడానికి గిరిజనేతరులు కూడా జీవనం కొనసాగిస్తున్నారని ఖనిజ, జల, సంపదలకు నిలయం అవటమే కాక పర్యటక కేంద్రంగా కూడా కీర్తించబడుతున్నదని ఉమ్మడి ఖమ్మం జిల్లా గా ఉన్నప్పుడుసుమారు 60 సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో రామచంద్ర డిగ్రీ కళాశాల, ఐటిఐ, పాలిటెక్నిక్, మైనింగ్ ఇన్స్టిట్యూట్ కూడా ఈ ప్రాంతంలో కొత్తగూడెం కేంద్రంగా రామవరం లో ఉండేది నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లాకే తలమానిగం ఈ రామచంద్ర డిగ్రీ కాలేజ్ ఇతర జిల్లాల నుండి కూడా ఈ కాలేజీలో డిగ్రీలు పూర్తిచేసుకుని వెళ్లేవారు ముఖ్యంగా ఈ కాలేజీలో ఈనాటి రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నాటి రాజకీయ నేతలు జలగం ప్రసాదరావు సాంబానీ చంద్రశేఖర రావు లాంటివారు ఈ ప్రాంతంలోనే వారి విద్యాభ్యాసం పూర్తి చేశారు, అలాంటి కొత్తగూడెం ప్రాంతంలోఉన్నత విద్య కేంద్రాలు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఆకునూరి సుప్రియ ఖమ్మం పార్లమెంటు సభ్యులురామసహాయం రఘురామ్ రెడ్డి కి,ఈరోజు కొత్తగూడెంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది, దాని సారాంశంభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రధానంగా గిరిజన మరియు అణగారిన వర్గాల జనాభా అధికంగా ఉన్నారని, ఈ వెనుకబడిన వర్గాల అభివృద్ధి అత్యంత ముఖ్యమని ఆకునూరి సుప్రియ ఆ లేఖలో తెలియచేశారు, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో, గిరిజన జిల్లాల అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతోంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో హ్యుమానిటీస్, సైన్సెస్, మేనేజ్మెంట్ మరియు కామర్స్ కోర్సులను అందించే ప్రభుత్వ పీజీ కళాశాల, 5 సంవత్సరాల బీఏ ఎల్ఎల్బీ మరియు 3 సంవత్సరాల ఎల్ఎల్బీతో లా కళాశాల, అలాగే బీపీఎడ్ కళాశాల స్థాపించాల్సిన అవసరం ఉందని ఆకునూరి సుప్రియ తెలియజేశారు, ఇది అణగారిన వర్గాల, గిరిజన సమూహాల మరియు వెనుకబడిన వర్గాల సాధికారతకు ఎంతగానో దోహదపడుతుంది. న్యాయ విద్య ఈ వర్గాలకు భారత రాజ్యాంగం ప్రకారం వారి హక్కులు మరియు విశేషాలను తెలుసుకోవడానికి అవగాహన కల్పిస్తుంది మరియు న్యాయ నిపుణులను తయారు చేస్తుంది. మేనేజ్మెంట్ విద్య వ్యవస్థాపకులను అభివృద్ధి చేస్తుంది. శారీరక విద్య ఉపాధ్యాయులను తయారు చేస్తుంది, ఇది క్రీడా సంస్కృతిని పెంపొందిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు సాధారణంగా మంచి శారీరక దారుఢ్యంతో ఉంటారు మరియు క్రీడలు, అథ్లెటిక్స్‌కు అనుకూలంగా ఉంటారు.పై కారణాలను దృష్టిలో ఉంచుకొని, కొత్తగూడెంలో ప్రభుత్వ పీజీ, లా మరియు బీపీఎడ్ కళాశాలల స్థాపన జరిపించాలని ఆకునూరి సుప్రియ విజ్ఞప్తి చేశారువినతి పత్రం స్వీకరించిన పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి సానుకూలంగా స్పందించి కొత్తగూడెం జిల్లాను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు,

# జాతీయ పతాకం ఆవిష్కరణ



**మందమర్రి టౌన్ జులై 27 (తెలంగాణ పత్రిక)** :ప్రతి నెల చివరి ఆదివారం రోజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుందని కాంగ్రెస్ సేవాదళ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు హాఫీజ్ ఊరు రెహమాన్ పేర్కొన్నారు. జాతీయత భావాన్ని పెంపొందించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా కలిసి ఉండేందుకు ఈ పతాక ఆవిష్కరణ దోహద పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ మందమర్రి పట్టణ అధ్యక్షులు సొత్తుకు ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఆలం శంకర్, ప్రధాన కార్యదర్శి పాషా, మండల నాయకులు నాంపల్లి వేణు,నిజాం, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలి

- పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి
- రాష్ట్ర కళాకారుల సకల పరిరక్షణ జాక్ రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ దేశ్పాండే




**హుస్నాబాద్, జులై 27 (తెలంగాణ పత్రిక:** హుస్నాబాద్ పట్టణంలో శ్రీ సిద్దార్థ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర సకల కళల పరిరక్షణ జాక్ రాష్ట్ర కమిటీ సభ్యులు వలస సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా, సిద్దిపేట జిల్లా కళాకారుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సకల కళల పరిరక్షణ జాక్ రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ దేశ్పాండే కళాకారుల నుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధ కళాకారులకు పెన్షన్ మంజూరి చేయాలని వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్నీ కోరారు కలలను నమ్ముకొని కళాకారులు జీవనం సాగిస్తున్నారు వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు ఉచిత బస్సు సౌకర్యం హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు సకల కళాకారులను ప్రచారం కోసం వాడుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సమావేశం అంతరం మురళీధర్ దేశ్పాండే కి ,వలస సుభాష్ చంద్రబోస్ కి కళాకారులు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాకారులు పాడిన పాటలు అలరించాయి ఈ సమావేశంలో గవ్వ కమలమ్మ ట్రస్టు అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి ,కార్యక్రమ ఇంచార్జ్ వేముల వీరస్వామి ,వడ్డేపల్లి మల్లేశం ,జనజాగృతి కళాసమితి అధ్యక్షులు ముక్కెర సంపత్, కళ్యాం లక్ష్మణ్,కొమురయ్యా మహేం దర్ నేత ,కస్పాజు సంజీవచారి ,చంద్రమౌళి , దేవరాజ్,సకల కళల కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్య



**సంగారెడ్డి జూలై 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం** :సంగారెడ్డి లోని తారా డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో ఉదయం గ్రామ పాలన అధికారి మరియు లైసెన్స్ సర్వేయర్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదివారం పరిశీలించారు. జిపిఓ పరీక్షకు 77 మంది 62 మంది సర్వే లైసెన్స్ పరీక్షకు 160 మందికి 129 మంది హాజరైనట్టు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి పాల్గొన్నారు.

# దళితుల గురించి మాట్లాడే హక్కు బిఆర్ఎస్ కు లేదు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు,తోట దేవి ప్రసన్న



**కొత్తగూడెం ఆర్ సి జూలై 27 (తెలంగాణ పత్రిక )** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం :- దళిత వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అటువంటి వారికి దళితుల గురించి మాట్లాడే హక్కు లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతు దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తాం అని దగా చేసింది మీరు కాదా..? అని ప్రశ్నించిన ఆమె దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మాట ఇచ్చి తప్పింది ఎవరో అందరికి తెలుసని, దళితబంధును పక్కదారి పట్టించి లబ్ధిదారుల పేరిట డబ్బులు నొక్కేసిన విషయాన్నీ ప్రజలు మర్చిపోలేదన్నారు. కేటీఆర్ ఇలాకాలో దళితులను నిర్బందించి కొట్టించిన చరిత్ర కేటీఆర్ మర్చిపోయిన తెలంగాణ ప్రజలు మర్చిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డి హైమావతి, జోగు రమాదేవి, నునావత్ భవాని, గుండా అరుణ, కోరి విద్య తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ వాగు బ్రిడ్జి ని సందర్శించిన కలెక్టర్

**కామారెడ్డి, జూలై 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** :కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోనిగంగమ్మ వాగులో నిన్న నీటి ప్రవాహం ప్రమాదకరంగా పెరగడంతో రహదారి రోడ్డు భవనాల శాఖ అధికారులు వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారిని తాత్కాలికంగా మూసివేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఆదివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గంగమ్మ వాగు ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. నూతనంగా నిర్మించిన వంతెనకు వెంటనే అప్రోచ్ రోడ్లు నిర్మించాలంటూ రోడ్డు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. అధికార యంత్రాంగం వేగంగా స్పందించి అప్రోచ్ నిర్మాణం పూర్తిచేసింది.ఇక, ఈ సమస్య పరిష్కారానికి సంబంధించి స్థానిక ఎమ్మెల్యే కూడా సంబంధిత అధికారులకు తగు సూచనలు చేసారు.ప్రస్తుతం వాహనాలు కొత్త వంతెన మీదుగా సురక్షితంగా సాగుతున్నాయి.ప్రభుత్వ యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధుల చొరవతో తక్షణ స్పందన సాధ్యమవడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# దండు మారమ్మ తల్లిని దర్శించుకున్న గజ్జల నగేష్,మాజీ బోర్డు సభ్యురాలు అనితా ప్రభాకర్

- పాల్గొన్న బిఆర్ఎస్ నేత సాయి కిరణ్



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 27తెలంగాణ పత్రిక** :శ్రావణ మాసంబోనాల జాతర లో భాగంగా ఆది వారం బాలంరాయి లోని శ్రీదేవి శ్రీ దండు మారమ్మ తల్లి ఆలయంలో బోనాలు జాతరలో సందర్భంగా మాజీ బోర్డు సభ్యురాలు అనితా ప్రభాకర్, సాయి కిరణ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మాజీ చైర్మన్ గజ్జెల నగేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యురాలు అనితా ప్రభాకర్, సాయి కిరణ్,శివ యాదవ్ ,ప్రశాంత్, సంతు, గణేష్,దిల్ రాజు, సేను,సన్నీ,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం జూలై 27 (తెలంగాణ పత్రిక):-**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్లలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగిన పోచమ్మ అమ్మవారికి మంచాల మండల మాజీ జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా మర్రి నిత్య నిరంజన్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ గ్రామ దేవత పోచమ్మ అమ్మవారి చల్లని దీవెనలతో ప్రజలందరూ పాడి పంటలతో,అష్టైశ్వర్యాలతో,సుభిక్షంగా సుఖశాంతులతో ఉండాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆదిభట్ల గ్రామ ప్రజలు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో రోడ్లు అద్వాన్నంగా మారుతున్నాయి పట్టించుకునే నాధుడే లేడు



**సంగారెడ్డి జూలై 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం** :సంగారెడ్డి పట్టణంలో గుంతలు పడి బురదమయం అయిన రోడ్లు గత 15 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రోడ్లు ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు. సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 12వ వార్డు ప్రగతి నగర్ ఒడియా థర్డ్ వెంచర్ నుండి ద్వారకా నగర్ వెళ్లే రోడ్డు గుంతలమయమయ్యాయి, రాకపోకలకు ఇబ్బందిగా మారిందని రాత్రి వేళల్లో వాహనదారులు గుంతలలో పడి ప్రమాదాలు గురై గాయాల పాలవు తున్నారని, మా కాలనీలో కఠిన ఇండ్లకు భవన నిర్మాణ అనుమతుల కోసం లక్షల రూపాయలు ఫీజులు కట్టి నిర్మించుకుంటే మా కాలనీలో కనీస రోడ్డు వసతి కూడా అభివృద్ధికి జరగడం లేదని
ఇలాంటి అప్పుడు ప్రభుత్వం, జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే ప్రగతి నగర్ నుండి ద్వారకా నగర్ వెళ్లే రోడ్డును అభివృద్ధి పరచాలని స్థానిక కాలనీ సంక్షేమ సంఘం నాయకులు స్వామి, ఈరా నాయక్ రాజు తదితరులు కోరారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
సోమవారం, జూలై 28, 2025
కరీంనగర్



# సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

- పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పట్టణంలో స్కూటీపై స్పెషల్ డ్రైవ్
- శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి





**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 27:** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్కూటీ పై ప్రయాణిస్తూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట పారిశుధ్య సిబ్బంది నిర్వహించే శానిటేషన్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.వర్షాకాలం పట్టణంలో శుభ్రతను మెరుగుపరిచేందుకు పారిశుధ్య కార్మికులు చెత్త తొలగింపు,వ్యర్థాల నిర్వహణపై చర్యలు చేపట్టా లన్నారు. మురుగు కాలువలు శుభ్రంగా ఉంచి దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు.రహదారులకు ఇరువైపులా,ప్రభుత్వ కార్యాలయాలు, స్కూల్స్, హాస్పిటళ్ల ఆవరణల్లో పిచ్చి మొక్కలు తొలగించి బ్లీచింగ్ చల్లాలన్నారు విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు.పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించి..పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ మిర్యాలగూడ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన కోరారు.

# ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని తీసుకురావడమే ప్రజాపాలన

- బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



**యాచారం జులై 27 (తెలంగాణ పత్రిక ):-** ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని తీసుకురావడమే ప్రజాపాలన ఉద్దేశమని బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన కొత్త రేషన్ కార్డుల పథకం పేద ప్రజలకు పెద్ద సహాయం అవుతుంది అన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రామాల వరకు తీసుకువెళ్లే క్రమంలో స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కృషి అభినందనీయం అని,ప్రజలకు అండగా నిలిచినందుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల ప్రజల తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రారంభించిన కొత్త రేషన్ కార్డుల కార్యక్రమాన్ని హృదయపూర్వకంగా ప్రజలు అభినందిస్తున్నారని,పేదలు,అర్హులైన కుటుంబాలకు సకాలంలో నిత్యావసరాలు అందించేందుకు ఇది ఎంతో ముఖ్యమైన అడుగు అని కొనియాడారు.ఆధునిక డిజిటల్ టెక్నాలజీ ద్వారా పారదర్శకంగా,వేగవంతంగా కార్డుల పంపిణీ చేయడం సమాజానికి ఎంతో మేలు చేకూరుస్తుందని,ఈ కార్యక్రమం పేదలకు భరోసా,భవిష్యత్తుకు బలమైన అండగా నిలుస్తుందని ప్రజలు నమ్ముతున్నారని,ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వం,సంబంధిత అధికారులను ప్రజలు ప్రశంసిస్తున్నారని అన్నారు.మండలంలో

ఇంకా ఎవరైనా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునే వాళ్ళు ఉంటే ఇది ఒక సువర్ణావకాశం అని వెంటనే స్థానికంగా ఉన్న మీ సేవ కేంద్రం వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని బిళ్ళ కంటి శేఖర్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ నూతన కార్యవర్గ ఎన్నిక



**నేరేడుచర్ల: జూలై 27 ( తెలంగాణ పత్రిక) :** నేరేడుచర్ల మండలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక జరగటం జరిగింది అధ్యక్షులుగా మచ్చ రవి ప్రధాన కార్యదర్శిగా శివకోటి నరసింహచారి కోశాధికారిగా నీల సందీప్ ఉపాధ్యక్షులు బెంజిమెన్ వింజమూరు శంకర్ ఎస్కే లతీఫ్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సలహాదారులు వుద్దుజుశ్రీనివాసచారి గౌరవ అధ్యక్షులు చందమల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు మాజీ అధ్యక్షులు వింజమూరి వెంకటేశ్వర్లు మధుబాబు సురేషు సతీషు అవేజు తదితరు ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది.

# మైనర్లకూ పాన్ కార్డు ఇస్తారని తెలుసా.. ఎలా అప్లై చేసుకోవాలంటే..




పాన్ కార్డు అంటే కేవలం పెద్దలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఇది పిల్లలకూ కీలకమే. ఆర్థిక వ్యవహారాల్లో అడ్డంకులు లేకుండా ఉండేందుకు పాన్ కార్డు అవసరం. పిల్లల భవిష్యత్తు కోసం మంచి ప్రణాళికకు పాన్ కార్డు అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం ప్రకారం, మైనర్లూ పాన్ కార్డు పొందొచ్చు.సాధారణంగా పిల్లల ఆదాయాన్ని ఇన్‌కమ్ ట్యాక్స్ పరంగా చాలా సందర్భాల్లో పెద్దల ఆదాయంలో కలిపి చూపించినప్పటికీ కొన్ని సార్లు పిల్లల పాన్ కార్డులు కూడా అక్కరకు వస్తాయి. మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, ఇతర పెట్టుబడి సాధనాల్లో పిల్లలను నామినీగా చేర్చాలనుకుంటే పాన్ కార్డు అవసరం. నటన, స్పోర్ట్స్, ఇతర వ్యాపకాల ద్వారా పిల్లలకు ఆదాయం వస్తుంటే ట్యాక్స్ మేనేజ్‌మెంట్ కోసం పాన్ కార్డు తప్పనిసరి. కొన్ని రకాల స్కాలర్‌షిప్ అభ్యర్థులకు పాన్ కార్డు తప్పనిసరి.ఇక 18 ఏళ్ల లోపు ఉన్న వారి కోసం పాన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే కొన్ని డాక్యుమెంట్స్ రెడీ చేసుకోవాలి. పిల్లల తల్లిదండ్రులు లేదా సంరక్షకుల అడ్రస్ ప్రూఫ్, గుర్తింపు కార్డు, చిన్నారి అడ్రస్ ప్రూఫ్, గుర్తింపు కార్డు ఉండాలి. అప్లికేషన్‌లో రాసిన వివరాలకు ఈ డాక్యుమెంట్స్‌లోని వివరాలకు మధ్య ఎలాంటి తేడా ఉండకూడదు.ఇక మైనర్‌ల పాన్ కార్డు దరఖాస్తు కోసం ఎన్‌ఎస్‌డీఎల్ వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఇందులో 'కొత్త పాన్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి.

# దీర్ఘకాలిక ఇన్వెస్ట్‌మెంట్ కోసం చూస్తున్నారా..



ఆర్థిక స్థిరత్వం కోసం స్మార్ట్‌గా పెట్టుబడులు పెట్టాలి. ఇలాంటి పెట్టుబడి సాధనాల కోసం వెతికే భారతీయుల ముందు పలు ఆప్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ తీసుకునే ధైర్యం, చేతిలో ఉన్న డబ్బు తదితరాల ఆధారం వీటిలో పెట్టుబడులు పెడితే భవిష్యత్తుకు భరోసా లభిస్తుంది. మరి నిపుణులు చెప్పే దాని ప్రకారం, భారత్‌లో టాప్ 10 పెట్టుబడి సాధనాలు ఏవో ఈ కథనంలో చూద్దాం.విశ్వసనీయ పెట్టుబడి సాధనాల్లో బంగారం ఎప్పుడూ ముందువరుసలోనే ఉంటుంది. నగలు, గోల్డ్ కాయిన్స్‌తో పాటు గోల్డ్ ఈటీఎఫ్స్, సోవరిన్ గోల్డ్ బాండ్స్ వంటి వాటిపై పెట్టుబడులతో మంచి రాబడి పక్కా. దీర్ఘకాలంలో బంగారం విలువ పెరిగేదే కానీ తరిగేది కాదని నిపుణులు చెబుతున్నారు.అటు బీమా, ఇటు పొదుపు పథకం లాభాలను ఏకకాలంలో అందించే అనేక పాలసీలను ఎల్‌ఐసీ అందిస్తోంది. పాలసీ మెచ్యూరిటీతో వచ్చే బెనిఫిట్స్‌తో పాటు విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ఇవి ఆర్థిక రక్షణను ఇస్తాయి. వీటిపై పెట్టుబడులకు సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపు కూడా ఉంటుంది.

# స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ కసరత్తు

- ఎన్నికల బరిలోకి కొత్త తరహా యువ నాయకుడు
- పార్టీ ఓటమితో భయంతో కొత్తవారికి అవకాశం
- ఇప్పటికే రహస్యంగా మంత్రులతో సమావేశాలు






**అశ్వారావుపేట జూలై 27 తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల గడియలు ఆసన్నమయ్యే కొద్దీ నాయకుల్లో అలజడ మొదలవుతుంది. గత బిఆర్ఎస్ పార్టీ నుండి వలస వచ్చి ఆధిపత్యం చాలా ఇస్తున్న వారిపై ఓటర్లు సహనం వ్యక్తం చేయటంతో పార్టీ కొత్త నాయకులకు అవకాశం కల్పిస్తామని చెబుతూనే స్థానిక ఎన్నికల్లో గెలుపు కష్టమేనని కొత్త యువ నాయకులు కోసం పార్టీ శ్రేణులు అన్వేషణ మొదలు పెట్టారని తెలుస్తుంది. ఇప్పటికే కొందరు నాయకులు గత కొద్ది రోజుల క్రితం రహస్యంగా మంత్రి పర్యటనలో సమావేశాలు ఏర్పడి పోటీలకు సిద్ధంగా ఉన్నామని ఎంత బడ్జెట్ అయినా మేము చూసుకుంటామని మాకు కాంగ్రెస్ పార్టీ సహకారాల అందించాలంటూ రెవెన్యూ శాఖ మంత్రికి పరిచయాలు సైతం చేసినట్లు విశ్వసనీయ సమాచారాలు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణం కొత్తగా మున్సిపాలిటీ కావడంతో చైర్మన్ పదవి కోసం స్థానికులు మగ్గుచూపుకు పోవడం ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ గెలిచి 19 నెలలు కావస్తున్న అనేక సంక్షేమ పథకాలు కానీ పార్టీ కార్యక్రమాలు కానీ పట్టణమే కాకుండా మండలంలోని ఉన్న గ్రామాలలో సైతం తమ అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే న్యాయ నిర్ణయాలు చేయటంతో ప్రజలు సహనానికి గురికావడం జరిగినట్లు తెలుస్తుంది. అంతేకాక అధికార పార్టీతో పాటు సిపిఐ, సిపిఎం, బిజెపి, టిడిపి, జనసేన. వంటి పార్టీ ప్రధాన శ్రేణులు సైతం తమ సత్తా చూపించుకోవటం కోసం ఇప్పటికే భారీ స్థాయిలో నాయకుల ఎన్నికల కసరత్తులు కొనసాగిస్తున్నాయి. అధికార పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రస్తుతం ఉన్న నాయకులను కంటే కొత్త వ్యక్తులను రంగంలోకి దింపితే కొంత ఫలితాలు చూసిస్తాయని కొత్త వ్యూహాలు రచిస్తున్నాయి. దీనికి కారణం కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు వ్యక్తులు తమ సోలాభం కోసం కార్యక్రమాలను కొనసాగించుకోవడం అధికారులను తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవడంతో సామాన్య ప్రజలకు అధికార పార్టీ వల్ల న్యాయం జరిగే పరిస్థితి కనిపించకపోవడంతో ఓటర్లు అసహనంగా వ్యక్తం చేస్తున్నారని దీనివల్ల స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కొత్తవారిని బిరులో నిలబెట్టి వారి చేత మున్సిపాలిటీ చైర్మన్ పదవిని దక్కించుకునే విధంగా కొత్త పొంతలు తొక్కుతున్నారని తేటతెల్లమవుతుంది. ఏది ఏమన్నా అధికార పార్టీ పాత కార్యకర్తలు కంటే కొత్త సభ్యులు ముఖ్యమని వారి ద్వారా పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు పోతాయని పాతవారిని బిరులో దింపితే ఓటమిపాలవుతారని గ్రహించిన కొందరు మంత్రి చర్యలకు సూచనలు సలహాలు సైతం తెలియజేసినట్లు విశసనీయ సమాచారం ఏది ఏమైనా అశ్వారావుపేట మున్సిపాలిటీ చైర్మన్ పదవి అధికార పార్టీ కీ ఒక సవాల్ గా మారిందని తెలుస్తుంది. ఏది ఏమైనా అధికార పార్టీ నాయకులు పేట ఎన్నికలపై కొత్త నాయకులతో ప్రజల వద్దకు వెళ్లగలుగుతారా! ఓటర్ల వద్ద ఓటు అడగగలుగుతారా! వేచి చూడాలి మరి?

# ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం

- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిది...
- ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 27 తెలంగాణ పత్రిక :** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై పాల్వంచలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సమీక్షలో జిల్లాల్లో వర్షాభావం, వరద ముంపు, సీజనల్ వ్యాధులు, ఎరువుల సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, వనమహోత్సవ కార్యక్రమం, విద్యా రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు జిల్లాల ప్రస్తుత పరిస్థితులపై వివరాలు ఇచ్చారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ:

భారీ వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ తో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.ఇందిరా సౌర జలవికాసం పథకం కింద ఈ రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ఉద్యానపంటల సాగుకు ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల్లో రూ.12,600 కోట్లు ఖర్చు చేసే ఈ పథకం ద్వారా గిరిజన రైతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 25 ఎకరాల స్థలంలో నిర్మించాలని, ఈ పాఠశాలలు ఇతర విద్యా సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై వర్షాకాలంలో ప్రత్యేక దృష్టి అవసరమని, వైద్య పరీక్షలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పేదల సంక్షేమానికి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికే మహాలక్ష్మి పథకం, 500 కే గ్యాస్ బండ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారన్నారు . భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. దీనికిగాను ప్రతి సోమవారం వారం నిధులు విడుదల చేస్తున్నామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా చేయడానికి గాను బ్యాంకు లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. చేపపిల్లల పంపిణీలో ఈ సంవత్సరం ప్రయోగాత్మకంగా మహిళా సంఘాల ద్వారా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు స్థాపించడం ద్వారా వారిని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పని చేయాలని అన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, యూరియా తక్కువ ఉన్నట్టు తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యాభివృద్ధికి మలుపుతిప్పే కార్యక్రమమని అభివర్ణించారు. ఆగస్టు రెండో వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ జాగ్రత్తలు పాటిస్తూ ప్రస్తుతం110 చేప పిల్లలు పంపిణీ చేయడంతో పాటుగా, కౌంటింగ్ ప్రకారం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువు గట్ల పైన చెరువు సామర్థ్యం, ఎన్ని చేప పిల్లలు పెంపకం చేపడుతున్నాం, వాటి యొక్క ఉత్పత్తి ఎక్కడ నుంచి మరియు వాటి ఖర్చు తదితర పూర్తి వివరాలు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పాటు ప్రతి ఒక్క ఇంటి ఆవరణంలో ఐదు మొక్కలను నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ .

రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గత పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు లేవన్న ఆయన, ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడంపై కట్టుబడి ఉందన్నారు. వరదలు, వర్షాలకు సంబంధించి అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ

అధికారులు ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుంచుకొని పనిచేయాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణ చేపట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసుకుని పంపిణీ చేయు విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలో శ్రావణమాసం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరిగేటట్లు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతివారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకోవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరితగతను పూర్తి చేయాలన్నారు. రహదారుల వెంట ఏర్పడిన గుంటలను పూడ్చాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని, అలా జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు.తీసుకోవాలన్నారు.ఆస్పత్రులు, వసతి గృహాలు పర్యవేక్షించడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ప్రతి నెల ఒక ప్రణాళిక ద్వారా ఆసుపత్రులు వసతి గృహాలు పరిశీలించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్, ఎస్పి రోహిత్ రాజు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హరిద్వార్ తొక్కిసలాట మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా



**హరిద్వార్ (ఉత్తరాఖండ్), జూలై 27 :** ఉత్తరాఖండ్ హరిద్వార్‌లోని మానసా దేవి ఆలయం సమీపంలో జరిగిన తొక్కిసలాట మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మానసా దేవి ఆలయ ట్రస్ట్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ (ఆదివారం) ఉదయం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా మరో 25 మంది గాయాలపాలైన సంగతి తెలిసిందే. గాయపడ్డవారికి సమీప ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. ఇక, ఈ ఘటనలో గాయపడిన ప్రతి ఒక్కరికి రూ. 50,000 చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. అటు, ఉత్తరాఖండ్ ప్రభుత్వం కూడా అదే మొత్తంలో ఎక్స్ గ్రేషియా పరిహారాన్ని ప్రకటించింది. ఈ ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించినట్లు ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. గాయపడిన వారికి సమీప ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తుండగా, కొందరిని రిషికేశ్ ఎయిమ్స్ కు రిఫర్ చేశారు.

ముఖ్యమంత్రి.. హరిద్వార్ జిల్లా ఆసుపత్రిని సందర్శించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు వెంటనే చేశామని, బాధిత కుటుంబాలకు సాధ్యమైన అన్ని సహాయాలను అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని, ఈ విషాద ఘటనలో బాధితులకు, వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## హరీశ్‌రావు వస్తున్నారనే సమాచారం పోలీసుల

### బందోబస్తు మధ్య అస్వస్థతకు గురైన విద్యార్థుల తరలింపు



**నాగర్‌కర్నూలు జిల్లా:** కేంద్రంలోని ఉయ్యాలవాడలో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌కు గురైన విద్యార్థులను బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు పరామర్శించేందుకు వెళ్తున్న విషయం తెలియడంతో కాంగ్రెస్ ప్రభుత్వం భయపడిపోయింది. హరీశ్‌రావు వస్తున్నారన్న సమాచారం తెలియడంతో ఆస్పత్రి నుంచి విద్యార్థులను వెంటనే డిశ్చార్జి చేసి, పోలీసుల బందోబస్తు మధ్య ఇంటికి తరలించారు. కాగా, విద్యార్థులకు పూర్తిగా నయం కాకముందే డిశ్చార్జ్ చేయడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో ఉన్న మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో రాత్రి భోజనం చేసిన తర్వాత విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో 79 మంది బాలికలను పాఠశాల సిబ్బంది దవాఖానకు తరలించారు. ప్రస్తుతం అందరి పరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు వెల్లడించారు. 12 మంది డిశ్చార్జి అవగా, ఇంకా 67 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. పూర్తిగా తోడుకోని పెరుగు తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు తెలుస్తున్నది.

## గుండెపోటుతో తండ్రి మృతి అంత్యక్రియలకు దాతల కోసం కూతుర్ల ఎదురుచూపులు

**- చేతిలో చిల్లి గవ్వలేక దిక్కు తోచని స్థితిలో ఇద్దరు కూతుర్లు**
**- ఆర్థిక సాయం అందించాలని వేడుకోలు**



**రాయికల్, జులై, 27 :** ఓ నిరుపేద తండ్రి గుండెపోటుతో ఆదివారం ఉదయం మృతి చెందాడు. దీంతో అంత్యక్రియలు నిర్వహించాల్సిన కూతుర్లు తమ చేతిలో చిల్లి గవ్వలేక తల్లడిల్లుతున్నారు. దిక్కు తోచని స్థితిలో ఆర్థిక సాయం కోసం ధీనంగా వేడుకుంటున్న తీరు అందర్నీ కలిచివేస్తోంది. స్థానికుల కథనం ప్రకారం.. రాయికల్ పట్టణంలోని రోడ్డు పక్కన కొన్ని సంవత్సరాల నుండి ఒక గుడిసెలో నరాల జహంగిర్ (58) కమ్మరి పని నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.జహంగీర్ కు భార్య, ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉండగా సంవత్సర క్రితం కుమారుడు ప్రమాదవసత్తు మృతి చెందాడు. ప్రస్తుతం భార్య అనారోగ్య బారిన పడింది. కాగా జహంగీర్ అనారోగ్యంతో మృతి చెందడంతో అతడి కుటుంబం దిక్కు తోచని స్థితిలో పడింది. తండ్రి మృతి చెందడం చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో చనిపోయిన తండ్రి అంతక్రియలు ఎలో నిర్వహించాలో తెలియక తన తండ్రి అంతక్రియలకు తోచిన సహాయం చేయాలంటూ తన కూతుర్లు అక్కడున్న వారిని ప్రాధేయపడడం అందరినీ కలిసి వేసింది.దీనికి తోడు రోజువారి పని చేసుకుంటే తప్ప తమ కుటుంబం నడవని పరిస్థితిల్లో ఉందని వాపోయారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. జహంగీర్ కుటుంబానికి మనసున్న వారు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మీది ప్రజా ప్రభుత్వం కాదు ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :** కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం అని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు.బీఆర్ఎస్ పార్టీ అంటే ఇంత భయమైనప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని పాలన చేయవచ్చు కదా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం. మీ కాంగ్రెస్ పాలన చూసి తెలంగాణలో పెళ్లయిన జంటలు పిల్లలను కనడానికి కూడా జంకుతున్నరు. ఇప్పటికే కన్న బిడ్డలను మీ బడులకు పంపడానికి భయపడుతున్నరు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.మీరు మాత్రం ఇవేమీ పట్టనట్టుగా మా భావితరాల భవిష్యత్తును బొంద పెట్టి 'ఆంధ్ర' బీజేపీ కాంట్రాక్టర్ సీయం రమేష్ తో కలసి భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తమంటున్నరు! కేవలం మీ అన్నదమ్ముల భవిష్యత్ బాగుంటే చాలా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

## సైబరాబాద్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు 1318 మంది అరెస్ట్



**హైదరాబాద్ :** సైబరాబాద్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల సందర్భంగా ఒక్క జులై నెలలోనే 1318 మంది పట్టుబడినట్లు సైబరాబాద్ పోలీసులు తెలిపారు. ఇందులో 38 మందికి జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. మరో 31 మందికి జరిమానా విధించారు. ఇక శనివారం రాత్రి నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల్లో 120 మంది పట్టుబడినట్లు తెలిపారు. 71 మంది బైకర్లు, నలుగురు ఆటో డ్రైవర్లు, 43 మంది ఫోర్ వీలర్ డ్రైవర్లు, ఇద్దరు హెవీ వెహికల్ డ్రైవర్లు ఉన్నారు.106 మంది నిందితుల రక్తంలో ఆల్కహాల్ సాంద్రత 35 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 200 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉంది. మరో ఎనిమిది మందికి 201 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 300 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉంది. ఇంకో ఆరుగురిలో 301 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 500 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉన్నాయి. వీరందరిని కోర్టు ముందు హాజరు పరిచి శిక్ష విధిస్తామన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనం నడుపుతూ ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, వారిపై బీఎన్ఎస్ సెక్షన్ 105 కింద కేసు నమోదు చేయబడుతుంది. సెక్షన్ కింద గరిష్టంగా 10 ఏండ్ల జైలు శిక్ష, జరిమానా విధించబడును.

# అర్హులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ

- పేద ప్రజల సంక్షేమమే నా లక్ష్యం
- మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ – జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







**తెలంగాణ పత్రిక, నల్లగొండ జూలై 27:**దేవరకొండ నియోజకవర్గం లో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి తననవంతుగా ఎక్కువ నిధులు అందించి సహకరిస్తానని, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ఆదివారం అయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గం , చందంపేట మండలం, పోలేపల్లి లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.
దేవరకొండ నియోజకవర్గం లో శాసనసభ్యులు కోరిన విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధి ,ఎస్ సి,ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు కేటాయించి తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటిది తమ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతున్నదని, అంతేకాక ధనవంతులతో సమానంగా సన్న బియ్యం ఇస్తున్నామని, 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేసిన ఘనత తమదేనని అన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు, 42 శాతం బీసీ రిజర్వేషన్ కు సిఫారసు చేయడం జరిగిందని, ఎక్కడా లేని విధంగా కులగణన చేశామని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న కార్యక్రమాలు పేదలకే చేరాలని తెలిపారు. తన మంత్రిత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా దేవరకొండకు ఎక్కువ నిధులను ఇచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి పునరుద్ఘాటించారు.స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే దేవరకొండ నియోజకవర్గం లో ఇప్పటివరకు కొత్తగా 11736 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని, అంతేకాక రేషన్ కార్డులలో 15837 మందిని సభ్యులుగా చేర్చి వారందరికీ సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని చెప్పారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు అవసరమని ,గత పది సంవత్సరాలలో ప్రభుత్వం రేషన్ కార్డులివ్వనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చిందని, రుణమాఫీలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం లో 360 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యమిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇతర నియోజకవర్గాలతో సమానంగా దేవరకొండను అభివృద్ధి చేస్తానని తెలిపారు.దేవరకొండ నియోజకవర్గానికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో ఎక్కువ నిధులు కేటాయించాలని, రహదారులు లేని తండాలకు రహదారులకు నిధులు మంజూరు చేయాలని ,మైదాన ప్రాంతంలో ఐటిఐ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.శాసనమండలి సభ్యులు శంకరనాయక్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1800 కోట్ల రూపాయలతో డిండి ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, దేవరకొండ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని, భూ భారతి, బిసి కులగనన, చేపట్టామని, దేవరకొండ లాంటి వెనుకబడిన ప్రాంతం అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, అయితే చనిపోయిన వారి పేర్లను రేషన్ కార్డులో నుండి తొలగించే విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెప్పాలని కోరారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో చౌకధర దుకాణ డీలర్లు పారదర్శకంగా ఉండాలని ,ఈ విషయంలో ఎలాంటి ఆరోపణలున్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలతో కోరారు. అన్ని ప్రభుత్వ పథకాలు పొందేందుకు ,ముఖ్యంగా హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు తప్పనిసరి అని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 62155 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, అంతేకాక 80201 మందిని రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులుగా చేర్చడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, అటవీ భూముల సర్వే తదితరాల వల్ల భూ సమస్యలు తీరే అవకాశం ఉందని తెలిపారు.
దేవరకొండ ఆర్ డి ఓ రమణరెడ్డి మాట్లాడారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సాంఘిక సంక్షేమ శాఖ డి డి శైలజ ,మాజీ పిఎసిఎస్ చైర్మన్ లు మార్కెట్ కమిటీ చైర్మన్ లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సమాచార శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు వివిధ ప్రభుత్వ పథకాలపై ఇచ్చిన ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది.

## రంగనాయక సాగర్‌పై హాఫ్ మారథాన్ భారీగా పాల్గొన్న అథ్లెట్లు



**సిద్దిపేట:** సిద్దిపేటలో ఏటా నిర్వహించే హాఫ్ మారథాన్ ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం ఉదయం సిద్దిపేట శివారులోని రంగనాయక సాగర్ రిజర్వాయర్ కట్టపై హాఫ్ మారథాన్‌ను నిర్వహించారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖ సహకారంతో హాఫ్ మారథాన్-3కి సిద్దిపేటతోపాటు ఇతర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో అథ్లెట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ రఘునందన్‌రావు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతోపాటు జిల్లాస్థాయి అధికారులు, పలువురు సినీ నటులు పాల్గొన్నారు. 5%ఖ, 10ఖ, 21ఖ% రన్‌లో మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు.2023 మార్చి 8న సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఏర్పాటైంది. ప్రస్తుతం 200 మందికి పైగా సభ్యులు ఉన్నారు. పరుగెత్తుతూ.. ఆరోగ్యంగా జీవిద్దాం అనే లక్ష్యంతో ఆవిర్భవించిన ఈ సంఘంలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వివిధ వృత్తులు, వయసుల వారున్నారు. వివిధ ప్రాంతాల్లో జరిగే పోటీల్లో అసోసియేషన్ సభ్యులు పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. 100 మంది మారథాన్ స్థాయికి ఎదిగారు.సిద్దిపేట వేదికగా హాఫ్ మారథాన్ నిర్వహణకు రెండు నెలలుగా కసరత్తు చేశారు. 40 మందితో కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటైంది. సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేశారు. రెండు నెలల కిందట ఆన్‌లైన్‌లో నమోదు ప్రారంభించారు. హాఫ్ మారథాన్‌లో 300 మంది, 10 కి.మీ. విభాగంలో 250 మంది, 5 కి.మీ. విభాగంలో 2550 మంది నమోదు చేసుకున్నారు

## తండ్రిని మార్చిన సృష్టి డాక్టర్ నమ్రత అరెస్టు




**హైదరాబాద్:** తండ్రిని మార్చిన వ్యవహారంలో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను గోపాలపురం పోలీసులు అరెస్టు చేశారు. ఆమెతోపాటు ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లను అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం ముగ్గురినీ గాంధీ దవాఖానకు తరలించారు. రాత్రి 2 గంటల వరకు సిబ్బందిని ప్రశ్నించిన పోలీసులు, పలు కీలక పత్రాలతోపాటు వీర్యకణాల శాంపిల్స్ తీసుకెళ్లారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు ఇండియన్ స్పెర్మ్ టెక్ సంస్థకు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు.ఓ మహిళ భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని వైద్యురాలు నమ్రతను ఆశ్రయించగా.. వేరే వ్యక్తి స్పెర్మ్ ద్వారా గర్భం దాల్చేలా చేశారు. జన్మించిన మగబిడ్డ ఆరోగ్యం క్షీణించింది. పరీక్షలు నిర్వహించగా క్యాన్సర్ అని తేలింది. దీంతో తల్లిదండ్రులు శిశువుకు డీఎన్ఏ టెస్ట్ చేయించారు. శిశువు డీఎన్ఏ, భర్త డీఎన్ఏతో వేరుగా ఉండటంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తెలంగాణ టాస్క్‌ఫోర్స్ పోలీసులు విజయవాడ వెళ్లి, దవాఖాన నిర్వాహకురాలు నమ్రతతో పాటు సెంటర్‌లో పని చేస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేశారు. 2019లో కూడా ఒక కేసుకు సంబంధించి డాక్టర్ నమ్రత అరెస్టయ్యారు. సరోగసి ద్వారా బిడ్డను అందిస్తామంటూ విశాఖకు చెందిన దంపతుల నుంచి రూ.12.5 లక్షలు తీసుకుని, ముఖం చాటేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు సికింద్రాబాద్ గోపాలపురం పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దవాఖాన లైసెన్స్‌ను ఐదేండ్లపాటు రద్దు చేసింది. ఆ తర్వాత 2020లో డాక్టర్ కరుణ పేరుతో లైసెన్స్ తీసుకుని దవాఖాన నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. శనివారం రెవెన్యూ, పోలీస్, వైద్యశాఖల అధికారులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో తనిఖీ చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన 50 మంది స్పెర్మ్‌ను గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపి.. వీర్యం సేకరిస్తున్నారని అధికారులు తెలిపారు. సృష్టి సెంటర్ మోసాల చరిత్ర పిల్లలు లేని దంపతులను లక్ష్యంగా చేసుకుని, సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ వైద్యవ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించింది. ఏజెంట్లను నియమించుకుని, సరోగసి కోసం పేద మహిళలకు ఎర వేస్తున్నారు. డబ్బు ఆశ చూపి ఐవీఎఫ్ విధానం ద్వారా గర్భధారణ చేయించి, పసికందులను విక్రయించిన చరిత్ర యూనివర్సల్ సృష్టి సెంటర్‌ది అని వైద్యవర్గాలు తెలిపాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, బెంగళూరు, భువనేశ్వర్, కోల్‌కతాలోనూ డాక్టర్ నమ్రత సృష్టి పేరుతోనే ఐవీఎఫ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాలు నిర్వహించి, నిరుపేద మహిళలను గుర్తించి.. వారికి డబ్బు ఆశ చూపి.. ఈ వ్యవహారం నడుపుతున్నట్టు తెలిసింది. విశాఖలో 2010లో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఫిర్యాదులు రావడంతో ఆ దవాఖానను యూనివర్సల్ సృష్టి సెంటర్‌గా మార్చారు.

## యువతులతో అర్ధనగ్న డ్యాన్సులు సడెన్ ఎంట్రీ ఇచ్చిన పోలీసులు



**హైదరాబాద్:** కొండాపూర్‌లో భారీ రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేశారు. ఓ సర్వీస్ అపార్ట్మెంట్‌లో రేవ్ పార్టీ చేసుకుంటున్న 9మందిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి భారీఎత్తున డ్రగ్స్, మద్యం బాటిళ్లు, ఆరు కార్లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. కాగా, ఈ వ్యవహారంలో మొత్తం 11మందిపై కేసు నమోదు అయ్యింది. విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు, శివం రాయుడు అనే ఇద్దరు మరికొంతమందితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వీరంతా వీకెండ్ సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జల్సారాయుళ్లను హైదరాబాద్ కొండాపూర్‌కి తీసుకువచ్చి సర్వీస్ అపార్ట్మెంట్లలో రేవ్ పార్టీ నిర్వహిస్తుంటారు.ఈ క్రమంలోనే శనివారం నాడు ఏపీకి చెందిన కొంతమంది వ్యక్తులను అలాగే యువతులను తీసుకువచ్చి రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సదరు అమ్మాయిలతో అసభ్యకర నృత్యాలు చేయిస్తూ మందు, చిందు, డ్రగ్స్ లో మునిగిపోయారు. అయితే రేవ్ పార్టీ విషయమై శనివారం రాత్రి పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు ఎస్సై సంధ్య బాలరాజు, సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో మొత్తం 9 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 2.08 కేజీల గంజాయి, 50 గ్రాముల ఓజీ కుష్, 11.57 గ్రాముల మ్యాజిక్ ముష్రూమ్, 1.91 గ్రాముల చెరస్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే నాలుగు కార్లు, 11 సెల్ ఫోన్లు సీజ్ చేశారు. కాగా, ప్రధాన నిందితులను ఏపీకి చెందిన వాసు, శివం రాయుడుగా పోలీసులు గుర్తించారు. వీరంతా ముఠాగా ఏర్పడి గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యవహారం సాగుస్తున్నారని ఎస్సై సంధ్య బాలరాజు తెలిపారు.డబ్బులుండి సరదాగా గడపాలని అనుకునే వారిని నిందితులు వారానికి రెండ్రోజులపాటు హైదరాబాద్‌కు తీసుకువచ్చి ఎంజాయ్ చేయించి తీసుకెళ్తుంటారని పేర్కొన్నారు. పక్కా సమాచారం మేరకు వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. అరెస్టయిన వారిలో కింగ్ కెన్ షేర్ రాహుల్ అనే వ్యక్తి డ్రగ్స్ తెప్పించే వాడని వెల్లడించారు. పట్టుపడిన వారిలో ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్, సమ్మెల సాయికృష్ణ, జోసఫ్, తోట కుమారస్వామి, అడపా యశ్వంత్ శ్రీ దత్, నంద, సమతా తేజ ఉన్నట్లు తెలిపారు. వీరితోపాటు మరో ముగ్గురిపైనా కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంధ్యా బాలరాజు వెల్లడించారు. నిందితులను పట్టుకున్న అనంతరం శేర్లింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కాగా, ఘటనపై పూర్తి దర్యాప్తు జరుగుతోంది.